GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0614
4	Work Number	D 2685-A-VOL-I
5	Page No (From... To)	1 to 176
6	Name of the Work	PANCA TANTRAMU WIT H COMMENTARY
7	Subject	LITERATURE

Pancatantramu.

Vol. II

౧ శ్లో॥ శ్రీవత్స। స్తన। విన్యస్తైణాంకమద। సంసిక్తం। బ్యురోవీధి। పాంద్రై
విన్యస్తైణాంకపు। పుట్టుమచ్చ। రవి। కనాన్యాసన్న। విశ్వం। భరాం
దేవీవిభ్రమ లక్ష్మి। దేటపరుపక్। దీపించు। త్రైలోక్యరక్షా
వర్ధిష్ణుడు। విష్ణుడూర్జిత। మనీష న్నాకు దిక్కయ్యెడుక్।

టీక శ్రీ] లక్ష్మీదేవి యొక్క+। వృత్త] వట్రువలైనట్టువంటి+। స్తన] కుచముల
యందు+। విన్యస్త] ఉంచఁబడినట్టువంటి+। ఏణాంకమద] కస్తూరిచేత
నైన+। సంసిక్తం] సంసేచనము న్ను+। విన్యస్తైణాంకపు పుట్టుమచ్చ] విన్యా
ణాంకపు। ఒప్పుచున్నట్టువంటి। పుట్టుమచ్చ। శ్రీవత్సలాంఛనము
న్ను+। ఉరోవీధి] వక్షఃస్థలమందు+। పాంద్రై] కుదుర్చి+। రవికనాన్యాసన్న వి
శ్వంభరాదేవీవిభ్రమలక్ష్మి] రవికనాన్య। కాళిందికి। ఆసన్న। సమీ

పమందున్న। విశ్వంభరాదేవీ: - - - - - భూదేవియొ
క్క। విభ్రమలక్ష్మి। భ్రాంతి సంపదను। విలాసము నున్ను తేటపరు
పక। ప్రకటము చేయుగా। అనగా: కాళిందీ: భూదేవతలయం
దు వుండే: తన్నీలవర్ణ సాదృశ్యము। యీ కస్తూరి: శ్రీవత్సలాం
ఛనములందు: తెలుగుటచేతను న్ను। లక్ష్మీకుచ విప్రకస్తూరీసం
క్త్రములన్నూ: శ్రీవత్సలాంఛనమున్ను। కాళిందీ: భూదేవత
లయొక్క: విభ్రమ సంపదను: తేటపరచెనని భావము। యీ
ప్రకారము ప్రకటము చేయుగా। దీపించు। ప్రకాశిస్తూవుం
డేటటువంటి। త్రైలోక్యరక్షా వర్ధిష్ణుడు। త్రైలోక్య। మూం
డు లోకములయొక్క। రక్షా। సంరక్షణమందు। వర్ధిష్ణుడు।
వెంపేప్పభావము గాగలిగి
వర్ధనశీలుడైనటువంటి। కృష్ణుడు। శ్రీకృష్ణస్వామి। ఊర్జిత
మనీషన్। ఊర్జిత। అభివృద్ధియైన। మనీషన్। బుద్ధిచేతను। నాకు
దిక్కు। నాకు ప్రాపకుడు। అయ్యెడున్। అవుగాక। అనగా ల
క్ష్మీదేవి కస్తూరిలేపనము చేయబద్ధ కుచములచేతను: ఆలిం
గనము చేయుగా। ఆ కస్తూరీసేచనము న్ను। శ్రీకృష్ణుని వక్ష
స్థలమందు: ఆ కస్తూరి చిహ్నితము నకు: సన్నిహితముగా
వున్న శ్రీవత్సము। కాళింది నీ స్నే: భూదేవిని స్నే: లక్ష్మీదేవితో
కూడా: వక్షస్థలమందు: కృష్ణుడు: ధరించినాడో అనే

భ్రాంతివిలాస సంపదను: చేస్తూవున్నదని భావము। వైకుంఠ
నాయకుని: కృష్ణుని: అభేద ప్రతిపత్తియు వుంటచేతను।
లక్ష్మీ: కాళింది భూదేవులను గ్గురుని: కలగ చెప్పినాడు।
యీ చెప్పుటవల్ల: కృష్ణుని యందు: దక్షిణ నాయకత్వ
మున్ను। యిందుచేత: రతిస్థాయియైన: శృంగార రస భా
వము: ద్యోతకము గుచూ వున్నది। యీ ప్రకారము లక్ష్మీ ప్రము
ఖభార్యలతో: విలాసయుక్తుడై యున్నాడనుటచేతను న్ను।
త్రైలోక్యరక్షా వర్ధిష్ణుడు అనే పదార్థము చేత: ప్రాపకు
డు కావడానకు: సాధనగను కర: కవీశ్వరుడు: కృత్యాది
యందు: ఆశీరుక్తి రూపమయిన: మంగళము చేశినాడు॥
శ్లోకము॥ తులా శ్లేషత్ర దక్షిణాం ఇతి లక్షణాత్
౨
మ॥ సరసీజాతములు ఆటపట్టులు। నిశాచారాఘచం
చద్భుజాంతరము వాసము। పుట్టినిల్లు। సలిలస్థా
నంబు। దారిద్ర్య భూమీధర వజ్రాయుధకోటి। జూపు
నిగమాంత ప్రోక్తులా శంసిసే పరిషద్భాగ్యముగా।
జెలంగు। జగదంబం బద్రశ్రీతిం చెదన్॥
టీక॥ సరసీజాతములు। పద్మములు। ఆటపట్టులు। విహారస్థాన
ములు। నిశాచారాఘచంచద్భుజాంతరము। నిశాచార।
రాక్షసులకు। అరి। శత్రువైన విష్ణుదేవుని యొక్క। భుజాం

తరము। వర్షణస్థలము। ఆవాసము] నివాసగృహము, పుట్టినిల్లు]
జననగృహము। సలిలస్థానంబు] సముద్రుడు। దారిద్ర్యభూ
ధరవజ్రాయుధకోటి] దారిద్ర్య] దరిద్రత్వమే, విమిడియు
భూధర। పర్వతములకు। వజ్రాయుధకోటి। షవిధా
రలయునటువంటి। చూపు] చూపు। వీక్షణముల్। ని
గమాంతప్రోక్తులు] ఉపనిషద్వాక్యములు। ఆశంసినీపరిష
ద్భాగ్యముగా] ఆశంసినీ। తన్ను ప్రశంసచేస్తూ వుండే చెలు
లరెయుక్క। పరిష గ్యముగా। సభాసంపదకా। చెలం
గు] ఒప్పుచూ వుండే। జనదంబన్] త్రిలోకమాతయైయున
టువంటి। పద్మను] లక్ష్మీదేవిని। కీర్తించెదన్] స్తోత్రముచేసెదను॥

యీపైన చెప్పిన విశేషణాలచేతను సముద్ర దారిద్ర్యనాశ
మున్ను భాగ్యాభివృద్ధిగలుగుటకై। జనన్నాతంరుగులక్ష్మి
నికవీశ్వరుడు వర్ణించినాడని భావము। నిగమాంతప్రోక్తు
లాశంసినీపరిషద్భాగ్యముగా చెలంగునని చెప్పుటచేత।
మోక్షలక్ష్మీ అని సూచనచేస్తూ వున్నది॥

2 చ॥ తరళతపోయుపాంశుజపదంభమునన్। వన
జాతపీఠిఁ గన్నరవెలిగిదించి। సృష్టికరణాయతి।
మూలకుద్రోచి। భారతీచరణాశిఖాంతవిభ్రమ

రసంబులు। బ్రస్తుతిజేయు ధాత మన్నిరుపమ దివ్యకా
వ్యపదనిర్మితి। బ్రాదిరెయునర్థ్యగా వుతన్॥

టీక॥ తరళత] చలించకే। ఉపాంశుజపదంభమునన్] ఉపాంశు
గ్రహాస్యము వనట్లుగా। జప। మంత్రానుష్ఠానము రెయు
క్క। దంభమునన్। నెపముచేతను। వనజాతపీఠిన్] పద్మాస
నమందు। కన్నరవెలిగిదించి] నేత్రములు అర్ధనిమీలితము
లుగాజేసి। సృష్టికరణాయతి] సృష్టి। ప్రపంచసృజనము
క్క। కరణా। చేసుట రెయుక్క। ఆయతి। యత్నమును। మూలకు
ద్రోచి] కడగాబెట్టి। భారతీచరణాశిఖాంతవిభ్రమర
సంబులు] భారతీ। సరస్వతి రెయుక్క। చరణాశిఖాంత। ఆపా
దమస్తకముల రెయుక్క। విభ్రమరసంబులు। శృంగారవిలా
సరసములను। ప్రస్తుతిసేయు] స్తోత్రముచేస్తూ వుండే
ధాత] బ్రహ్మదేవుడు। మన్నిరుపమదివ్యకావ్యపదనిర్మితి]
మత్। నా రెయుక్క। నిరుపమ। అసమానమైన దివ్య
ప్రతిభాశమైన। కావ్య। కవితరియందలి। పదనిర్మితి। శబ్దనిర్మా
ణములను। ప్రాదిరెయునర్థ్యగా। వుతన్] వృద్ధిపొందించుగా
క॥ అహో] ఆశ్చర్యము। అనగా బ్రహ్మ తన్నుచూచే వారి
కిక చలించకే ఉపద్వాసనస్థుడై రహస్యజపము చేస్తూ వున్న

వాణ్ణిగాః తెలియచేయుడమేకాని యథార్థముగాః సరస్వతియొ
క్క పాదములు మొదలుకొని శిరస్సుపర్యంతము సర్వావయవములున్ను
మనస్సునయందు వర్ణిస్తూవున్నాడని చెప్పుటచేత నున్ను కవీశ్వరు
డుః తన రెమ్మ్యకావ్యమందలి పదములకున్ను శ్లేష్యంగా శరసాలం
కారము ధరార్థభావము ర్ఫ్రాధిమలుకలుగ జేసుననిన్ని ద్యో
తకము వుచున్నదని భావము। యింతే గాక సరస్వతియందు మిక్కి
లి అనురాగత్వము చెప్పుటచేత బ్రహ్మయందు అనుకూల నా
యకత్వము। స్పష్టము వుచున్నది। శ్లో॥ ఏకాంతత్వానుకూల సాన్నిత్।
ఏకసాధ్యం నాయికాయాం విశేషానురక్తోనుకూలోనాయకః॥ ని॥

౮ వ॥ నవమేఘ। శిఘటించు। మచ్చికుర బంధశ్రీ నిరీక్షించి।
గాత్రవరేణ్యంబుల జేంయు। వృత్తకుచములదర్శించి।
భావించి। నా। యవలగ్నంగము జూచి। సింహాస్య జనం
బర్ధింపు। చు। మనోధవు। మేలంబులదేల్చు। వాణి
ననున్। తర్వాణిగా జేయుత॥

టీక॥ మచ్చికురబంధశ్రీని [struck through] మత్। నామొక్క। చికురబంధ। బ్రా
హ్మతిరొక్క। శ్రీ సంపదను। నిరీక్షించి చూచి। నవమేఘాళి
[struck through] నవ। నూతనములైనటువంటి। మేఘ। జలధరము
లయొక్క। అళి। పంక్తి, ని। ఘటించు నిర్మించుము। వృత్తకుచము
ల [struck through] వృత్త। వర్తులమైనటువంటి। కుచములత్। స్తన

ములను। దర్శించి చూచి। భావించి ఊహించి। గాత్రవరేణ్యం
బుల [struck through] గాత్రవరేణ్యంబుల। పర్వతశ్రేష్ఠంబులను। (గొప్పకొండలను) చేయు
కావింపుము। నాయవలగ్నంగము [struck through] నా నడుము
ను। చూచి దృష్టించి। సింహాస్య జనం బర్ధింపుము। మృ
గేంద్రములను పుట్టింపుము। అంచుగ। యీవిధములుగా పలు
కుచున్న। మనోధవు। తనకు భర్త అయిన బ్రహ్మదేవుని। మే
లంబుల। నర్మగర్భితములైన సరసోక్తులచేత। తెల్చు। ఆహ్లాదం
గచేస్తూవున్నటువంటి। వాణి। సరస్వతి। ననునం తర్వాణి
గా జేయుత। నన్ను శాస్త్రవేదినిగా జేయుగాక। అనగా
నుపమానములైన। మేఘాదులకంటె నుపమేయములైన। చి
కురబంధాదులయందు। నీలగుణాధిక్యత్వ కారిత్వాతి
సూక్ష్మత్వములు। సూచనచేయుటవలు। తన అవయవ సౌంద
ర్యాతిశయమును ప్రకటముగా దర్శింపజేసి। భర్తను। అనురా
గయుక్తున్నిగా చేయుటవలు। శబ్దంగా రనాయికాప్రాధత్వ
సూచన। మరిన్ని। సకల విద్యాస్వరూపిణిగనుక। భర్తసం
కల్పములను తెలిసి। యీప్రకారము పలికెనని వ్యంగ్యము। యి
టువంటి సరస్వతి। నన్ను శాస్త్రవేత్తనుజేయుగాక। అనిస
రస్వతీప్రార్థనము। కవీశ్వరుడు జేయుచున్నాడు॥ ని॥ అంత

రావణాశిస్తు, శాస్త్రవిదితత్త్వమతః॥

౫ ఉ॥ ॥ చేకొని, బ్రహ్మ, మంత్రములు, జెప్పనేహా,
ప్రతిసీరచేరమైనాంకుడు, దేరితా,|శిగళనాళము నక్ (బ
దిలించు చాటు, భూషీక్రుత భాగిదర్శనముచే, ధృతిదూ
లి, చలించు, గౌరికనా|లోకమె|నర్చి, నవ్వు, ప్రబలు,
బరమే|శ్వరుకనా|శ్రయించెదన్॥

టీక॥ (బ్రహ్మ] హిరణ్యగర్భుఁడు, చేకొని] వివాహకార్యమందు పూను కొని, మంత్రములు] వైవాహిక యోగ్య వాక్యములను, చెప్ప వచింపగా, అహో] ఆశ్చర్యమవునట్లుగా, మైనాంకుడు] హిమవంతుని కొడుకు, మైనాంకుఁడు అనుట, ప్రతిసీరచేర] తెరను తెర] తెసుకరాగా, గళనాళమునన్] పార్వతి కంఠ ప్రదేశమందు, తాళి] మంగళసూత్రమును, పదిలించుచాటు] సంఘటనమందు, భూషీకృత భాగి దర్శ ముచే] భూషీకృత, ఆభరణముగాఁ జేయబడిన, భాగి సర్పములయొక్క, దర్శనముచే, చూచుటచేతను, ధృతిదూలి] ధైర్యము విడిచి, చలించు] కంపించుచుండెడి, గౌరి] పార్వతీదేవి, ఆలోకమె నర్చి] చూచి, నవ్వు] హసింపుచున్న, బహువంటి, ప్రబలున్] ప్రభావసంపన్నుడైన, పరమేశ్వరు

సాంబశివుని, ఆశ్రయించెదన్] కొల్చెదను, అనగా, పార్వ తియందు, ముగ్ధభావము నున్న, యీశ్వరుని యందు, ప్రౌఢత్వము న్ను, కలగఁజెప్పి, వివాహోత్సవ సంభ్రమాంతి శ యానందితుడైన, యీశ్వరుని, సభ ప్రదాతగాఁ గొలి చెనని భావము, ప్రతిసీరాజవనికేత్యమరః॥

౬ ఉ॥ ॥ ఆసవనారి, మోవిరుచులు|నగ, తద్ఘ
నకంధరావళిద్యాసుకి భూరిభూత్కరణాంవాంతకనన్ని
టలాంబకా|గ్ని, గగంగాసలిలాప్తి, నార్చుటకుగా, వది
దోయి విజాచు, చందముంది|సురహంత్రి, నన్నస
కలార్థవిధిజ్ఞునిఁజేయుఁగావుతన్॥

టీక॥ ఆసవనారి] తథావిధప్రసిద్ధుడైన యీశ్వరుఁడు, మోవిరు చులు నగ] తన అధరామృతపానవము సేయుగా, తద్ఘనకం ధరావళిద్యాసుకి భూరిభూత్కరణా వాంతకనన్నిటలాం బకాగ్ని తత్, ఆసాంబశివునియొక్క, ఘన, శ్రేష్ఠమైనకం ధర] మెడయు కంఠప్రదేశమందు, వళిత్, చుట్టుకొనియున్న, వాసుకి, వా సుకియను రాజు కుగల సర్పముయొక్క, ॥ భూరి, అధికమైన, భూత్కరణావాంత, బుసకొట్టుటయొక్కగా లి భూత్కారవాయు వుచేత, కనత్, ప్రజ్వలిస్తూవుండెటి, నిటలాంబకాగ్ని, నిట లాంబక, ఫాలనేత్రస్వరూపమైన, అగ్ని, వేడిమిపొత్తుగ్ని

గంగా-యొక్క పెరుగులతో ఉండు వుండే - సలిల - వేళ్లె

గంగాసలిలాప్లిష్ట] శివుని శిరస్సున నవ్వుండెడి జాహ్నవీ జలసంగ్రహ
మొక్క। ఆప్లిష్ట। స్పందులచేతనసు ముగలవై ఆర్చ్యలముగా] చల్లనైన కొరకు। అగ్నిశాంతి
నముటు। వడి] శేషమ్రుముగాను। దోయిలి సాచు] అంజలిపుటము
నుదాచుతూ వుండే। చండముండాసురహంత్రి] పార్వతీదేవి
నన్ను సకలార్థవిధిజ్ఞుని జేయుగా వుతన్] సమస్త శబ్దార్థవి
ధానములను తెలిసినవానిగా నన్ను చేయుగాక॥ అనగా
ఈశ్వరుడు తనయందు అనురాగయుక్తుడై అధరామృ
తపానము చేసే సమయమందు। ఆ శివుని కంఠమందు వుం
డే సర్పము యొక్క భూత్కారవాయువుచేత ప్రజ్వరిల్లిన
ఫాలనేత్రాగ్నిని యుపశమింపజేసే కొరకై। గంగాజలము
ను గ్రహింపదోయిలి సాచు। అనగా సర్పభూత్కారము
లకు భయపడక తాత్కాలికత్రింయయందు మహా... హంవ
గలిగి। ఆప్రజ్వలితాగ్ని ప్రతీకారత్రింయకు ప్రయత్నము చేసే
పార్వతి నన్ను సకలార్థవిధిజ్ఞుని చేయుగాక అని భావము।
మరిన్ని పురుషుడు అధరామృతపానము చేసే సమయమం
దు। చేతులు విదిర్చి పైకి సాచుట స్త్రీజనమునకు స్వభావము॥

2 చ॥ ~~[illegible]~~॥ నడక। బాల్యచాపలమునన్। దనపి
మ్మటిప్రేల। జాంకృష్ణున్। గదియ వుట్టటుంచు। త్రిజ
గజ్జనులచ్చెరువంది చూడ నెక్కడపటికొండ। సాం
ప్పు చెలరగన్। దవిలించి నటించు। శూలిపై నొగ్గడుకు। మ

దీయ కావ్యమునకుం। గలిగించు। నిరంతరాయముల్॥

టీక॥ నడకకు] భయపడక। బాల్యచాపలమునన్] బాల్య। శిశుత్వ (పిల్లతన)
మందలి। చాపలమునన్। చపలత్వముచేతను। తనప్పిమ్మటి
వ్రేల] జుట్టనవ్రేలను। జాంకృష్ణున్] మేమైన। కదియ పుట్టటుం (లియుండు)
చు] వలయాకారభక్ష్యవిశేషము। అవ... కొండిచేర్చి అం
చు। అనుకాని। త్రిజగజ్జనులు] ముూడు లోకములయం
దు వుండే మనుజులు। ఆచ్చెరువంది చూడ] ఆశ్చర్యపడి వీక్షింపుచూ వుండగా। అక్కడపటికొండ] ఆ చక్రవాళపర్వ
తమును। సాంప్పు] ఒప్పిదము। వెరగన్] వృద్ధి బొందేటట్లుగా
గాను। తవిలించి] తన జుట్టినవ్రేలికి వేసుకొని సంఘటించి। నటించు] సంచరింపుచూ
వుండే। శూలిపైనొగ్గడుకు] విఘ్నేశ్వరుడు। మదీయకావ్యము
నకున్] మదీయ। నా సంబంధమైన। కావ్యమునకున్। ప్రబంధ
మునకు। నిరంతరాయముల్] పదిమెరుపులేకుండులగు। నిర్విఘ్నాభీష్టములను।
కలిగించు] చేయుగాక। అనగా చిన్నతనమందు శిశువులకు
చపలత్వమున్ను నిర్భయత్వమున్ను స్వభావసిద్ధము గను
కే యీ విఘ్నేశ్వరుడు నిర్భయుడై బాల్యచపలత్వముచేత
కుడుములు మొదలైన పిండివంటలు తినుటకు
మోదకములు మొదలైన భక్ష్యములు భక్షించుట యెంతే
నకు సహజము గనుక యీ చక్రవాళపర్వతమును కొండి
చేడి అని జుట్టనవ్రేల దవిలించి ముూడు లోకముల వారు

ఆశ్చర్యపడి చూడఁగా నటించెనని అర్థము। మరిన్ని సచ్చిదా
నందస్వరూపమైన బ్రహ్మము జగత్కారణోపాధిచేత వి
ష్ణుశర్వరుద్రాద్యవతరించి సకలమహిమానుభూతికి మూల
మై సర్వనిష్ఠితమహిమచేత యీ చక్రవాళపర్వతము నున్న
లయాకారభక్ష్యవిశేషముగాఁ జుట్టినత్రేలతవి వించి సమ
స్తజనులకు ఆశ్చర్యము సేయుటట్లుగా। విన్నాదత్రే దసలు పు
నని ద్యోతకము॥ తాత్పర్యము॥

ఉ॥ భూరివిరాడ్విహారగతిఁ బూర్వకుభృచ్చరమా
ద్రులం బదాంభోరుహముల్ ఘటించుకొని। పో
కలరాకల మేన్నలంచి। విద్యారుచి జాంఘ్నికృచ్చెవివ
దర్। రవి। పోఁగునెంపుబాలె। చెన్నారు మహోన్నతిం
మెరయు నక్షరు నక్షరిపుం। భజించెదన్॥

టీక॥ భూరివిరాడ్విహారగతి] భూరి। విస్తారములైనట్టివంటి।
విరాడ్విహారగతి] పరబ్రహ్మస్వరూపమువలెను। విరాట్పు
రుషవిగ్రహముకైవడిని యనుట। పూర్వకుభృచ్చరమా
ద్రులన్] ఉదయాస్తశైలములయందు। పదాంభోరుహము
ల్] పాదపద్మములను। ఘటించుకొని] నిలుపుకొని। పోకలరా
కల] యాతాయాతములయందు। మేన్నలంచి] తనదేహము
(బ్రో)వ్వుచున్న। విద్యారుచి జాంఘ్నికృచా] విద్యా। వేదవేదాంగా

దిసకలకళల (యందు) నెఱుక్కరుచి। సంగ్రహించు యనైచవిచేతను। జ్ఞానకృచా
ఆనందపరవశుఁడగుచున్న। చెవివదర్] కర్ణసమీపమందు। ర
వి] సూర్యుఁడు। పోఁగునెంపుబాలె] కర్ణభూషణాపుమా
ణిక్యమువలె। చెన్నారు] ఒప్పగా। మహోన్నతిన్] మెరయు। మ
హాత్। అధికమైన। ఉన్నతిన్। ప్రదవాటచేతను। మెరయున్] ప్రకా
(గుణ) శించుచును। వృష్ణివంటివిన్। అక్షరున్]। నాశరహితుఁడైనట్టివంటి
విన్। అక్షరిపున్] అ(క్షయకుమారునికి పగవాఁడై) సురసంహారి [illegible] నట్టివంటి [illegible]
(ఇంద్రియ) ఇంద్రియములజయించినట్టివంటి [illegible]
వంటి హనుమంతుని। భజించెదన్] సేవించెదను॥ అనఁగా హ
నుమంతుఁడు సూర్యునివద్ద సమస్తవిద్యలు అభ్యసించుట। లో
కమందు [illegible] ప్రసిద్ధము। సూర్యమండలము పర్యంతము తే
న దేహముగాఁ బ్బగాఁ బెంచి యుదయాస్తపర్వతములయందు
తన పాదములను (పెంచుకొనె) ను। అనఁగా యీహనుమంతు
డు వాయుపుత్రుఁడాట। వాయుదేవునికి సర్వవ్యాపక
త్వసిద్ధికలదుగనుక। కారణమందున్న మహిమ కార్యమం
దున్నందుననుగనుక జన్యజనకన్యాయముచేత యీహనుమం
తుఁడు తాదృశమహిమచేత సర్వవ్యాపకవిగ్రహము కల
వాఁడై విద్యాభ్యాసము చేసెను॥ ఆసమయమందు సూర్య
డు హనుమంతుని యెుక్క చెవిసమీపమందు కర్ణాభర
ణమాణిక్యమువలెనొప్పెను। అనఁగా సూర్యుఁడు అరు

నాంతర్యామి గనుక తెంపు వలెనుండెడి సుఖ అనిమాణాదికష్టవర్ణసాధ
కృపము కలగచెప్పదము। ఇట్టివంటి హనుమంతుని కీర్తిధ్వజిం
చెదనని కవిప్రార్థనము॥

౯ మ॥ భవమూర్ధేందు। పయోధి। పర్వశశిజ ప్పం। జాంకీ
పక్కెం(డ్రు)కైం దవక్షం తం బ్రసమరుమున్గ్రు నగమం థుక్కు భ్య
మాణాంబు। సింధువసాంరంబు। తమస్వప్రమెయుప్పు గలచం
ద్రుం డంచు। దివాన్నమృతంకబవలంబించు। భుజంగకా
టి। నగు। నాగారిం। ప్రశంసించెదన్॥

టీక॥ భవమూర్ధేందు] భవ। శాంభ శివుని యొక్క। మూర్ధ। శిరస్సు
యందలి। ఇందు। చంద్రుని ప్రయోధి] పాల సము ద్రుని పర్వ
శశిన్] పున్నమ చంద్రుని చెప్పన్] వచింపగా బాల్యమున పరకేశత్వ
మున భాంది పెక్కం(డ్రు)కైం। పలువురకు ఐందవఖండంబు చం
ద్రశకలము అసమగ్రము కాంచమని ఉగ్ర నగము భుక్క భ్య
మాణంబు ఉగ్ర। భయంకరమైన। నగ। మందరపర్వతమనేటి।
మంథ। కవ్వము చేత। క్షుభ్యమాణంబు। తర్కబడినట్టివంటి। సిం
ధువు] సముద్రము। అసారంబు] చవిలేనిద నిసారము నిన్ని ఒప్పు గలచంద్రుం
డు] పున్నమనాటి సుధాంశుడు। తమస్వము] రాహువు స్వామ్యం
అది అంచు] ఈ విధము గా పలుకుచున్న దివాన్నమృతం
బవలంబించు] దివ్య। దేవతల యొక్క అమృతంబు। సుధారసము
ను। అవలంబించు। కాలుతూ వుండేటి। భుజంగకాటి] భుజం

గ। సర్పముల యొక్క। కాటి। సమూహము మనవ్వ] హింసింపుచుండే
టి నాగారిన్] గరుత్మంతుని ప్రశంసించెదన్] పైగడెదను స్తోత్రము చేసెద
ను॥ అనగా గరుత్మంతుడు తన తల్లి దాస్యనివారణార్థ ఏకాలు
ము॥ సర్పములకు అమృతము తెచ్చియిచ్చినది కారణ వెందుల ఆది
ప్రకాములు పక్షులలో చాలా చక్కనైనదని తన స్తోత్రావళి స్వర్ణోభించుకున్నారు।

౧౦ చ॥ అతినిశితాంశుధారకు। మహామహనీయ విచిత్ర వర్ణ
సంగతికి। నిరూఢగూఢసుముఖత్వ సమస్తపదార్థ సంగ్ర
హస్థితికి। బహుప్రయత్ననియతిం। జనతాశ్రుతి రత్న
ముండలాయి తహితసూక్తి యుక్తి। నుతియించెద। బాణా
మయూర చోరులన్॥

టీక॥ అతినిశితాంశుధారకు] అతినిశిత। మిక్కిలి పరిశుద్ధమైన। అంశు
ధారకు] తీక్ష్ణమైన బుద్ధి గలవారికి। మహామహనీయ విచిత్ర వర్ణ
సంగతికి] మహామహనీయ। మిక్కిలి పూజ్యమైనట్టివంటి। విచిత్ర
ఆశ్చర్యకరమైనట్టివంటి। వర్ణ। అక్షరముల యొక్క। సంగతికి।
నిరూఢగూఢసుముఖత్వ సమస్తపదార్థ సం
గ్రహస్థితికి] నిరూఢ। ప్రసిద్ధములైనట్టివంటి గూఢ
నట్టివంటి। సుముఖత్వ। ప్రసన్నములైనట్టివంటి। సమస్తపదా
ర్థ। పదార్థముల యొక్క। సంగ్రహ। గ్రహించుట యొక్క।
స్థితికి। మరాద్యదకు। బహుప్రయత్నె] అధికయత్నము యొ

క్షాన్నియతిన్] నియమముచేత; జనతాశ్రుతిరత్నకుండలాయితహి-
తసూక్తియుక్తిన్] జనతా = జనసమూహము యొక్క, శ్రుతి = (కాలకు) శ్రుతిప్రాం-
తములకు, రత్నకుండలాయిత = రత్న = మణిమయములైన, కుండ-
లాయిత = కర్ణభూషణములుగా ఆచరింపబడినట్టివంటిన్ని, హి-
త = సమ్మతములైన, సూక్తి = వాక్యముల యొక్క, యుక్తి = నేర్పు
చేత; బాణమయూరచోరులన్] బాణ = బాణుడనేటి, మ-
యూర = మయూరుడనేటి, చోరులన్ = చోరుడనేటి కవిశ్వరు-
లను; నుతియించెదన్] (పొగడెదను) స్తోత్రముచేసెదను॥ అనంతరము; అతి-
నిశితాంశుధారకున్] అతినిశిత = మిక్కిలి (చురుకైన) తీక్ష్ణము అయినట్టివంటి,
ఆశు = తీవ్రమైనట్టివంటి, ధారకు = వాడికిన్ని; మహామహనీయ
మిక్కిలి విస్తారమయినట్టివంటి; విచిత్రవర్ణసంగతికిన్] విచిత్ర = (తెలుపు నలుపు మొదలైన వర్ణములు)
నానారూపములైన, వర్ణ = అక్షరాదుల యొక్క, సంగతికి = పొంది-
కకున్; నిరూఢగూఢసముజ్జ్వలసమస్తపదార్థసంగ్రహస్థితికిన్] ని-
రూఢ = నిశ్చయముగాను, గూఢ = తెలియబడకవుండేటటు-
వంటిన్ని, సముజ్జ్వల = అభిముఖ్యభావము గలిగినట్టివంటి,
పద = పాదములు గలునటుగాను, అర్థసంగ్రహ = ధనప్రాకారము (రూకలసంపాదించుటయొక్క)
యొక్క సంపాదనయొక్క అన్నిటికి చెప్పవచ్చును॥ స్థితికి = మర్యాద-
కున్ను; బాణమయూరచోరులన్] బాణ = శరమనే ఆయుధవి-
శేషమున్ను, మయూర = నెమలిన్ని, చోరులన్ = తస్కరులన్ని

నుతియించెదన్] (పొగడెదను) స్తోత్రముచేసెదను॥ జనతాశ్రుతిరత్నకుండ-
లాయితహితసూక్తియుక్తి అనేది యిరుభంగముల నను యేకార్థము॥
యిది సంస్కృతకవిస్తోత్రము॥ ...
ము॥ హృదయంబ్రహ్మరథం బతిప్రియతమంబై ...
మరుగీనదనాస్వాదనికిదె తుదవూ ననన భసనంచారిగా వింతు
కావ్యదివ్య దితక్షీరసముద్రశైలనము సందెలింతు నుతృష్టవ-
స్తుదులన్ ప్రాజ్ఞుల ... తిక్కసోమయాజి నమరేశున్ సోమున్ శ్రీనాధు-
నిన్॥

టీక॥ ఉత్కృష్టవస్తుదులన్] ఉత్కృష్ట = (శ్రేష్ఠ) పర్వతములైనట్టివంటి, వస్తు-
దులన్ = (తెలిసిన) అభీష్టపదార్థములను యిచ్చేటటువంటిన్ని; ప్రాజ్ఞుల
... నట్టివంటి; తిక్కసోమయాజి నమరేశున్ సోమున్ శ్రీ-
నాధునిన్] తిక్కసోమయాజిన్] తిక్కన సోమయాజి అనేటిన్ని; అమ-
రేశున్] అమరేశుడనేటిన్ని; సోమున్] సోముడనేటిన్ని; శ్రీనాధు-
నిన్] శ్రీనాధుడనేటి కవిశ్వరులను, అనంతరము; తిక్కసోమయా-
జిన్] సోమయాజిన్ని; అమరేశున్] దేవేంద్రున్ని; సోమున్]
చంద్రున్ని; శ్రీనాధునిన్] శ్రీమహావిష్ణువున్ను॥ అతిప్రియత-
మంబు] మిక్కిలి యిష్టమైనట్టివంటి; హృదయబ్రహ్మరథంబు
మనసనే బ్రహ్మరథమందు (బ్రహ్మరథమునగా) ప్రాజ్ఞులను వారలను రథమందు (వలువలకట్టుకొని)
వూనమందు కూర్చుండబెట్టి నాలుగు వీధులలో వూరేగింపు

నిమిత్తము బ్రాహ్మణులు తామువెూసే వాహనములుగల రథము బ్రహ్మరథమని లో
కప్రతీతివల్ల ప్రవెూగించినారు॥ ఎక్కింతు] ఆరోపింపజేతు
ను॥ చేతోమరుత్సదనాస్థానికిదెత్తు] చేతః। మనస్సనేటి। మరు
త్సదన। దేవతానివాసము ఐనట్టువంటి। ఆస్థానికిన్। సభకు। కొలువుకూటమునకు। తె
త్తున్] తీసుకవత్తును॥ మానసనభస్సంచారిగావింతున్] మానస।
హృదయమనే। నభః। ఆకాశమందు। సంచారిగావింతు। విహ
రించేవాన్నిగాజ్జేతును॥ హృద్విదితక్షీరసముద్రుషైలనమునన్]
[illegible] హృత్। మానసమనే। విదిత। ప్రసిద్ధమయిన। క్షీరసము
ద్రు। పాల కడలి యందు। షైలనమున్। క్రీడచేతను। [illegible] వింతున్] సం
తోషింపచేతును। ఈ అర్థము క్రమముగా తెలియవలసినది॥
ఆంధ్రకవిసూత్రము॥ ఇక్కడ సోమయాజిః బ్రహ్మరథమెక్కి
టయున్నా ఆమరేశ్వరునకు మరుత్సదనాస్థానస్థితియున్న
సోమునకు నభస్సంచారమున్నూ శ్రీనాథునకు క్షీరసముద్రుషై
లనమున్నూ ఉచితములు గనుకః తన్నామవిశిష్టులైనయా
యాంధ్రకవులకున్నూ తత్తదుచితప్రదేశములుగాః తనహృ
దయమనే పదార్థమందు యారోపించిః సాభిప్రాయముగా
సూచనచేసెను। అనగా యాకవులనే హృదయమందు యిడల
తునని ముఖ్యమైనవాసృరల్యను ॥౧౧॥ ఆస్థానీక్లిష్టసోపస్థానవితర్పరకః॥

౧౨ కః॥ వాచాంవిచేధిక్కృత। లోచనకర్ణాగ్రయాయి। లోకే।
సుధాంధోనైచికి। దలతున్। మద్వంశాచార్యం। దిరు

మల శ్రీయజ్ఞపతి గురునిన్॥
టీక॥ వాచాంవిచేధిక్కృతలోచనకర్ణాగ్రయాయి] వాచా। వాక్కు
లందెలుక్ని। వీచీపరంపరలచేత। ధిక్కృత। తిరస్కరింపబడినట్టువం
టి। లోచనకర్ణ। సర్పములకు। అగ్రయాయి। అగ్రేసరుడైనట్టువం
టిశేషుడు గలిగినట్టువంటిన్ని। లోకసుధాంధోనైచికి] లో
క। సమస్తజనులకు। సుధాంధోనైచికి। కామధేనువైనట్టువం
టి॥ మద్వంశాచార్యన్] మద్వంశ। మాయొక్కకులానకు। ఆచా
ర్యన్। ఉపదేశకర్త అయినట్టువంటి। తిరుమలశ్రీయజ్ఞపతిగురు
నిన్] తిరుమలపీఠాధిపతియైన శ్రీనివాసులనేమ। త్రైంపదేష్ట
ను॥ తలతున్] స్మరింతును। పాండిత్య [illegible] చిత్రపాంచవక్త్ర
తులశేషునికంటెః అధికుడైనట్టువంటిన్నీః సమస్తజనులకు
మితార్థములయిన [illegible] నట్టువంటిన్నీః మావంశానకుదేశకు
డైనట్టువంటిః తిరుమలపీఠస్థుడైనః శ్రీనివాసగురువునున్నూస్మ
రించెదనని తాత్పర్యము॥ కుంతలీగూఢపాండిత్యస్ఫూర్తి॥ ఇష్ట

౧౨ మ॥ రసవిస్ఫూర్తిగారంత। దినికి। దిః పూర్వాచార్యులు। యిచ్చో
టద। ప్ప। సదిప్వట్లునసర్థసప్తపసవేద। చూచటన। శ్లేలమద్దిన
గా దిక్కదిదం సనమాసమిదిసందేహాస్పదంబిడిసంబుసు
మాళంబునపాండితుత్। నైరపు। నేచున్। రోతమాత్రుప్పాగన్॥
టీక॥ రసవిస్ఫూర్తిగారంత। దినికి] ఈపదాన్వనకు। రసవిస్ఫూర్తిన్। రస।
శృంగారాదులయొక్క। విస్ఫూర్తిన్। స్ఫురణామును। ప్రకాశమునుటు

కారంతు, తత్కృత అనిన్ని + ఇది] ఈ పద్యము + పూర్వస్థాయి] యందా
కవి చెప్పిన ప్రకారము [illegible]న్నదనిన్ని + ఇబ్బాట] ఈ పద్యమందు + తప్పు]
అబద్ధమనిన్ని + ఇప్పట్టునన్] ఈ స్థలమందు + అసత్] పదగుంభన
బాలదనిన్ని + ఆబ్బాట] ఆ స్థలమందు + అర్థపుష్టి] శబ్దార్థనల్ప
నము + పసలేదు] లెస్సగా వుండలేదనిన్ని + అద్దెస] ఆదిక్కున + అన్ని
లమని] గ్రామ్యమనిన్ని (ఊరుపేరుగలదోష) + కాదు] అక్కడ లట్లా వుండరాదనిన్ని
+ ఇక్కడ] ఈ స్థలమందు (చోట) + దుష్ప్రాసము] సమాసము సగారి విభ
క్తిలోపము జేసిన పదము, అది మంచిది కాదనిన్ని + ఈడ] ఈ
స్థలమందు + సందేహాస్పదంబు] సంశయస్థానమనిన్ని + అంచు] ఈ
ప్రకారము పలుకుచున్నట్టి సుమాళంబున] అత్యుత్సాహము చేత
+ పాండితులు] పండితులు తాటను + నేరపు] ప్రకారము ప్పచేసేటువం
టి + నేర్చుచున్] స్వల్పుత్వైనకవిని + వాక్రువ్వన్] నోటబట్టు పలుకులు
కు + రోతె] అసహ్యము, అనగా = సకలవిద్యావిశేషములను
తెలిసి = ప్రబంధములు చెప్పిన కవీశ్వరుణ్ణైన = ప్రబంధములోని
తప్పులేనిచోటనైనా తప్పు వున్నట్లు పలికే వాడు = విద్యావి
హీనుడైన నీచుడు గనుక = యిటువంటి సవల్పుణ్ణి నోటబెట్టి
పలికేటందుకు = అసహ్యము॥

౧౩॥ సీ॥ ఒకడలంకారంబునకు, వేడుకవహించు = నొకడు వా
ర్తాసమృద్ధికి, జెలంగు = నొకఁడు శబ్దస్ఫూర్తులకు, మా

యురీతులను నొకఁ డర్థపుష్టికి నుత్సహించు = నొకఁడు రసా
భోగతకు, మస్తము గదబ్బ నొకఁడు ప్రమాణచర్చకతల
కు = నొకఁడు పదప్రౌఢిమకు నిచ్చలో మెచ్చు నొకఁడు జా
తిశ్లాఘకుఁ డబ్బచుండు॥

౧౫ కామిచందానఁ దలవరికరణాళి, బధిరు బలె దరిద్రుని గతి
వాదిపగిది, కనకకారుచాంట్ల ననుగు వేశ్యరీతి, జా
తి జారునిం దరము దవింపజాలు టెట్లు॥

టీక॥ + ఆలంకారంబునకు] సువర్ణమణిమయభూషణములకు,
+ వేడుకవహించు] సంతోషపడు [illegible] వంటి + కామిచం
దానన్] కాముకుని వలెను + ఒకడు] ఒకకవీశ్వరుడు + అలంకా
రంబునకు] ఉపమాదులకు + వేడుకవహించున్] సంతో
షించును + వార్తాసమృద్ధికి] వార్తా, లోకవృత్తాంతము
ల యొక్క, సమృద్ధికి, అతిశయమునకు + చెలంగు] ఉత్సహిం
చుండేటువంటి + తలవరికరణాళి] ఆరెకుడు వలెను + ఒకడు, ఒక
కవీశ్వరుడు + [illegible] కవిత్వము యొక్క, సమృద్ధికి, అభి
వృద్ధికి, చెలంగున్, ఒప్పును + శబ్దస్ఫూర్తులకు] ఆరభటించి పలి
కే మాటల యొక్క స్ఫురణాలకు + మాఁయురేయయను] మెచ్చుకనే
టి + బధిరు బలెన్] చెవిటివానివలె, ఒకడు, ఒకకవీశ్వరుడు,
శబ్దస్ఫూర్తులకు] మాఁయురేయనున్, శబ్ద, స్తు శబ్దముల యొక్క

వాచకములనుటు। సూర్ఖర్తులకు। సువర్ణాలకు। వరాయణులకేయున్।
మెచ్చుకొనునను। అర్థపుష్టికిన్] ధనపుష్టసంపాదించుటకు। ఉత్సహిం
చున్] సంతోషించేటి। దరిద్రునిగతి] దరిద్రాని [illegible] వలెను। [illegible]
షితినుత్సహించున్। ఒకడు] ఒకకవీశ్వరుడు। అర్థపుష్టికిన్] శబ్దా
ర్థకల్పనకు। ఉత్సహించున్] సంతోషించును। రసాభోగతకు]
రసు। సువర్ణాదులు సిద్ధి అయ్యేసాధనము యొక్క। ఆభోగ
నిండుతనమునకు తలప్రాపుతలూపుట
తకు। పరిపూర్ణతకు। మస్తముగదల్చున్] శిరఃకంపముచేసేటి।
వాదిపగిది] రసవాదివలెను। ఒకడు రసాభోగతకు మస్తముగ
రసాభోగతకు
దల్చున్। ఒకడు] ఒకకవీశ్వరుడు। రసాశృంగారాదులయొక్క। ఆభో
నిరతన తలలూపుట
గతకు। పరిపూర్ణత్వమునకు। మస్తముగదల్చున్] శిరఃకంపము
చేసును। ఉపమానచర్చకకున్] నలరున్] ఉపమానం। ఆసామ్యమువలె
యుండెనని వాద్యముచేయువారలనెటి। చర్చకకు] విచారణకు। అనగా సా
మ్యముచేసేకార్యమునకు। అలరున్] ఒప్పేటి। కనకకారుచాటువన]
అగసాలవాడు వలెను। ఒకడు ఉపమానచర్చకకు నలరున్। ఒకడు]
ఒకకవీశ్వరుడు। ఉపమానచర్చకకున్] దృష్టాంతవిచారణకు।
అలరున్] సంతోషించును। పదప్రౌఢిమకున్] నిచ్చలో మెచ్చున్] పద
పాదవిన్యాసములయొక్క। ప్రౌఢిమకున్। ప్రౌఢత్వమునకు నేర్పునకు
[illegible]। ఇచ్చలో] మనస్సందు। మెచ్చు] శ్లాఘించేటి। పంగువైద్యుడి] పి
చ్చుకకుంటివాని వలె। ~~ఒకడు పదప్రౌఢిమకు నిచ్చలో మెచ్చున్~~
పదప్రౌఢిమకున్
ఒకడు] ఒకకవీశ్వరుడు। పద। మృదుశబ్దరచనయొక్క। ప్రౌఢిమకున్।

సామర్థ్యమునకు। ఇచ్చలో మెచ్చున్] తనలో శ్లాఘించును। ఒకడు]
ఒకకవి। జాతిశ్లాఘకుడు] బుబ్బచుండును] జాతి। సద్వంశము యొక్క। శ్లా
ఘకు। సొంత్రమునకు। ఉబ్బుచుండు] సంతోషించేటి। కులజాతిజా
తకున్ కులకలవంటిపుట్టినవాని
తకున్] ఆసత్కులోద్భవుడు వలెను। ~~ఒకడు జాతిశ్లాఘకు ఉబ్బుచుండును~~ ఒ
జాతిశ్లాఘకున్
కడు] ఒకకవీశ్వరుడు। జాతి। యతి। గణ। ప్రాస। దిఛందః ప్రయోగ
పొగడ్త
ము యొక్క। శ్లాఘకు। సొంతమునకు। ఉబ్బుచుండు] సంతోషపడు
అందరినిన్నీ
ను॥ ఇందరము రచింపజాలుట యెట్లు] ఈసర్వజనముల సంతోషిం
కవీశ్వరుడు
పజేసే సామర్థ్యము గల్గుట యెట్లు। అనగా ప్రబంధము చెప్పితే। ఇం
దరిని సంతోషింపచేయవలెను। కవీశ్వరుని భావము। ఈపద్యము
లో। మొదట సీసములో। పెద్దచరణాలకు గీతిలో క్రమానకు అ
ర్థము క్రమముగా వ్రాసియున్నది గనుక ఆలాగ తెలియవలెను॥

౧౬ క॥ ఒప్పులుగల కృతిలో నొకతప్పున్నం గదమంగాడు। దాని
కి। కళలన్ జూపుడు శశికి। కళంకపు కప్పెవ్వడి। రేమినిందగా
వించె నాకో॥

టీక॥ ఒప్పులుగల కృతిలోన్] ఒప్పులుగల। సుగుణములు గలిగిన కృతి
లోన్। ప్రబంధములోను। ఒకతప్పున్నన్] ఒకానొక తప్పితమున్న
ప్పటికిని। అనగా అబద్ధమును। దానికి] ఆప్రబంధమునకు। కడమ
గాడు] తక్కువగాదు। కళలన్] షోడశభాగములచేతను। చూప
ఒప్పుచుండే
డు] ప్రకాశించు [illegible] శశికి] సంపూర్ణచంద్రునికి। కళంకపు
కప్పెవ్వడి] లాంఛనమునే నలుపు గలిగి। పమినిందగా వించె నాకో॥

ఏమి అపయశస్సును కలఁగఁజేసెనో। ~~[struck]~~ అనఁగా అపయశస్సును (కీర్తిని) కలఁగ చేయలేదని అర్థము। అనఁగా పెండ్లి శకళాపరిపూర్ణుఁడైన చంద్రుడు కళంకమును వివిడ్నిందితుఁడుగాక యెట్లు దేవతాపూజ్యుడాయెనో। అలాగే ప్రబంధమున్న మహాకావ్యలక్షణములు ల(పండితులకు) చేత యోగ్యమైనదై యొకతప్పున్నప్పటికిని విబుధజనమునో రంజకమవుచున్నదని భావము॥

౧౨ ఉ॥ ఆనుటక్షీరసంబున నహంకృతి దంశితు లల్పకావ్య
లే। వీనుల నీని। మత్కవిత। విద్వదుపాసితగాకయున్నె।
యాహారనభుక్తశేషకబళాహరణక్షమకుక్కురాళి
కిని గాని। నవాజ్యధారశ్రుతకార్యసమాచరణీయ
గాదొకో॥

టీక॥ ఆనుటక్షీరసంబునన్] క్షీరసంబునన్] అసహ్యంబైనందుచేత। అహంకృతిదంశితులు] అహంకారగ్రస్తులైనటువంటి। అల్పకావ్యకుల్] అల్ప। నీచులైన। కావ్యకుల్। కవులు। ఆనుటకు] వినేటందుకు। వీనుల నీని] చెవులయందు వేసుకొననీని। మత్కవిత] నా ప్రబంధము। విద్వదుపాసితగాకయున్నె] విద్వత్। పండితులచేత। ఉపాసితగాకయున్నె। పరిగ్రహింపబడకపోవునా। అనఁగా గ్రహింపబడినదే అవు[struck]న్నదని అర్థము॥ ఆహార] అశ్చర్యము। నరభుక్తశేషకబళాహరణక్షమకుక్కురాళికిన్] నర। మనుష్యులచేత। భుక్త। భుజింపబడి(తినఁ)నట్టి। శేష। మిగతయైనటువంటి అన్నముయొక్క। కబళ। గ్రాసముయొక్క। ఉచ్ఛిష్టాన్నకబళముయొ (ఎంగిలి అయిన అన్నపుకబళ)

క్క। ఆహరణ। గ్రహించుటయందు। క్షమ। సామర్థ్యముకలిగినటువంటి। కుక్కురాళికిన్। కుక్కుర। కుక్కలయొక్క। ఆళికిన్। సమూహమునకు। కానిపనికిరాని। నవాజ్యధార] నవ। పవిత్రమైన (క్రొత్తదైన)టువంటి। ఆజ్యధార। ఘృతధార। శ్రుతకార్యసమాచరణీయగాదొకో] శ్రుతకార్య। యజ్ఞక్రియలయందు। సమాచరణీయము। ఆచరింపయోగ్యమైనది। కాదకో। కాదా యేమి। అనఁగా యజ్ఞకార్యమునకు యోగ్యమయినదే అవునని అర్థము। అనఁగా అహంకారగ్రస్తులైన (కలుగల) కుకవులు నా ప్రబంధము వినేదానికి సహించకవినకపోతే పండితులైనవారు నా ప్రబంధము వినిసంతోషించుదురు (మ)। ఎలాగంటే। మనుష్యులు భోజనముచేయగా మిగిలినయుచ్ఛిష్టాన్నము భుజించే కుక్కలకు సహించనిగాని ఘృతము యజ్ఞకార్యములకు యోగ్యమైనలాగున పండితులకు నా ప్రబంధము యోగ్యమవునని భావము॥

౧౪ చ॥ మృదుఁగతి। మంచితావులకు। వెంబ్చ్(ఁ)సదా। వనిపావనా
ళిదా। పదపడిరోయుః। వంకలను। వంచకసంచయమట్టి
డీకదా। చదురుషటల్లఁ జూచు। సరసప్రసవంబుల। జం
చరీకపుం। గదుపులు। నిచ్చలున్। వెదకుఁగా। కుణాపం
బుల। నక్కతె(ర)ప్పడన్॥

టీక॥ పావనాళి] పావన। సత్పురుషులయొక్క। ఆళి। సమూహము। అవని] భూమియందు। సదా] ఎల్లప్పుడున్న। మృదుగతి] మృదు

దు, కోవంలవైన, గతి, మార్గముచేతను, మంచితావులకు, నిర్మలమైన స్థలములకును, వెళ్ళు] సంతోషించును॥ వని] అరణ్యమందు, సదా] ఎల్లప్పుడును, శ్రావణాళి] పావన, యోగ్యమైనట్టివంటి, అళి, తుమ్మెద, మృదుగతి] మృదు, తిన్ననైన, గతి, గమనవిధుల (నడుల) చేత, మంచితావులకు] వేవిధియగు వాసనలకు, వెళ్ళు] ఉత్సహించును, వంచకసంచయము] వంచక, దుర్జనుల యొక్క, సంచయము, సమూహము, తాన్] తాను, వంకలను] కుటిలమార్గములను (వంకరమార్గముల) పదపడి రోయము] తా వలెనని వెతకును, వంచకసంచయము] వంచక, నక్కల యొక్క, సంచయము, సమూహము, తాన్] తాను, వంకలను] వాగులనే, పదపడి రోయు] ప్రయత్నపూర్వకముగా, వెదకును] అట్లిదే కదా] అప్రకారమే అవుగదా, చంచరీకపుంగవులు] తుమ్మెదగుంపులు, సరసప్రసవంబుల] సరస, మకరందముతోఁ కూడుకొన్నట్టివంటి, ప్రసవంబులన్, పుష్పములయందు, చదురుఘంటిల్ల జూచు] సంచరించ దలచును, నక్కలు (జంబుకములు) నిచ్చలున్] నిత్యము నన్గ్నకుణాపంబులన్] పీనుగలను, పర్వుచున్] ప్రసిద్ధముగాం వెదకుగదా] రోయునుగదా॥ అనగా, సత్పురుషులు, శృంగారరసపూరితమైన, వర్ణనాంశగలిగినస్థలములను, విచారించి సంతోషింతురు, కుకవులు దోషములను వెతుకుదురు, ఇది వారికి స్వభావము, ఎటు గంటె, తుమ్మెదలు మంచిపరిమళముగల పుష్పములను వెతకినట్లు, నక్కలు పీనుగలవేశినస్థలములను, వెతకినట్లు అని భావము॥

౧౯ చ॥ ఘనతరఘూర్జరీకుచయుగశ్రీయు, గూఢముగాక ద్రా
విడీస్తనగతి, తేటగాక నరబాటగు నాంధ్రవధూటి బా
కృప్రుంజనుగవబోలె, గూఢమునుచాటుదనంబునువే
కయుండ, జెప్పినయది చాలకవిత్వమనిపించు, నగించటు
గాకయుండినన్॥

టీక॥ ఘనతరఘూర్జరీకుచయుగశ్రీయున్] ఘనతర, మిక్కిలి గొప్పవై (పంరుపైంటే) నట్టివంటి, ఘూర్జరీ, గుజ్జరాతిస్త్రీలయొక్క, ఘూర్జరదేశపుస్త్రీలయొక్క అనుట, కుచయుగశ్రీయున్] చనుగవవలెను, గూఢముగాక] (పరుగు) అంతర్గాళముగాక, ద్రావిడీస్తనగతి] ద్రావిడీ, ద్రవిడదేశస్త్రీలయొక్క, అరవస్త్రీలయొక్కయనుట, స్తనగతి, కుచములవలెను, తేటగాకన్] (ప్రబయలు) బహిఃప్రకటముగాక, అరబాటగు నాంధ్రవధూటిబాకృప్రుంజనుగవబోలె] అరబాటగు, సగముకనిపించి సగము కనిపించనట్టివంటి, ఆంధ్రవధూటి, తెలుగుదేశస్త్రీలయొక్క బాకృప్రన్, సుందరమైన, చనుగవబోలె, కుచద్వయము వలెను, గూఢమున్] ~~కాంత అగుపడకుండా~~ నున్నచాంటుదనములేకయుండక్] కొంచగు అగుపడుచున్నట్లుగా నున్న అనగా గూఢార్థములు గలిగేటట్లుగా నున్న, గూఢార్థములేనట్లుగా నున్న, చెప్పినన్] అట్లాగూఢంగూఢముగా పల్కినట్లయితే, అది బాలకవిత్వమనిపించు, ఆ చెప్పినదే పోకవవనమని

యుండినట్టి అల్లాగు కాక
పఠింపించుకొనును। అటుగాక పైయున్నట్టాయెనా। నగింపచు
నవ్వించును। అనగా ఘూర్జరస్త్రీల యొక్క। కుచములవలెను। గూ
ఢములుగాక ద్రావిడస్త్రీలకుచములవలె। బహిఃప్రకటములుగాక।
తెలుగుదేశస్త్రీల కుచములవలెను సగము కనుపించి సగము కనను
పించకవున్నట్లు। శబ్దార్థములచేత వ్యంగ్యప్రధానమై। గూఢ
ము కలిగి గూఢము వేసినట్లు చెప్పిన కవిత్వము। సుకవిత్వమనిపిం
వ్యైల్లాగు నవ్వేయు
చుకొనును। అట్లుకాని కవిత్వము నగించును॥ అని భావము॥

౧౦ చ॥ విడపక। తారు వారె। లిఖియించి। పఠించ ప్రతుల్। కృ
తుల్। జగంబడిగిన నిచ్చి హెచ్చు। సకలావసథంబులదా
రయై। దిశల్। గడచి। నటించు। కావ్యములు। కావ్యములా
హరణాఘశాంతికై విడువక కూలి బెట్టి। చదివించు
కృతుల్। కృతులే। వసుంధరన్॥

మెల్లప్పుడు
టీక॥ విడపకయే సంతతము నొక్క। తారు వారే। తమంతట తామే। లిఖియిం
చి వ్రాశి। పఠించుచు చదివే కొరకు ప్రతుల్ అనేక పుస్తకములైన
కృతుల్ తాము చెప్పిన ప్రబంధములైన జగంబడిగినన్ ల
ఉట్లుగా అనగా
లు వేడగాను। ఇచ్చి। ఒసగి। హెచ్చు। విస్తరించి। ఆ ప్రబం
ములు చెప్పినవారు ప్రతిష్ఠను జెందే బుద్ధులుగా। సకలావసథం
బులన్ సకల। సమస్తమైన। ఆవసథంబులన్। గృహములందుం
డున్ తారమై తామే అయి। దిశల్ గడచి। దిక్కులను దాటి। నటిం

చు విహరించుచు తామే వుండేటి। కావ్యములు ప్రబంధములే। కావ్య
ములు। ప్రబంధములు యే। ఆహరణాఘశాంతికై ఆహరణా। తామే
తప్పులను చెప్పేటందు
ప్రదాహరించుటవల్లనైన। అఘ। దోషము యొక్క। శాంతికై పో
జీంల
వడము కొరకు। విడువక తాము చెప్పిన గ్రంథములను
కలసెల వృ
చేయక। కూలి బెట్టి అర్థము చేసి। చదివించు కృతుల్
పఠింపించే ప్రబంధములే। కృతులే। అవి ప్రబంధములే నా। అన
చెప్పి
గా ప్రబంధము రచించిన పిమ్మట। ఆ ప్రబంధము మీద ఆసక్తి
గలిగి జనులు। తమంతట తామే వచ్చి। అడిగి తీసికొని వ్రాసు
కొని। అట్లు వ్రాసుకొనినవల్ల ఒకరు తీసుకొని వ్రాసుకొన్నందున।
సర్వగృహములలో యుండుట। తామే గల్గి। దిక్ప్రసిద్ధములైన కా
వ్యములే కావ్యములుగాని। కృతి రచించిన మీదట। ఆ కృతుల
యందు। ప్రసిద్ధి గల్గి చూచేవారు లేక పోయినందున। తాము చె
ప్పిన దోషనివారణార్థము। కూలి బెట్టి చదివించుచుండు ప్ర
అనగా
బంధములు। ప్రబంధములే నా ప్రబంధములు కావు కనుక అల్లాటి సా
మాన్య ప్రబంధములని భావము॥

౧౧ వ॥ అని యిష్టదేవతానతియు। పురాతనకవిస్తుతియు।
నాచార్యపురస్కృతియు। కుకవితిరస్కృతియు నుంగా
వించి। యే నాఖ్యానాను పంచతంత్రం బంధ్రభాషచం
పూప్రబంధంబు రచియింపం బ్రారంభించి। యేతత్కావ్య

కన్యకారత్నంబునకు ననుకూలవల్లభుం డేదేవుం డకోయని విచారించి। శయ్యాన్తలంబున శయనించినా॥

టీక॥ అని ఈ ప్రకారము గాపలికి। ఇష్టదేవతానతియు] ప్రియదైవనమస్కారము న్ను। పురాతనకవిస్తుతియు] పురాతన। ప్రాచీనులైన। కవి। సంస్కృతాంధ్రకవుల యొక్క। స్తుతియు। స్తోత్రము న్ను। ఆచార్యపురస్కృతియు] ఆచార్యాదేశికుల యొక్క। పురస్కృతియు। సన్మానము న్ను। కుకవితిరస్కృతియు] కుకవి। దుష్టకవుల యొక్క। తిరస్కృతియుం నుక్। తిరస్కారము న్ను। అనగా ధిక్కరించుట। కావించి] చేశి। ఏనాక్యనాఁడు] నేనొకదివసమందు। పంచతంత్రంబు] (యూపేరుగల) పంచతంత్రమనే ప్రబంధము ను। ఆంధ్రభాష] తెలుగు బాసచేత। చంపూప్రబంధంబు] గద్యపద్యాత్మకమైనట్టి (వచనములతోడను ...) తిగా। రచియింపన్] (చేసేటందుకు) నిశ్చయించి। ప్రారంభించి] ఉపక్రమము (మొదలుపెట్టి) చేశి। ఏతత్కావ్యకన్యకారత్నంబునకు] పైనచెప్పినయీ ప్రబంధమనే కుమారితమణికి। అనగా శ్రేష్ఠురాలైనయీ కన్యకకు అనుట। అనుకూలవల్లభుండు] అనుకూల। ఇష్టుడైనపురుషవంటి। వల్లభుండు। ప్రియుడు। ఏదేవుండొకోయని] ఏదైవమోయని। విచారించి] ఆలోచించి। శయ్యాన్తలంబున] పానుపున। శయనించిన] పవ్వళించివుండగా॥

౨౨ శ్లోకం॥ హావ్యక్షిత్వయాం। చ। రమయా। సమయా। ప్రభుత్వా వతాత్తా। తుషారఘృణినా। జగతాం। గురుత్వం। సందీపయన్। నభసి। క్వాపి। మహాన్। పుమాన్। స్వప్నే। శుభ్రేసితసితద్యుతిరావిరాసీత్॥

టీక॥ హృన్నిత్యయా] హృత్। వక్షఃస్థలమందున్న। నిత్యయా। ఎల్లప్పుడుకవుండేటువంటి న్ని। అసమయా] నిరుపమానమైన (సాటిలేని) అటువంటి। రమయా] లక్ష్మిచేతను న్ను। వతాత్తా] శిరస్సు (తలయు) దలి। తుషారఘృణినా చ] చంద్రునిచేతను న్ను। జగతాం] లోకముల యొక్క। ప్రభుత్వం] దొరతనము న్ను। గురుత్వం] గౌరవము న్ను గురుభావము న్ను। అనుట। సందీపయన్] ప్రకాశింప (ఒప్ప) చేస్తూవుండేటువంటి। అసితసితద్యుతిః] శ్యామలధవళకాంతి (నలుపు తెలుపు అయిన వర్ణము) తేజస్సు గలిగినట్టువంటి। మహాన్] మహానుభావుడైన (గొప్పవా)। క్వాపి] ఒకానొక। పుమాన్] దివ్యపురుషుడు। నభసి] ఆకాశమందు। మే] నా యొక్క। శుభే] మంగళకరమైన (మెరుగులుగలిగేటువంటి) అటువంటి। స్వప్నే] కలయందు। ఆవిరాసీత్] ఆవిర్భవించినవాడాయెను (కనుపడెను)॥

౨౩ క॥ కలలో। నలుపుం దెలుపుం। గల। వేలుపు దొరయగ నొ్వ కరుణారసం। బాలయ। నను జూచి। ద్రాక్షా। ఫలమధురప్రణయపూర్వభాషల బలికెన్॥

టీక॥ కలలోన్ = స్వప్నమందు, నలుపుందెలుపుం గల = నీలశుక్లవర్ణములు గల
వేలుపు దొరన్ = దేవతాసార్వభౌముఁడు, అగణ్యకారుణ్యరసం
బు = అగణ్య, అపరిమితమైన, కారుణ్యరసంబు, దయారసము, బ
లయన్ = ఒప్పఁగా, ననుఁజూచి = నన్నుఁ గనుఁగొని, ద్రాక్షాఫలమధురప్ర
గాఢపూర్వభాషలన్ = ద్రాక్షాఫల, గోస్తనీఫలరసముకంటె,
మధుర, మనోహరమ్మైనట్టువంటి, ప్రగాఢపూర్వ, ప్రీతిపురస్స
రములైన, భాషలన్ వాక్యములచేతను, పలికెన్ = అనెను, అనఁగా
నా స్వప్నమందు, శ్వేతధవళరుచి గలవేలుపు, అపరిమితమైన
దయారసము ప్రకాశింపఁగా నన్నుఁజూచి, ద్రాక్షాఫలరసము
కంటె, తీపుగల వాక్యములచేతను, ఇట్లని పలికెను॥

౨౪ క॥ నను హరిహరనాథునిగా మనమున దలఁపుము,
నృపకుమారకవిద్వజ్జనసేవ్యము, నీకావ్యము తనకిమ్ము
భిమతవరప్రదాతకు, భక్తిన్॥

టీక॥ నను హరిహరనాథునిగాన్ = మూర్ధాభిమానధరాత్మకమైన దేవు
నిగా, ననున్ = నన్ను, మనమునన్ = నీచిత్తమందు, తలఁపుము =
తెలుసుకొమ్ము, నృపకుమారక = ఓరాజపుత్రుడా, నీకావ్యము =
నీవు చెప్పెప్రబంధము, విద్వజ్జనసేవ్యము = పండితులచేత పరిం
చయోగ్యమైనది, అభిమతవరప్రదాతకు = ఇష్టమైన కోరికె

లొసగే నతకు, భక్తిన్ = విశ్వాసముప్రీతిచేతను, ఇమ్ము = ఒసగుము॥

వ॥ అనియానతిచ్చి, యావేల్పు విచ్చేసిన నానందకందళి
త హృదయపులకదళితుండనై మేలుకని॥

టీక॥ అని = ఈప్రకారముగా, పలికి = ఆనతిచ్చి, ఆజ్ఞా
పించి, ఆవేల్పు = ఆహరిహరనాథుడైన దేవుడు, విచ్చేసినన్ = అం
తర్ధానమైపోయినవెనుక, ఆనందకందళితహృదయపులకదళితుం
డనై = ఆనంద, సంతోషముచేత, కందళిత, వికసించబడినట్టువం
టి, హృదయము, మనస్సు గలుగుటచేతను, పులకదళితుండనై రోమాం
చములు గలవాడనై, మేలుకని = లేచి॥

౨౫ క॥ ఏ చనవు గలదు, హరిహరసాచివ్యము నొందనన్యజ
నులకు మదినాలోచింప, తిక్కయజ్వకు, నాచనసో
మునకు, మరియు, నాకున్ దక్కన్॥

టీక॥ ఏచనవు = ఏమిప్రీతి, కలదు = కలుగును, హరిహరసాచివ్యము
నొందన్ = హరిహర, విష్ణు శివాత్మకమైన దేవుని యొక్క, సాచి
వ్యము, మిత్రత్వము, ఒందన్ = పొందుటకు, అన్యజనులకు = పరు
లకు, మదిన్ = మనస్సునందు, ఆలోచింపన్ = విచారింపగా, తిక్కయ
జ్వకున్ = తిక్కనసోమయాజికి, నాచనసోమునకున్ = ఈపేరుగ
లకవికిన్ని, మరియున్ = తిరిగిన్ని, నాకున్ దక్కన్ = నాకు వినాగాను

అనగా యీ హరిహరనాథాంకితము చేసి ప్రబంధము (వైష్ణవశైవ) విరచించు తిక్కనసోమయాజికి। నాచనసోమునకు నాకు దక్క పరులకెక్కవము గనుక। ఆదేవుని కరుణకు మేము ముఖ్యరమే। పాత్రుల మని భావము॥

౧౬ ఉ॥ సంస్కృతశబ్దలక్షణరసస్ఫురితంబు। పురాణభారతో
త్పన్నము నైన। సాధుపఠితంబయి యొప్పదు। మర్త్యశేషమై।
యున్న ప్రబంధమెప్పటికి - హే జగదేకపవిత్ర భూమిదే।
వాన్నము। సారమేయచరణాంకితమైన। భుజిత్రియో
గ్యమే॥

టీక॥ సంస్కృతశబ్దలక్షణరసస్ఫురితంబు] సంస్కృత (ప్రగల) సూత్రము చేయబడిన షువంటి। శబ్ద। వాచకముల చేత। లక్షణ। కావ్యలక్షణముల చేత। రస। శృంగారాది (ధారల) రసప్రధానము చేత। స్ఫురితంబు। ప్రకాశింపబడిన (ఒప్పుచున్నటువంటి) వంటి। పురాణభారతోత్పన్నమునైన] పురాణ। అష్టాదశపురాణములయందున్ను। భారత। (ఐదవ) పంచమవేదమైన భారతమందున్నును ఉత్పన్నమునైన। సంభవించిన షువంటిది అయినప్పటికిన్ని। మర్త్యశేషమై] (నరుని పేరు పెట్టబడి) నరాంకితమై। ఉన్న] ఉండేటుషవంటి। ప్రబంధము] కావ్యము। సాధుపఠితంబై] ఒప్పుదు। సాధు। సజ్జనుల చేత। పఠితంబై। చదవపడినషువంటిదై। ఒప్పదు] చెల్లదు। ఎప్పటికి] పకా

లమునకున్ను। అహో] ఆశ్చర్యము। జగదేకపవిత్ర భూమిదేవాన్నము] జగత్। లోకమందు। ఏక। ముఖ్యము గాను। పవిత్ర। పావనమైన। భూమిదేవ। బ్రాహ్మణునియొక్క। అన్నము। అశనము। సారమేయచరణాంకితమైన] సారమేయ। కుక్కయొక్క। చరణాంకితమైన। పాదముచేత (తాకిన) స్పృశింపబడినటువంటిది అయినా। భుజిత్రియోగ్యమే] భుజిత్రియు। భోజనము చేయుడానకు। అర్హమే। యోగ్యముప్రనా। యోగ్యము కాదని అర్థము॥ అనగా భారతమందే కాని। పురాణములందే కాని। చెప్పబడిన కథలతో సంబంధించిన ప్రబంధమును। కవిశ్వరుడు చెప్పినప్పటికిన్ని। ఆ ప్రబంధమును నరాంకితము యినట్లాయెనా। సకలకావ్యలక్షణములున్ను। సరసమైన పదములున్ను। కలిగినప్పటికిన్ని। సజ్జనులు దాన్ని పఠించరు। యేలాగంటే। పవిత్రుడైన బ్రాహ్మణుని అన్నము। కుక్కముట్టిన తర్వాత। భోజనమునకు యెట్లా యోగ్యము కాదో। అప్రకారమే అని భావము॥

౧౭ ఉ॥ అతికుటుంబరక్షణాపేక్ష। ప్రాల్మాలి కృతులు। మా
ధభూమిపతులకిచ్చి। చచ్చి నిరయమునకు। జననేల। హ
రిహరార్పణము జేసి। సుగతి బడయరాదె॥

టీక॥ అతికుటుంబరక్షణాపేక్ష] అతి। అతిశయమైన। కుటుంబ। సంసారముయొక్క। రక్షణ। పోషించడముయొక్క। అపేక్ష। కాంక్ష

చేత। ప్రాల్మాలి] మందబుద్ధులై। కృతుల] తామచెప్పిన ప్రబంధముల
తెలివిలేని
ను। మూఢభూమిపతులకు] మూఢ। వివేకహీనులైన। భూమిపతుల
కు। రాజులకు। ఇచ్చి] ఒసగినవారలై। చచ్చి] మృతినొంది। నిరయము
నరకమునకేగు
నకు] దుర్గతిని। చననేల] పోనేల। ఇష్టదకర్తృపదము అభ్యర్హారము—
ప్రబంధకర్తలు తాము చెప్పిన ప్రబంధములను। హరిహరార్పణా
కులయిబ్బి
ము చేసి] విష్ణుశంభువులకర్పించి। హరిహరసాధారణ్యము చేసినయెడల
❁ నుటు। సుగతి బడయరాదె] మోక్షమును పొందరాదా। అనగా కృత
సైపి వాటిని తమ సంసారము
ృలు ప్రబంధములను కల్పించి। ఆప్రబంధములను సంసారసంర
కుగాపాడుటకేలు
క్షణార్థము తాము మందబుద్ధులై వివేకహీనులైన రాజులకిచ్చి చ
చ్చి నరకానికి పోయెదానికంటే ఆప్రబంధములను హరిహరా
ర్పణము చేసి। మోక్షమును పొందెదిమంచిది అని భావము॥

౨౮ ఉ॥ అంగధృతాబ్జ। నిశ్చలతరాంతను సర్వదు। సర్వమంగళా❁లిం
గితు। భీషణశరకులీనజయోన్నపౌరుషత్రయా❁సం
గతు। భీషణాంబకకల్పశానునిరూపితవైరిసద్మ। యో❁గాం
గయుతాద్భుతిన్। హరిహరాకృతి। మత్కృతి। చేర్తుజేసెదన్॥

టీక॥ అంగధృతాబ్జ] అంగ। కరతలము చేత। ధృత। ధరింపబడినట్టివం
నిశ్చలతరాంతను సర్వదు]
టి। అబ్జ। శంఖము గలిగినట్టివంటి। నిశ్చలతర। శాశ్వతమైన
ములై ములై
ట్టివంటివాని। అతను। విస్తారమైన। సర్వదు। సమస్తమైన సంపదలను

సర్వమంగళాలింగితుః]
ఇచ్చెటువంటివాని। సర్వ। సకలమైన మంగళాలింగితు। మంగళ।
మోద కారుణ్యాస్తుటువంటి
శుభములచేత। ఆలింగతు। పొందబడినట్టివంటివాని। భీషణశర
కులీనజయోన్నపౌరుషత్రయాసంగతు] భీషణా। భయంకరమై
శే నకు
న। శరకులీన। రాక్షసశ్రేష్ఠులయొక్క। జయ। గెలుపు। ఉన్నమ
మెరుగైనయట్టి
[illegible] వంటి। పౌరుషత్రయా। శౌర్యము
తోడను। సంగతు। కూడుకొన్నట్టివంటి। భీషణాంబకకల్పశా
ను నిరూపితవైరిసద్మ] భీషణా। భయంకరమైన। అంబకకల్ప
శాను। బాణాగ్నిచే। నిరూపిత। విషయమైన। వైరిసద్మ। శ
అనివిష్ట
త్రుగృహములు గలిగినట్టివంటివాని॥ [illegible] పక్షము॥ అంగధృతా
చేలను
బ్జ] అంగశిరస్సున ఇందు। ధృత। ధరించబడిన। అబ్జ।
చంద్రుడు గలిగినట్టివంటివాని। నిశ్చలతరాంతను సర్వదు] ని
మిక్కిలి స్థిరమైనట్టి
శ్చలతర। ఘటించినబాణను। అతను। మన్మథునియొక్క। స
ర్వదు। సకలాంగములను ఖండించినట్టివంటివాని। సర్వమం
గళాలింగితు] సర్వమంగళా। పార్వతీదేవిచేతను। ఆ
కౌగలించుకొ
లింగితు। ఆశ్లేషింపబడినట్టివంటివాని। భీషణశరకులీన
జయోన్నపౌరుషత్రయాసంగతు] ఈ సమాసమును
కు హరిహరులయందు ఏకార్థము। భీషణాంబకకల్ప
శానునిరూపితవైరిసద్మ] భీషణా। భయంకరమైనట్టివం

టి॥ అంబికేశ్వశాను నేత్రాగ్నిచేత। నిరూపిత దహింపఁబడిన వైరిస (కంటి నిప్పు) (కాల్చ)
ద్మ। శత్రు గృహములు గలిగినట్టివంటి। అనఁగా త్రిపురదాహ
కుఁడనుట। విష్ణుశివ। హరిహరాకృతిన్ సాంగాత్మకమైన స్వరూపము
ను। యోగాంగయుతాకృతిన్। యోగాంగ। విష్ణుశివ్యాంభవు
వెలసినము కలిగినట్టివంటి శరీరము నందలి। ఆదరంబు చేతను। ఆద్యు
తిన్। ఆదరణము చేతన్ మత్కృతి భర్త జేసెదన్। మత్కృతి। నాప్ర
బంధమునకు। భర్తఁ జేసెదన్। పతినిఁగాఁ జేయుచున్నాను। అనఁగా
(యీలాటి) నేతాదృశమైన హరిహరనాథ స్వరూపుఁడైన దేవుని నాప్ర
బంధమునకు అధినాయకునిఁ జేసెదనని భావము॥

వ॥ అని నిశ్చయించి యత్త్రిలోకేశ్వరు మత్కృతి భర్తఁగా
నొనర్చి తన్మదీయ వంశావతారం బభివర్ణించెద॥

టీక॥ అని। నిశ్చయించి। ఆని। ఈ ప్రకారముగా బలికి। నిశ్చయించి
దృఢము చేసి। అత్త్రిలోకేశ్వరు। (మూఁడులోకములను నిర్మించినటువంటి) ఆ భువనత్రయోత్పత్తి విశేష
ఆదేవుని। మత్కృతి భర్తఁగా। నాప్రబంధనాయకునిఁగా
ఒనర్చి। చేసి తిన్। మదీయవంశావతారంబు। మదీయ। నా
సంబంధమైన। వంశావతారంబు। కులోత్పత్తిని। అభివర్ణిం
చెద। సంస్తుతించెదను। చెప్పుచున్నాను॥

౧౯ ఉ॥ ధీరత। రాజవంశజలధిం (బ్ర)భవించె। మహావిరో

ధిసంహారక కటారిసాళ్వ బిరుదాంకుఁడు। పైచనృపాలు
డుద్ధరిత్రీరమణీమనోహరుని। దీప్రయశస్సతికిన్। హారా
ద్రినీహారవసుంధరాధరములయ్యె। సముద్ర విహారశైలముల్॥

టీక॥ ధీరత। ధైర్యముచేతను। మహావిరోధి సంహారక కటారిసాళ్వ
బిరుదాంకుఁడు। మహత్। అధికులైన। విరోధి। శత్రువులను।
సంహార। చంపుతూ వున్నట్టివంటి। కటారిసాళ్వ। ఈ పేరుగ
లిగిన। బిరుదాంకుఁడు। శూరలాంఛనము గలిగినట్టివంటి।
పైచనృపాలుఁడు। పైచరాజు। రాజవంశజలధిన్। రాజవంశ
నృపకులమనేటి। జలధిన్। సముద్రమందు। ప్రభవించె। సంభవిం
చెను। అద్ధరిత్రీరమణీమనోహరుని। ఆపైచరాజుయొక్క
దీప్రయశస్సతికిన్। దీప్ర। ప్రకాశించుతూ వున్నట్టివంటి। య
శస్సతికిన్। కీర్తికాంతకు। హారాద్రినీహారవసుంధరాధరము
లు। కైలాసహిమవత్పర్వతములు। సముద్ర విహారశైలముల్।
సముద్ర। అతిశయమైనటువంటి (వియులయిన) విహారశైలముల్। క్రీడా
పర్వతములు। అయ్యెన్। అయెను। అనఁగా యీపైచరాజు కీర్తి।
భూనభోంతరములందు నిండి। సకల దిక్కుల ప్రకాశించెనని
భావము॥

౨౦ చ॥ అలపైచక్షితిపతికిన్। బలభిత్ప్రతిమాన భోగపర

తంత్రునకున్ కలిగెన్ తిరుమలధరణీశ తలనాథుడు నిర్జర ప్రతాపోజ్జ్వలుడై॥

టీక॥ బలభిత్ప్రతిమాన భాగపరతంత్రునకున్] బలభిత్ దేవేంద్రుని తో ప్రతిమాన సాటియైన భాగ భాగ్యము అనుభవింపుచుండు పరతంత్రునకున్ అసక్తి కలిగినయటువంటి అలఘై చక్రితిపతికిన్] ఆ బైచరాజునకు నిర్జర ప్రతాపోజ్జ్వలుడై] నిర్భర అతిశయమైన ప్రతాప భుజాశౌర్యముచేత ఉజ్జ్వలుడై ప్రకాశించుచున్నటువంటి వాడై తిరుమలధరణీశతలనాథుడు] తిరుమలరాజు కలిగెన్ పుత్రుడై సంభవించెను॥

౩౧ ఉ॥ అంబుజనేత్ర తిమ్మవసుధాధిపరత్నము సూర్యకీర్తి తిప్పాంబికఁ బెండ్లియై గనియె నప్రతిమానగుణాఢ్యు వీరభద్రుం బరిపంథిరాజకులతో యుధి మందరు ఘోర సంగరాడంబర చుంబి భీషణాకట ప్రకట దివ్యపస్త్రైన్య సంకులున్॥

టీక॥ తిమ్మవసుధాధిపరత్నము] శ్రేష్ఠుడగు తిమ్మరాజు అంబుజనేత్రి] పద్మములవంటి నయనములు గలిగినటువంటి తిమ్మవసుధాధిపరత్నము శ్రేష్ఠుడగు సూర్యకీర్తి] ప్రేమాస్పదయైనటువంటి తిప్పాంబికను] తిప్పమ్మ అనే కన్యకను పెండ్లియై] వివాహముచేసుకున్నవాడై అప్రతిమానగుణాఢ్యున్] అప్రతిమాన అసమానములైన సాటిలేనటువంటి గుణాలు శౌర్యా

దులచేత ఆఢ్యున్ శ్రేష్ఠుడైనటువంటివాని పరిపంథిరాజకులతో యుధి మందరున్] పరిపంథిరాజ శత్రునరపతుల యొక్క కులముల వంశము నేటి తో యుధి సమరము నకు మందరు మంథాన పర్వతము వంటివాని ఘోరసంగరాడంబరచుంబి భీషణాకట ప్రకట దివ్యపస్త్రైన్య సంకులున్] ఘోర భయంకరమైన సంగర యుద్ధము దరి ఆడంబర సన్నాహమును చుంబి అవలంబి స్పృశించుటయువంటి భీషణ దారుణమైనటువంటి కటాటంబ స్థలముచేతను ప్రకట అత్యుత్కటములైనటువంటి దివ్య పసుగల యొక్క సైన్య బలము యొక్క సంకులున్ సంకీర్ణము గలిగినటువంటి వీరభద్రున్] వీరభద్రుడనే రాజును కనియెన్] కాంచెను॥ అనగా ఆతిరుమలరాయడు తిప్పాంబికను వివాహము చేసుకొని అందువలన శూరుడైన వీరభద్రుడనే కుమారుని కనెనని తాత్పర్యము॥

౩౨ సీ॥ అతడు తుంకుట్ల శ్రీపతిరాజవరపుత్రి శృంగారము లయొక్క లింగమక్క పరిణయంబై లింగనరనాయకవతం సు ప్రాభవనిస్తంద్రు పర్వతేంద్రు గనియె కుమారలింగ క్షోణిపాలుండు నయవనస్థితవతాననాసలుండు పారులచెక్కంద్రు పెరిబుచ్చె నమ్మహాధవుని తమ్ముడు

పర్వతప్రభుండు॥

33 తే॥ వైరికాంతారదవవారివాహ మూర్తి ప్రోలెపల్లె తిమ్మ
వసుమతీపాలపుత్త్రి పుణ్యచారిత్ర వికసితాంభోజ
నేత్ర నన్నమాంబికఁ బరిణయంబయ్యె ముదమున॥

టీక॥ ఆతఁడు] వీరభద్రరాజు, తుంగుట్ల శ్రీపతిరాజు (వరపుత్త్రి) తుంగుట్ల, తుంగుట్లకులశ్రేష్ఠుఁడైన, శ్రీపతిరాజు, శ్రీపతిరాజుకు, వరపుత్త్రి, (చక్రవర్తికుమార్తె) సుతారత్నమైనది యనుట. శృంగారములు యుక్త] విలాసములకు (పుట్టినిల్లు) నివాసమైనది యనుట. లింగముక్త] (యూపేరుగల) లింగముక్త అనేకనవ్యకను, పరిణయంబయ్యె] పెండ్లాడెను. లింగనరనాయకవతంసు] లింగరాజునకు, ప్రాభవనిస్తంద్రు] ప్రాభవ, ప్రభుత్వముచేత, నిస్తంద్రు, జాగరూకుఁడైనది యనుట. పర్వతేంద్రు] (యూపేరుగల) పర్వతరాజును. సుస్నాత్మ] కనియెను. కరియుద్ధరిపుకాంచె నసు] యవనసైంధవకాంతనానా సలుండు] యవన, తురకల తెలుక్క, సైంధవ, (గుఱ్ఱ) అశ్వముల నేటి, కానన, (దవిక) అరణ్యమునకు, అనలుండు, అగ్నిహోత్రుఁడై నది యనుట. కుమారలింగక్షోణీపాలుండు] కుమారలింగ (యూపేరుగల) రాజు బిరుదుగలిగినది యనుట. అర్ధాంతరము, కుమార కుమారస్వామితో తుల్యుఁడైన, లింగక్షోణీపాలుండు లింగ (రాజు) నృపాలుఁడు, ప్రారుల] వైరుద్ధములందు, పెక్కంత్రు

రిబుచ్చె, పెక్కండ్రు అనేకశత్రువులను, పారిబుచ్చె] సంహరించెనని, అమ్మహీధవుని] ఆలింగభూపాలునికి, తమ్ముఁడు] సహోదరుఁడై నది యనుట. వైరికాంతారదవవారివాహమూర్తి] వైరి, శత్రువులనేటి, కాంతార (అడవికి-దవ-కార్చిచ్చునకు) వారివాహమూర్తి, మేఘస్వరూపుఁడైనది యనుట. పర్వతప్రభుండు] పర్వతరాజు, ప్రోలెపల్లె తిమ్మవసుమతీపాలపుత్రి] ప్రోలెపల్లె, ప్రోలెపల్లెవంశము (యూపేరుగల వంశము) నందు పుట్టిన, తిమ్మవసుమతీపాల, తిమ్మరాజుకు, పుత్రి, (కూతురైన) ఆత్మజ యైనది యనుట. పుణ్యచారిత్ర] పుణ్య, పవిత్రమైన, చారిత్ర, నడవడిగల, సుచరిత్రము కలిగినది యనుట. వికసితాంభోజనేత్ర, వికసిత, పుష్పించినది యనుట. అంభోజ, తామరరేకులవంటి, నేత్ర, కన్నులు గల్గినది యనుట. అన్నమాంబిక] అన్నమాంబిక అనేకన్యకను, ముదమున] సంతోషముచేతను, పరిణయంబయ్యె] వివాహము చేసుకొనెను॥

34 క॥ ఘనుఁ డావేంకటజనవల్లభుఁ డినుతపరాక్రమనిరంగవిభుఁ
డైర్యకళాకనకాద్రినిశేషాద్రిని గని యెనిహమున్ సౌఖ్య
ఘుటనాంచితికిన్॥

టీక॥ వేంకటజనవల్లభుఁడు] వేంకటరాజు అనేపేరు గలిగినది యనుట. ఘనుఁడు] నన్ను, వినుతపరాక్రమునిని] వినుత, (పొగడ) స్తోత్రము చేయఁబడినది యనుట. పరాక్రమముని, విక్రమము గలిగినది యనుట. రంగవిభుఁడు] (యూపేరుగల) రంగరాజును,

ధైర్యకళాకనకాద్రిని] ధైర్యకళా। ధృతి సంపదచేత। కనకాద్రిని। మేరుపర్వతమువలెనే వుండేటష్టువంటి। శేషాద్రిని] శేషాద్రి అనే రాజును న్ని। ఇహపరముష్మసాఖ్యఘటనాయతికిన్] ఇహ పరము ష్మసాఖ్య లోకపరలోకములయొక్క। సాఖ్య। సుగతిరూపమైనపదవియొక్క। ఘటనాయతికిన్। సంఘటనము కూరకు। కని యొనర్। మమ్మున యీవము గూరిని కాంచెను॥

౩౫ క॥ అపహాయసరసకవితా। రసికుఁడు। వేంకటధరావరప్రభుఁడు। గుణాప్రసవప్రకాండమదవద్భసలాయితవిద్వదఖిల బంధుత్రజుఁడున్॥

టీక॥ అపహాయసరసకవితారసికుఁడు] అపహాయ। విషహాయమైనష్టువంటి। సరస। శృంగారాదులతోకూడుకొన్నష్టువంటి। కవితా కావ్యకల్పనయందు। రసికుఁడు। రసజ్ఞుడైనష్టువంటివాఁడను। గుణప్రసవప్రకాండమదవద్భసలాయితవిద్వదఖిలబంధత్రజుఁడున్] గుణా। సత్వాదిగుణములనేటి। ప్రసవ। ప్రకాండ। పుష్పస్తోమముల కు। మదవత్। మదించినష్టువంటి। భసలాయిత। తుమ్మెదలవలె ఆచరించుచుండేటట్టువంటి। విద్వత్। పండితులయొక్క। అఖిల। సమస్తమైనష్టువంటి। బంధు। బాంధవులయొక్క। వ్రజుఁడున్। సమూహముగలవాఁడును। వేంకటధరావరప్రభుఁడు] వేంకటరాజు అనేపేరుగలవాఁడును॥ షష్ఠ్యంతాలు॥

౩౬ క॥ భువనమయస్వాకృతికిం బవిపాణిప్రముఖలోకపాలకమకుటీదివసమణికిరణవికసితసవకరణా చరణాజలజాతమునకున్॥

టీక॥ భువనమయస్వాకృతికిన్] విష్ణుపక్షము। భువనమయ। లోకరూపమైనష్టువంటి। స్వాకృతికిన్। స్వ। స్వకీయమైనష్టువంటి। ఆకృతికిన్। శరీరము కలిగినష్టువంటిన్ని। ఉదకస్వరూపమైనశరీరము గలవాఁడనిన్ని। పవిపాణిప్రముఖలోకపాలకమకుటీదివసమణికిరణవికసితసవకరణాచరణాజలజాతమునకున్] పవిపాణి। వజ్రహస్తుఁడైన దేవేంద్రుఁడు। ప్రముఖ। మొదలైన। లోకపాలక। దిక్పాలకులయొక్క। మకుటీ। కిరీటముల నేటి। దివసమణి। సూర్యునియొక్క। కిరణ। ప్రభలచేతను। వికసిత। ఉల్లసింపపడినష్టువంటిన్ని। సవకరణా। యజ్ఞక్రియలను। ఆచరణా। ఆచరించేటష్టువంటి। చరణాజలజాతమునకున్। పాదపద్మములు గలవానికిన్ని ఉభయము నకు స్పైకార్థము॥

౩౭ క॥ పౌలస్త్యవరదునకు। నారావ్యలోకచక్రతాపహారణాత్రీడాగ్నాలీలదాసున్యనకు నంగ్రహాబాలుం శకహ్లాదియము నిజమోపాసున్యనకున్॥

టీక॥ పౌలస్త్యవరదునకు] పౌలస్త్య। విభీషణునికి। వరదు। అభిమతమైనవరములను యిచ్చునష్టువంటిన్ని। అనగా కోరిన యిచ్చేవాఁడనుట। ఆరావ్యలోకచక్రతాపహరణాత్రీడాన్

శిలదాసున్ననకున్] ఆర్యా, పెద్దలయొక్క, ఆలోక, నేత్రములనే, చకో
ర జీవంజీవపక్షులయొక్క, తాప, సంతాపముయొక్క, హారణాత్రీ
డా, సంహారవిహారముచేతను, గ్లౌశిలదాసున్ననకు, గ్లౌశిలత్,
చంద్రుని వలెనే ఆచరిస్తూ ఉండేటువంటి, ఆ సున్ననకున్, ము
ఖము గలవానికి, అంపేబోలుంరశ హృదయమ్మున జనసోపా
సున్ననకున్] అంబేబోలుంరశ, పాపసంహారకమైన, హృదయ,
మూనసము గలిగిన, ముని జన, సనకాదులచేత, మునులనగా
మననశీల్యులనుట, ఉపాసున్ననక్షున్, ఉపాసనచేయుటకు తగినవా
నికిసేవజేయుదగినవాడనుట, అభీష్టము, పాలస్తవరదునకు] పా
లస్తు, రావణాసురునికి, వరదునకు, వరము ఇచ్చినవానికి, అ
రాన్న లోకచకోరతాపహారణాత్రీడా గ్లౌశిలదాసున్ననకు,
ఆర్యా, పార్వతియొక్క, ఆలోక, నేత్రములనేటి, చకోరజీ
వంజీవములయొక్క, తాప, సంతాపముయొక్క, హారణా, హెూంట్ల
గాంట్లు యొక్క, క్రీడా క్రియయందు, గ్లౌశిలత్, చంద్రుని
వలెనే ఆచరిస్తూ ఉండేటువంటి, ఆ సున్ననకున్, ముఖము గ
లవానికి, అంబేబోలుంరశ అనే సమాసము, ఉభయతము
నకు విశేషణకము॥

35 క॥ వినతానందనగతికిన్, ఘననరకత్రాసకరణాకరవాల
ఘుజాంభినవాద్భుతసురతతికిన్, జనితప్రహ్లాదవినుత
జటిసంతతికిన్॥

టీక॥ విష్ణువు వినతానందనగతికిన్, గరుత్మంతుని యందు, గతికిన్, గమనము
గలిగినట్టి వంటివానికి, ఘననరక- త్రాసకరణాకరవాలఘుజాభి
నవాద్భుతసురతతికిన్] ఘన, అధికమానట్టి, గానున, నరకం-
ముననకు, అనగా నరకాసురునకు, త్రాస, భయమును, కర
ణా, చేస్తూ, ఉన్నట్టువంటి, కరవాల, ఖడ్గము గలిగినట్టువంటి,
భుజ, బాహువుల చేత, అభినవ, నూతనముగాను,
అద్భుత, ఆదరింపబడిన, సురతతికిన్, దేవతా సమూహము
గలిగినట్టువంటిన్ని, జనితప్రహ్లాదవినుతజటిసంతతికిన్] జ
నిత, పుట్టింపబడినట్టువంటి, ప్రహ్లాద, ప్రహ్లాదుడున్ను, వినుత,
స్తోత్రము చేసినట్టువంటి, జటిసంతతికిన్, మునిస
మూహము గలవానికి, వినతానందనగతికిన్]
వినత, పక్షులయొక్క, ఆనందన, సంతోషము నకు, గతికిన్,
మార్గమైనట్టువంటిన్ని, ఘననరకత్రాసకరణాకరవాలఘుజా
భినవాద్భుతసురతతికిన్] ఘన, అధికమైనట్టుగాను, న
ర, బ్రహ్మాదుల యొక్క, శిరసునకు, త్రాసకరణా, భయమును
తొలగింపజేసే, కరవాల, ఖడ్గము గలిగిన, భుజా, బాహువులు
చేతను, అభినవ, నూతనముగాను, అద్భుత, ఆదరణా
చేయబడిన, సురతతికిన్, దేవతాసమూహము గలిగినట్టువం
టిన్ని, జనితప్రహ్లాదవినుతజటిసంతతికిన్] జనిత, ఉత్పాదిం
పబడినట్టువంటి, ప్రహ్లాద, ఆనందము గలిగినట్టువంటివారలై

వినుత। శైలూత్రముచేహ్నాఫ్నవృక్షమువంటి। జటిసంతతికిన్। నా
రదాదియోగీశ్వరులు గలవానికి॥ అని విశేషణము॥

౩౯ క॥ బహుభువనవిహారునకున్। సహజబ్రహ్మాండభాండజటి
లఫలాళీ। వహనమహనీయవిగ్రహ। మహితోదుంబరగత
శ్రమశ్రీకునకున్॥

టీక॥ బహుభువనవిహారునకున్] బహు। అధికమైన। భువన। లోకములందు। విహారునకున్। సంచరిస్తూవుండేటువంటి। అర్థాంతరము। బహు। అధికములయిన। భువన। లోకములందు। విహార। సంచరిస్తూవుండేటువంటి। అనగా త్రిభువనవ్యాపకుడు అని అర్థము। సహజబ్రహ్మాండభాండజటిలఫలాళీవహనమహనీయవిగ్రహమహితోదుంబరగతశ్రమశ్రీకునకున్] సహజ। స్వభావముతోనైనట్టువంటి। బ్రహ్మాండభాండ। కముల భవాండకటాహములనేటి। జటిల। పెనుచుకున్నట్టువంటి। అర్థాంతరము। అన్యోన్యమేళనముతోనైనట్టువంటి। ఫలాళీ। పండ్లసమూహము యొక్క। వహనేయ। సర్వోత్కృష్టమైనట్టువంటి। విగ్రహ। దేహమునేటి। మహిత। విస్తారమైనట్టువంటి। ఉదుంబర। మేడివృక్షముచేత। గత। పొందాయినట్టువంటి। శ్రమశ్రీకునకున్। ప్రయాససంపద గలవానికి। ఉభయమునకు ఏకార్థము॥ అనగా అనేకబ్రహ్మాండములను అనాయాసముగా తమదేహములందు సహజమైనఫలసమూహములను మేడి

వృక్షము ధరించినట్టు వలెను ధరించినారు అని అర్థము॥

౪౦ క॥ తరణిశశిలోచనునకున్। పరమాణువిలోకియోగ
మార్గఖురాళీ। పరివిహృతిసనాథునకున్। హరిహరనా
థునకు సద్గుహసాధునకున్॥

టీక॥ తరణిశశిలోచనునకున్] తరణిశశి। సూర్యచంద్రులే। లోచనునకున్। నేత్రములుగా గలిగినట్టువంటి। పరమాణువిలోకియోగమార్గఖురాళీపరివిహృతిసనాథునకున్] పరమాణు। పరమాత్మను। విలోకి। అవలోకిస్తూవుండేటి యోగీశ్వరుల యొక్క। యోగమార్గఖురాళీ। యోగమార్గ। యమనియమాదియోగముల దారియనేటి। ఖురాళీ। గరిడీయందు। పరివిహృతి। విహారముతోను। సనాథునకున్। కూడుకున్నవానికి। సద్గుహసాధునకున్] సత్। సత్పురుషుల యొక్క। గుహ। దహరాకాశమునకు। సాధునకున్। విభుడైనట్టువంటి। హరిహరనాథునకు] విష్ణుశివస్వరూపుడైనట్టువంటి స్వామికి॥ ఉభయమునకు ఏకార్థము॥ ఈ షష్ఠ్యంతపద్యములలో చెప్పిన విశేషణపదములకన్నిటికిన్ని హరిహరనాథపదము విశేష్యము॥

వ॥ సద్భక్తిసమర్పితంబుగా నా యొనర్పంబూనిన పంచ
తంత్రంబునకు కథాప్రారంభం బెట్టిదనిన॥

టీక॥ సద్భక్తిసమర్పితంబుగా] పూజ్యానురాగపూర్వకసమర్పణా

ముతో గూడుకున్నట్లుగా నే, నామొనర్పం బూనిన] నేను చేయనా
రంభించినట్టి, పంచతంత్రంబునకు] పంచతంత్రమనే ప్రబంధము
నకు, కథాప్రారంభం బెట్టిదనిన] పూర్వవృత్తాంతక్రమము ఎట్టి
వంటిదనిన॥ షష్ఠ్యంతాలకు యీ వచనముతో గూడా అన్వయ
క్రమము॥

పురవర్ణనము॥

౪౧ సీ॥ వనజగర్భకటాహ వర్ధిష్ణు వరణంబు బలిబహూకృతపు
ణ్యసలిలఖేయము, మరుణాంశుకలశభాసురరత్నసౌధంబు
కుధరభిద్గృహచుంబి గోపురంబు, ధనదధామ శ్రీద సచ్ఛా
త్ర నిష్కుటకంబు బ్రహ్మనిష్ఠద్విజప్రాంజులంబు, ప్రబలభా
ర్గవశౌర్యబంధుర క్షత్త్రంబు పౌలస్త్యనిభవణిగ్గర్భసురం
బు॥

౪౨ తే॥ పద్మనాయక శుభవిభాభత స్వర్ణముంగ, విద్యదావాస
మంజులీవిహారమాన, భూరిసంతాపతిమిరంబు పోగడ
నెగడు ప్రాకారగరిమంబు పాటలీపురవరంబు॥

టీక॥ వనజగర్భకటాహ వర్ధిష్ణువరణంబు] వనజగర్భకటాహ, బ్రహ్మాం
డభాండపర్యంతము వృద్ధి, వర్ధిష్ణు, వర్ధనశీలమైనట్టువంటి, వరణం
బు, ప్రాకారము గలిగినట్టువంటిది, బలిబహూకృతపుణ్యసలిల
ఖేయము] బలి, వైరోచనుడిచేత, బలిచక్రవర్తిచేతను, బహూ
కృత, బహుమానింపబడినట్టువంటి, పుణ్య, పవిత్రమైన, సలిల,

ఉదకము గలిగినట్టువంటి, ఖేయము, అగడ్త గలిగినట్టువంటిది, అ
రుణాంశుకలశభాసురరత్నసౌధంబు] అరుణాంశు, సూర్యు
డనేటి, కలశ, బంగారుశిఖరముచేత, భాసుర, ప్రకాశిస్తూవు
న్నట్టువంటి, రత్నసౌధంబు, మణిమయములైన రాజగృహము
లు గలిగినట్టువంటిది, కుధరభిద్గృహచుంబిగోపురంబు, కుధ
రభిత్, దేవేంద్రుని యొక్క, గృహ, వైజయంతమనే మందిరమును,
చుంబి, స్పృశించేటి, గోపురంబు, పురద్వారము గలిగినట్టువం
టిది, ధనదధామ శ్రీద సచ్ఛాత్ర నిష్కుటకంబు] ధనద, కుబేరుని
యొక్క, ఆశ్రీద, చైత్రరథమనే పేరుగల వృద్యానవనమువంటి సచ్ఛా
త్ర, గలిగిన, నిష్కుటకంబు, గృహారామములు
గలిగినట్టువంటిది, బ్రహ్మనిష్ఠద్విజప్రాంజులంబు] బ్రహ్మనిష్ఠ
వేదోక్తకర్మనిష్ఠ కలిగినట్టువంటి, ద్విజ, బ్రాహ్మణులచేత,
ప్రాంజులంబు, ఒప్పుచూవుండేటువంటిది, ప్రబలభార్గ
వశౌర్యబంధుర క్షత్త్రంబు] ప్రబల, ప్రసిద్ధుడైన, భార్గవ, పర
శురాముని యొక్క, శౌర్య, పరాక్రమము వంటి పరాక్రమ
ముచేతను, బంధుర, సుందరులైన, క్షత్త్రంబు, క్షత్త్రియులు గలి
గినట్టువంటిది, పౌలస్త్యనిభవణిగ్గర్భసురంబు] పౌలస్త్య,
కుబేరునితోడను, నిభ, సమానులైన, వణిక్, వైశ్యులచేతను,
భాసురంబు, ప్రకాశిస్తూవుండేటువంటిది॥

టీక॥ పద్మనాయకశుభవిభాభత్సన్నమాన విద్వదావాసమండలీ
విహారవారణా ఘోరిసంతాపతిమిరంబు] పద్మనాయక। పద్మసం
ఖనిధనాధిపతులనేటి మూర్ఖనివెుక్కా శుభ। బంగారము
వెుక్క। విభా। తేజస్సువంటి తేజస్సు చేతను। భత్సన్నమాన।
పొగాట్టబడినవంటి। విద్వత్। విద్వాంసులవెుక్క। ఆవా
సమండలీ। నివాసప్రదేశములయుండు। విహారవారణా। సంచ
రించుతూ వుండేటవంటి। ఘోరి। అధికమైన। సంతాప।
మనస్తాపమనే। తిమిరంబు। చీకటిగలిగినవంటిది। పూర్ణగ
రిమంబు] పూర్ణ। సంపూర్ణమైన। అధికమైన [illegible] గరిమం
బు। గురుత్వము గలిగినవంటి। పాటలీపురవరంబు] పాట
లీపురమన్నే గొప్ప పట్టణము। పొగడు] సకలజనులు స్తోత్రము చేయఁగా।
నెగడు। ప్రబలును। అనగా। బ్రహ్మాండకటాహపర్యంతము
మిక్కిలి ప్రసిద్ధమై మహోన్నతమైన ప్రాకారము కలిగినది అనిన్ని రసాతలము
ను వ్యాపించి అగాధమైనవంటి జలములు గలిగిన అగడ్తక
లిగినదనిన్ని। సూర్యమండలమును అతిక్రమించిన రాజగృహ
ములు గలిగినదనిన్ని। స్వర్గానికంటె వున్నతమైనపురద్వారము గ
లిగినదనిన్ని। వేదోచ్చారణంతులైన బ్రాహ్మణులు కలిగినద
నిన్ని। శత్రుసంహారకులైనరాజులు కలిగినదనిన్ని। అగణితధన
సంపన్నులైనవైశ్యులు కలిగినదనిన్ని। ధనికులవల్లను దారిద్ర్యసం
తాపరహితులైనవిద్వాంసులు కలిగినదనిన్ని। సంపూర్ణగారవ

ముగలిగినదనిన్ని। ఏతాదృశమైనయీ పాటలీపురమునెగడున
నిభావము॥

౪౩ సీ॥ హాలాహలంబిది గాదె యభ్యమిత్రయుజీవానిలగ్రా
హివప్రాహిపతికి। పదముదంబిది గాదె పరుషారివారిజా
స్తోమకృతానలశుండాలపతికి। చిరతమంబిది గాదె
పరరాజసంరోధివరణామండలచక్రవాళమునకు
క్రొమ్మెరుంగిదిగాదె కుటిలశాత్రవతనుక్షతజయు
క్తప్రాకారచక్రవలయమునకు॥

౪౪ తే॥ క్షౌద్రమిదిగాదె ప్రతిపక్షజాతిచెఱని। క్రొమ్మకొలల
గనుపట్టుకోటదవ్విక నగజనలోచనోత్సవంబా
చరించి। పరిఘవిల్లుపైగడ్త నప్పురియగడ్త॥

టీక॥ హాలాహలంబిదిగాదె] అభ్యమిత్రయు జీవానిలగ్రాహి
వప్రాహిపతికి] అభ్యమిత్రుయు। ఎదిరించివచ్చిన పగవాండ్లైన శత్రుసంఘం
ధమైన। జీవానిల। ప్రాణవాయువులను। గ్రాహి। హరి
స్తూవుండె। వప్ర। కోట అ ప్రాకారమనేటి। అహిపతికి। సర్పరాజుకు।
హాలాహలంబు] విషము। ఇది] ఈ అగడ్త। కాదె] కాదా। విషమే
అవునని అర్థము। పరుషారివారిజాలస్తోమకృతానలశుం
డాలపతికి] పరుష। కఠినులైన। అరి। శత్రువులనేటి। వారిజ।
పద్మములను। స్తోమకృత్। నాశనము చేసేటవంటి
ఔషధములు, లాభ జేయకుండిన నోరు తమ [illegible] బలవ [illegible] చూపకుండగా
నతి, లజ్జించి] సిగ్గుపడి, ఒకడు] ఒకసర్పచికిత్సకుడు, పరచె] పారి
పోయెను॥

౧౭ క॥ అప్పట విషచికిత్సకుల్ లాప్పని వదనములతోండె నొండె
వ్వరికిన్ జెప్పక వచ్చిన చాప్పుల దప్పకపోవుటయున
లసుదతి తలిదండ్రుల్॥

విషవైద్యులు
టీక॥ అప్పట] ఆప్రకారముగా నతి, విషచికిత్సకులు] జాంగలికులు,
అనగా విషవైద్యులు ఒప్పని వదనములతోండె] మొగములు
చిన్నబోయినది ఒండె వ్వరికిన్] మరియెవ్వరికిన్ని, చెప్పక] ఎవ్వరితోను
వచింపక, వచ్చిన చెప్పుల] తామే తెంచినత్రోవలనే, తప్పకపో
వుటయు] చక్కగా పోగా నతి, అలసుదతి తలిదండ్రుల్] ఆవా
రాంగన జననీజనకులు॥

౧౮ కాంచిన పుత్రిని తత్తుకెని క్రమ్మరబూరయి శివానివాసము
డుండి నమస్కరించి యడలూరగ నిట్లని విన్నవించి రో పం
చముఖ ప్రియంపడు చుప్రాణము వచ్చినమంటపంబు
గట్టించెద మన్నదిన్న బురదింపగ వేరుగ దమ్మవేలుపుల్॥

కాంచినపుత్రి నీ]
టీక॥ కాంచిన తామ. కన్న ఖంటి, పుత్రిని, బిడ్డనతి, ఎత్తుకెను] చే
తులలోనికి తీసుకొని, క్రమ్మరబూరయి] తిరుగా చని, శివా
నివాసమండు] [illegible] శివా, పార్వతీదేవి యొక్క నివాసము,

డు, దేవాలయము ముందు ఉంచి] నిలిపి, నమస్కరించి] దండము పెట్టి,
అడలూరగా, అడలు] దుఃఖము పూరగ] విస్తరించగా, ఇట్లు విన్న
వించిరి] ఈప్రకారముగా ప్రార్థన చేసిరి, అనగా, విజ్ఞాపన
చేసుకొనిరి, ఓ పంచవదన ప్రియా] పంచవదను సాంబశివుని
కి ప్రియా, భార్యఅయిన ఇష్టురాలైన పార్వతీ, ఈపడుచు ప్రాణము
[illegible], ఈపడుచు, ఈకన్నకయొక్క ప్రాణము వచ్చిన, అసువు
లు వచ్చిన] పోతేంపేనా
[illegible], అనగా, పుణ్యస్త్రీ బ్రతికినట్లాయెనా ప్రవర్జిత మరణమైనట్లాయెనా, మం
టపంబు గట్టించెదము, మంటపంబు] తిరునాళ్ల మంటపము,
కట్టించెదము] నిర్మించెదము, నిన్ను బురదింపగవేరుగ దమ్మ వేలు
పులు, వేలుపులు] ఇతరదేవతలు, నిన్ను బురదింపగవేరు గదమ్మ]
నీతో సమానముగా నేరరు కాదా తల్లీ అనగా, ఆ వారాం
గన తల్లిదండ్రులు పుత్రికా వాత్సల్యము చేతను ఆ వారాం
గనను చేతులమీద కెత్తుకొని తిరిగి శైలయి పార్వతీదేవాల
యము ముందుంచి ఆ పార్వతీదేవికి నమస్కారము చేశి దుఃఖితు
లైవిజ్ఞాపనము చేసిరి యేమంటే ఓ పార్వతీ ఈకన్నకను బ్ర
తికించు ఈ చిన్నది బ్రతికినట్లాయెనా నీకు మంటపము గట్టిం
చెదమని మరిన్ని నీతోను యే దేవతలు సమానము కారని విజ్ఞా
పన చేసిరని తాత్పర్యము॥

౧౩౦ శ్లో॥ తరువృగదమ్మ మామనివి తావకపాదయుగంబు దేవతా తరు
వృగదమ్మ యీపడుచు దక్కకపోయిన కన్నమాకేమనుత్తరు
వృగదమ్మ నీవుండువృదానికి నిట్టియవస్థ వచ్చుటచ్చెరువు
గదమ్మ మమ్ముదరిజేరుపుమమ్మ త్రిలోకమాతృకా॥

టీక॥ మామనవి] మా విజ్ఞాపనము, తరువృగదమ్మ] త్వరతో కాది
నదిగాదా తల్లీ, తావకపాదయుగంబు] తావక, నీసంబంధ
మైన, పాదయుగంబు] చరణద్వంద్వము, దేవతాతరువృగద
మ్మ] కల్పవృక్షము కాదా తల్లీ, ఈపడుచు] ఈకన్నక, దక్కకపో
యిన] బ్రతుకకపోయినట్లాయెనా, కన్నమాకు] ఈపడుచును కని
నమాకు, ఉత్తరువృగదమ్మ] బ్రతుకుటవేదు గదా తల్లీ, నీవురువృ
దానికి] నీవుండు జాంచ్చినదానికి, ఇట్టియవస్థ] ఈ సర్వదప్ట
మాపమైన కష్టము, [illegible] వచ్చుట] రావడము,
అచ్చెరువుగదమ్మ] ఆశ్చర్యము గదా తల్లీ, మమ్ముదరిజేరుపుమ
మ్మ] ఇట్లాదీనులమైనిపాదములనమ్మినమమ్మును, దరిజేరు
పుమమ్మ] కడతేర్చుము తల్లీ, త్రిలోకమాతృకా] మూండులోక
ములకు తల్లిమైనట్టి పార్వతీ, అనగా ఆ చిన్నదాని తల్లిదం
డ్రులు మనివిచేసుకొనవడము యేమంటే ఓ త్రిలోకమాతృకవైన
ఓ పార్వతీదేవి మా విజ్ఞాపనము త్వరతో కావినది అనగా

ప్రాణసంరక్షణార్థమై అని నీపాదములే కల్పవృక్షములుగా సర్వకా
మ్యార్థములను ఱుంచుచ్చేటివని నమ్మియుంచినది బ్రతుకకపోయినట్లుఁ
రెనా ప్రేమము జీవించవము అని నన్నీశరణాలు బొందినయూపదను
చుకుసర్వదష్టమైనయూ అవస్థవచ్చుట చిత్రము నగాయూఅ
వస్థారారాదనిన్నీము వ్యుకదతేర్చుటకు నిన్నువిన్నాము అ
నితాత్పర్యము॥

౧౩౧ శే॥ అనితను వేడివాడి నెగులంతకవారకవేడుచ్చవారలన్॥
గని గిరిజాతజాతసుము అల్తవము నంగదకంటి జూట్కి
జూచినసప్పుడెమి జెప్పవెలచేడింరు నిర్వషంరతాచు నిద్ర
వేంల్చనినవిధంబు నందెలిసికొతుకసంపదదేవ్వైనాప్తులన్॥

టీక॥ అని] ఈప్రకారముగాం బల్కి| తను వేడి] తన్నుప్రార్థించి| వాడి
నెగు [illegible]| వాడి| తీక్ష్ణమైనట్టి వంటి| నెగులాంతక| నెగులు|
నొందుఃఖరూపమైనవిచారము| అంతక] శాంతిబొందక|
వారక] అవిచ్ఛిన్నముగాను| ఏడ్చు] దుఃఖించుతూవుండే| వా
రలం గని] వారాంగన తల్లిదండ్రులను జూచి| గిరిజాత] పా
ర్వతీదేవి| జాతసుము ఇత్వము నన్| జాత| పుట్టినట్టి వంటి
సుము ఇత్వము నన్| ప్రసన్నత్వము తోడను| కదకంటి చూడ్కిన్|
కటాక్షవీక్షణాములచేత| చూచినసప్పుడు [illegible]

పుడు ఆపార్వతీదేవి కటాక్షించినసమయమందు| ఏమి జెప్ప] ఏమని
పలకవలశినది| వెలచేడింరు] ఆవారాంగన| నిర్విషంరతాచు] స
ర్వవిషముపోయినట్టి వంటి దాకుంచుస్న| నిద్రవేంల్చనినవిధంబు
నన్] సుప్తివదివిచేచినదానివలెనే| తెలిసి] తన్నక్షత నవారలను తె
లిసి| కొతుకసంపద] సంతోషసంపత్తిచేత| ఆప్తులన్] మిత్రజను
లను| తేల్చె] ఉపొంగచేసెను| అనగా| ఈపార్వతీదేవి తన్నుప్రా
ర్థించిన ఆవారాంగనతల్లిదండ్రులదుఃఖము నివారణామయ్యే
టట్లుగాం ప్రసాదదృష్టిచేత కటాక్షించినమాత్రముచేతనే
ఆవారాంగనసర్వవిషముపోయినట్టి వంటిదై నిద్రవేంల్చని
నట్లుగాలేచిబ్రతికినదై తన ఆప్తజనములను సంతోషపెట్టె
ను| అనగా ఆపార్వతీదేవి మహత్వము ఏమిచెప్పవలెననితా
త్పర్యము॥

౧౩౨ దేవీవరముహిమపునర్జీవితయగుపుత్రిగాఁనుచుగృహంమున
కానందావేశలీలజనిరాగ్జీవేక్షణాకిడినమెప్పుకృజెల్లించుటకున్॥

టీక॥ దేవీవరముహి పున] పునర్జీవితయగుపుత్రికను| దేవీవరమహిమ|
పార్వతీదేవి అనుగ్రహంవూం పర్రత్వముచేత| పునర్జీవితయగు] తిరిగి
బ్రతికినట్టి వంటి| పుత్రి| తమబిడ్డను] కొనుచుక్షి] వెంట తీసుకొని| గృహ
మున కున్] తమయింటికి| ఆనందావేశలీల] [illegible]| ఆనం [illegible]| సం
షమయొక్క| ఆవేశ| పుట్టుటయొక్క
తోషా [illegible] విలాసముచేత| చని] గృహమున

కుశలయై, రాజీవేక్షణాకినీనమెప్పుకన్నచెల్లించుటకున్, రాజీవేక్షణామున్ లేఖనేయువంటి

నములములవంటికన్నులుగలతనుపడుచుమెరకు ఇదినె] ప్రార్థించిన

మెప్పుకన్న] ప్రార్థనచెల్లించుటకున్] ఒప్పించుటకు॥

౧౩౩ తే॥ అల్లనర్తకదంపతులతులమతులపవనభుగ్భుగ్గృహగృహ

ప్రాంతమునకునవనిజంబులుదెప్పించిరందులోనస్థూలతర

కీలములనెక్కదూలమువురు॥

టీక॥ అల్లనర్తకదంపతులు] ఆనాంగనతవిదంధ్రులు, అతులమతుల] అ

తుల, సాటిలేని మతుల, బుద్ధులచేతను, పవనభుగ్భుగ్గృ

హగృహప్రాంతమునకున్] పవనభుగ్భుక్షాసాంబశివునికి, గృహం, భా

ర్యయైనపార్వతియొక్క, గృహం, ప్రాంతమునకున్, కోవెల సమీపము

నకు, అవనిజంబులు] వృక్షములను, తెప్పించిరి] రప్పించిరి, అందు

లోన] ఆతెప్పించినవృక్షములందు, స్థూలతరము గు] మిక్కిలిలావుగ

లిగినట్టి కీలములు గు] మేకుగలిగినట్టి, ఒక్కదూలము, ఆవెంబడిన

ఏకదారువుపైపును, అనగా, ఆనాంగనతల్లిదండ్రులు, పార్వ

తీదేవిదేవాలయసమీపానకు అడవినుంచికొన్నిదూలములుతెప్పిం

చిరి, ఆదూలాలువడ్లవాండ్లచేతచక్కచేయించేటప్పుడు కంపాల

తోనొకదూలముకోసేటప్పుడుతెగుటకురకైనయొకమేకువుంచ

బడినయొకదూలము ఆగుపడుతూ వుండెననితాత్పర్యము॥

౧౩౪ ఉ॥ ఆనగరోపకంఠవనికావనజాతలతాచరన్మహోవానర

యూథముద్దవిధివచ్చియొకానొకనాడువానరచ్చాపన

టనంబానర్పరభసంబుననంటుకొన్రొత్తిరంతనాహీనవలాఘ

వంబునకృతాంతవశంబునదూలమెక్కచున్॥

టీక॥ ఆనగరోపకంఠవనికావనజాతలతాచరన్మహోవానరయూథము]

ఆనగరోపకంఠ, ఆపట్టణాసమీపమందువుండే, వనికా, ఉద్యానం

దవి, అవనిజాత, వృక్షములయొక్కలతా, కొమ్మలయందు, చరత్,

సంచరించుచుండేటువంటి, మహత్, అధికమైనట్టువంటి, వానరయూ

థము, కోతులగుంపు, ఉద్దవిధి] శీఘ్రముగా, వచ్చి] ముగుదెంచి, ఒకా

నొకనాడు] ఒకానొకదివసమందు, వానరచ్చాపనటనంబునదర్ప]

వానరణా, అనర్గళమైన, ఇచ్ఛా, వాంఛచేతను, నటనంబానర్ప

రభసల్పగా, రభసంబున] త్వరగాను, అందునొక్కటి] అందు,

వానరులగుంపులోనిఒకచిన్నదైనటువంటి, ఒకకోతి] ఒకవానరము,

అంతన్] అటుతరువాతను, ఆహీ] అచ్చేర్యము, నవలాఘవంబున] నవ,

నూతనమైన, లాఘవంబున, లఘువుచేతను, అనగా, వెగురుటచేత

ను, కృతాంతవశంబున] యమునికిసాధ్యమైనటువంటితను, దూ

లమెక్కచున్, దూలము, మేకులు గలిగినదానియందు, ఆ వెనక రంపపుకోత

లోమేకుచెక్కివుండెదూలమునందిక్కివెక్కచున్] ఆరోహించుచు

న్న, అనగా, ఆపట్టణాసమీపమందువుండేవనములో గలిగి

నవృక్షములయొక్కకొమ్మలయందు తిరుగుతూవుండే సంచరించేటికోతులగుంపు

వదిగా ఒకానొకదివసమందు అక్కడికివచ్చియుండగా ఆకోం

తులగుంపులోనుండె యొకకోతి మహదాశ్చర్యముగాను యెగుల్లాన్
డుతు దైవవశముచేత ఆదేవాలయము (గుడి) దగ్గరవుండే కీలము గలదూ
లము విరాదికిలంఘించెనని తాత్పర్యము ॥

౧౩౫ క॥ వాలంబల్లార్చుచు నిరుగేలం బిగియారబట్టి కీలము వది
నస్సార్లింప నిరికికొని యెంగ్రీ వినయంచద్దారువృద్దవిధిముష్కము
లున్ ॥

టీక॥ వాలంబల్లార్చుచు। వాలంబు] తోకను+ అల్లార్చుచున్] (ఆడించి) [illegible]
చుచున్న+ [illegible] ఇరుగేలన్] రెండుచేతులను+।
బిగియారంబట్టి] దృఢముగా నట్లు పట్టుకొని+। కీలము] [illegible]
కైంతకోసి నిండాకొట్టియుంచిన దూలముందు బిగగొట్టిన మేంకను+।
వదలన్] వేగముగాను+। ఉస్సార్లింపన్] పైకిపెరకగాను+। త్రిపిన] రంపాల
చేతకోయబడినవువంటి+ అద్దారువు] ఆదూలముందు+। ఉ
ద్దవిధి] శీఘ్రముగాను+। ముష్కములున్] కోతివట్టలు+। ఇరికికొని
యెన్] (సందులోదూరు) [illegible]కొన్నైనవి+। ఆదూలపు రంధ్రమందు చిక్కుకొనెనను+।
అనగా రంపాలచేతకోయబడిన దూలము సందున ఆకోతి
వృషణములు తగులుకొనెనని తాత్పర్యము ॥

౧౩౬ ఇరికినవివృతాస్యంబై యొరలుం బొరలున్ వడంకుచు నులు
కుదలంకున్ మరలుం బడు లేచుం గపి యీయిదగవినపులు
గు బొలెనుడుగని యలతన్ ॥

టీక॥ ఇరికిన] ఆదూలపుసందున వట్టలు చిక్కుకొనగాను+। వివృతాస్యంబై] నో
రుతెరుచుచున్నదై+। కపి] వానరము+। బరలున్] విలపించును+। పొరలున్]
(పొర్లాడును) ఇట్టట్లు తిరుగును+। వడంకున్] కంపించును+। ఉలుకున్] చలించు
ను+। అనగా ఉలికిపడును+। తలంకున్] భయపడును+। మరలున్] అ
ట్టిట్టు మళ్లును+। పడున్] పతితమగును+। లేచున్] పైకెగయును+। ఉరిదగి
లినపులుగు। ఉరి। ఉట్టియందు। అనగా చిక్కమందు అనుట। తగి
లిన] (వలలో) చిక్కుకొన్నపులుగు బోలె] పక్షివలెనే+। ఉడుగని] తక్కువబడని+।
అలతన్] బడలికచేతను+। అనగా దూలమందు వృషణములు
ఇరికికొనగా నోరుతెరుచుచున్నదైవానరము। ఉరిలో
చిక్కినపక్షివలెనే విలపించుచున్నూ। ఇట్టట్లు పొర్లుచున్నూ। ఉలి
కిపడుచున్నూ। భయపడుచున్న అట్టిట్టు తిరుగుచున్న అతిశయ
మైన బడలికచేతకిందపడుతూ లేస్తూ వుండెనని తాత్పర్యము॥

౧౩౭ క॥ ప్లవగంబిట్లలమరి మేనవశంబగుటయు త్యజించెనసు
వులనుచితేతరవ్యవహారప్రియుదలిరించు నీయవివేకిం జేటు
పొందదా యెందైనన్॥

టీక॥ ప్లవగంబు] వానరము+। ఇట్లు] ఆప్రకారముగా+। అలమరి] బడ
లికజెంది+। మేనవశంబగుటయు। మేను] దేహము+। అవశంబ
గుటయు] పరాధీనమౌటవల్లనుంచిన్ని+ అసువులన్] ప్రాణా
ములను+। త్యజించెన్] విడిచెను+। ఉచితవ్యవహారప్రియు] ఉచి

త। తనకు తగినట్టువంటి। వ్యవహారక్రియ। ప్రాప్యపారతత్త్వములను। తెలియని] వి
రుగనట్టువంటి। అవివేకిన్] తెలివి జ్ఞానములేనివానికి। ఎందైనన్] ఎక్కడనైనాం
చేటు బొందదా] కీడు జెందదా। పొందనే పొందునని తాత్పర్యము॥

౧౩౮ క॥ హరిభుక్తశేషతరసంబిరువురకుంగలదు బాలు నిప్పాటు వ్య
థాంపరచింతలేటికనవి నిజగురు మాయాకాలిదమనకుండి
ట్లనియెన్॥

టీక॥ హరిభుక్తశేషతరసంబు] హరి। సింహమైనపింగళకుని చేత। భుక్త।
భక్షింపబడినదైశేష। మిగిలినట్టువంటి। తరసంబు। మాంసము। ఇరు
వురకున్] మనయిద్దరికిన్నికలదు] కలిగియున్నది। బాలున్] ఈమాం
సమే సంపూర్ణముగను। ఇప్పాటున్] ఈప్రకారము। వ్యథాం] వ్యర్థ
ముగాను। పరచింతలేటికి] పర। ఇతరుల విషయమైన చింతలేటికి। త
లపు ఏందుకు అనగా। ఇతరవిచారము లేటికి। అని] ఇట్లాకరటకు
డు మందలించగా। విని] ఈమాటలు ఆలకించి। గురుమాయాకా
లి] దమనకుండిట్లనియెన్। గురు। అధికమైనట్టువంటి। మాయా। కప
టోపాయములచేత। కాలి। ఒప్పుచున్నట్టువంటి। దమనకుం
డు। దమనకుడనేవాడు। ఇట్లనియెన్] కరటకునితో ఈప్రకార
ముగ మందలించెను॥

౧౩౯ క॥ తనవారిబ్రోచుటకును నొంటనివారివధించివైచుటకుగాం
నృపులన్ బనిబడితెంలుచుంటలేకేవ్వనికొందివిబుట్టెనన్న
వస్త్రంబులకున్॥

టీక॥ తనవారిబ్రోచుటకు] తనకు హితులైనవారినిరక్షించుటకు। ఒంట
నివారివధించివైచుటకుగా] తనకుకానివారిని సంహారము చేసే
టందుకేకదా। నృపులన్ బనిబడి తెలుచుంట। నృపులన్] రాజుల
ను। పనిబడి] ప్రయత్నముగా। కొలుచుట] సేవించుటయు। ఏక
ఆలాగుకాకపోతే। ఎవ్వనికి] ఏజనునికి। అన్నవస్త్రంబులకున్] అ
శనాచ్ఛాదనములకు। ఒందివి బుట్టెన్] తక్కువకావడము।
పుట్టెన్] సంభవించెను। అనగా। అశనాచ్ఛాదనములకు తక్కువలేదు।
లోకమునందెవ్వరైనాం రాజులను సేవించేది తనకు ఆప్తులైనవారిని
పోషించేటందుకు తనకుకానివారిని సంహరించేటందుకేకాక లట్లాకా
కపోతేను ఎవనికీ అన్నవస్త్రములకు తక్కువబడి కొల్చుటకాదని భావ
ము॥

౧౪౦ క॥ అతివిరసత్వసత్వకులాపాదికపారణాసారమేయము నూర్జితజఠ
రాగ్నిశాంతిఁ జెమనరించుసము ప్రియకర్ప్రసంకులస్థితివెగడెం
దియున్ వెదకెసింహము మత్తకరిన్ భుజించు నీగతుల బలా
సురూపస్థలకాంక్షలు గాంధరనెట్టవారలున్॥

టీక॥ సారమేయము] కుక్క శునకము। అతివిరసత్వసత్వకు
లాపాదికపారణాస్] అతివిరసత్వ। మిక్కిలి రొంటినట్టువంటి। సత్వ।
జంతువులయొక్క। కులాపాదిక పేగులు మెదలైనవాటియొక్క।
పారణా। తినుట చేత। ఊర్జితజఠరాగ్ని] ఊర్జిత। విస్తరించినట్టువం
టి। జఠరాగ్ని। కడుపులో పుండే నిప్పును। అనగా ఆకలిని। శాంతిఁ జెమనరించు]

చలాన్నృపః । సముచ్ఛ్రయ కార్శ్య సంకుల స్థితి

సింహము] మృగరాజైనట్టివంటి కేసరి । సముచ్ఛ్రయ । విస్తారమైన

కార్శ్య । కృశత్వము తోడను । సంకుల । కూడుకున్నట్టివంటి । స్థితి । మర్యాద

కల్గినట్టివంటిదై కదలనిదై] నిశ్చేష్టితమై । అనగా చేష్టరహిత

మైనదై । వెదకి] అన్వేషించి । అనగా వెతుకులాడి । మత్తకరిన్] మదించి

నయేనుగనే । భుజించున్] భక్షించును । శరగతుల] ఈ ప్రకారము లు

గా సుధరన్] భూమియందు । ఎట్టివారలున్] ఎటువంటి వారలున్ను ।

(అనగా । బలహీనులే కాని బలవంతులే కాని అనే అర్థము) బలానురూ

పఫలకాంక్షులుగా] బల । తమ సత్వమునకు । అనురూప । తగినట్టివం

టి । ఫల । లాభములయందు । కాంక్షులుగా । వాంఛగలవార

లుగదా । అనగా । శునకము కుక్క శుష్క ఎండిన భూతమువైన పేనుగల యెముక్క

తినుట ఆకలిని పోగొట్టుకొనును చేత తన జఠరాగ్నిని శాంతి బొందించును । సింహమ్మై

తేను । తాను విస్తారమైన జఠరాగ్నియొక్క కష్టము తోకూడు మిక్కిలి ఆకలి

కొని నిశ్చేష్టరహితమైనట్టివంటిది । బహువిధములుగా అన్న

దక్కడా వెదకి మదించిన యేనుగనే పట్టుకొని తినును । ఇదే ప్రకారము

లోకమందు యెవరైనాను నేమితము తమ బలానకున్ను తమ తమ

అధికారమునకున్ను తగినట్టి ఫలములనే అపేక్షింతురని తాత్పర్య

ము॥

శ్లో॥ అనుగతి యుండగ చలనము అగ్రపదద్రుమగాంబు వాలవా

లనము ను భుక్తశేషకబళప్రదు గూర్చి యొనర్చు నేపి యొ*

య్యన బుధసాంత్వనోక్తి శతకాయుత సంఖ్యల గాని నెట్ట

క్తికిం*దనకరమీదు కుంజరవతంసము నెట్టన నెట్టకేలకున్॥

టీక॥ ఏపి] కుక్క । భుక్త శేషకబళప్రదు గూర్చి] భుక్త । తనచేత తినిన భక్షింప బ

డిన అన్నములలో । శేష । మిగిలినట్టివంటి । కబళ గ్రాసమును । ప్ర

దు గూర్చి । ఇచ్చేవాన్ని గురించి । అనగా । ఎవడైనానేమి తాను భో

జనము చేయగా మిగిలిన దానిని తినే అటి కబళమును యిచ్చే

వాన్ని గూర్చి అనే అర్థము॥ అనుగతి యుక్] అతిస్పష్ట కబళము నిచ్చే

పురుషుని గూర్చి వెంటపోవడమున్ను । కటిచలనముక్] నడుమును కదలించ

డమున్ను । అగ్రపదద్రుమగాంబు] అగ్రపద । ముందరి కాళ్లయొక్క ద్రు

మగాంబు । పైకి చెలింపచేయడమున్ను । వాలవాలనమును] తోకను

అల్లాడించడమున్ను । ఒయ్యన] మెల్లగా । ఒనర్చు] చేసును । కుంజ

రవతంసము] గజశ్రేష్ఠమే తేను । బుధసాంత్వనోక్తి శతకాయుత

సంఖ్యల గాని] । బుధ । గజశిక్షకులు ములు తెలిసినవారిం

తకుని వారియొక్క సాంత్వనోక్తి । హితపూర్వకమైన వాక్యము ల

యొక్క । శతకాయుత సంఖ్యలగా ని । అనేక లక్షల వెక్కల చేత

నేకాక । నెట్టనక్] అత్యంతమున్ను । భుక్తికిన్] తన ఆహారమునకు । తన

కరము । తన । తనయొక్క । కరము । తొండమును । ఈదున్] ఇయ్య

డు । అనగా । ఏనుగు । మావంతుని యొక్క అనేక లక్షల కెలదియైన హి

తోక్కలచేత ఆహారమునకు బలాత్కారముగా ను ~~[illegible]~~ బ
హుకాలమునకు గాని తనతొండమును ఆహారమునకు అందియ్య
దని అర్థము॥ శునకమైతే తన అంతటనే ఆకబళము ఇచ్చేవాని దగ్గ
రికి పోయి వాడు కబళము పెట్టేకొరకు బహువిధములతో నయంగ
వికారము చేసునని తాత్పర్యము॥

౧౪౨ క॥ తను లోకులభినుతింపగ। మనగలిగిన మనికి నిమిషమాత్రమె
చాలున్ తనవిస సంస్తుతాన్నము। దినియూరం గాకిబ్రతుక
దే వెయ్యేడుల్॥

టీక॥ లోకులు జనములు। తను తన్ను। అభినుతింపగ పొగడగా స్తోత్రముచేయ
మనగలిగిన జీవించుటగలిగియుండే పురుషుని యొక్క। మనికి
జీవించడము। నిమిషమాత్రమె కనురెప్పవేసే మాత్రమైన కాలమే।
చాలున్ సంపూర్ణము। తనవిసనన్ తృప్తిలేనట్టుగానే। స్తు
తాన్నము చెప్పినవారికి తెంరకు నిచ్చేటి ఒనోరి కరమును। తిని భ
క్షించి। ఊరన్ గ్రామమందు। కాకి వాయసము। వెయ్యేడుల్
సహస్రసంవత్సరములు। బ్రతుకదే జీవించదా। అనగా బ్ర
తుకదు। అనే అర్థము॥ లోకమందు ఉత్తముడైన పురుషుడు సకలజ
నులు తన్ను స్తోత్రము చేయగా జీవించే బ్రతుకు నిమిషమైనా చాలు
ను వాయసము పిండాకూళ్లు దిని అనేక సంవత్సరములు బ్రతుకు

 86

ను అట్లా బ్రతుకుట వ్యర్థమని తాత్పర్యము॥

౧౪౩ ఘనవిద్యావిక్రమ జం। బనఘుండై కుడుచు నెవ్వడతనిదివో
భోజనము పశుశిశుఖురంబులకు నిదనుకొవెయునేమదా
నిదియు కుడుపగునే॥

టీక॥ ఘనవిద్యావిక్రమజంబు ఘన। అధికములైన। విద్యా। శాస్త్రములు మొదలైనవా
ట్లవల్లనుం బుట్టిన్ని। విక్రమజంబు। పరాక్రమమువల్ల పుట్టినదిమంటి।
భోజనమును అన్నమును। అనఘుండై నిర్మలుడై। ఎవ్వడు ఏపురుషుడైనా
మిం। కుడుచునో భుజించునో। అతనిది భోజ్ ఆపురుషునిదే భోజన
భోజనము తినేదము భుజించదము। పశుశిశుఖురంబుల పశు। ఆవులు మొద
లు మొదలయినవాటియొక్క। శిశు। పశిబిడ్డలయొక్క। ఖురంబుల్
గిట్టలను। కొవెయుకమము కుక్క। తిను భక్షించును। దానిదియు ఆకుక్క
దిన్ని। కుడుపగునే తినేద భుజించదమౌనా। అనగా। విద్యాపరాక్రమము
వల్ల జీవించుటయే ముఖ్యము అదిదొడ్డ జీవనము నిక్కి కుక్క బ్రతికే బ్రతుకు నీ
చమని తాత్పర్యము॥ పశుశబ్దముచేత మేకలు మొదలయి విగ్రహింప
బడుచున్నవి

౧౪౪ అల్పమున నిందు శశపది। మల్పమునన్నిండు మూషకాంజలి కొ
రు పెంచ అల్పమున నిండు కాపురుషు। డల్పమునం బూర్ణుడగు
మహాత్ముడు గావున్॥

టీక॥ అల్పమునఁనిండు శశపదము। శశపదము] శశ, కుందేటి యొక్క, పదము, అడుగు, అల్పమునఁ] స్వల్పపదార్థముచేతనే। నిండు] సంపూర్ణమవును। మూషకాంజలి] మూషక, ఎలుక యొక్క, అంజలి, దోసిలి, అల్పమునఁ] కొంచముచేతనే। నిండు] సంపూర్ణమవును। కురుపెంచు] కురు, కొంచమైన, పెంచు, కుందాపెంకు, అల్పమునఁ] స్వల్పపదార్థముచేత, అనగా ఒక ఉదకబిందుమాత్రముచేత, నిండు] సంపూర్ణమవును। కుపురుషుడు] నీచుడైన నరుడున్ను, అల్పమునఁనిండు] స్వల్పమాత్రముచేతనే సంపూర్ణుఁడగును। మహాత్ముడు] అధికుడైన పురుషుడు, కామిఁ] స్వల్పమాత్రముచేత సంపూర్ణుడు కాకపోవుటచేత, అనగా, కల్పైన జెప్పినకుందేటి అడుగు మొదలైనవి స్వల్పమాత్రముచేతనే యెట్లా సంపూర్ణవతాయెనో ఆప్రకారముగా నీచుడైన పురుషుడున్ను స్వల్పముచేతనే సంపూర్ణుడౌను। అధికుడైన పురుషుడు స్వల్పమాత్రముచేత సంపూర్ణుడు కాడని భావము॥

౧౪౫ శ్రుతిశాస్త్రప్రకరబహిష్కృతము నయానయవివేకరిక్తము
కుక్షిస్థితిజాగరూకమె యున్నతి చెప్పుమా పురుషపశువున
కు పశువునకున్॥

టీక॥ శ్రుతిశాస్త్రప్రకరబహిష్కృతము] శ్రుతి, వేదములచేత, శాస్త్రప్రకర, వ్యాకరణాది శ్రుతసమూహములచేత, బహిష్కృతము, ~~[illegible]~~ వెలి ~~[illegible]~~గా చేయబడినట్టువంటిన్ని, అనగా, వేదశాస్త్రములుచెడువంటిన్ని, నయానయవివేకరిక్తము] న్యాయాన్యాయజ్ఞానశూన్యమైనట్టువంటిన్ని, అనగా పుణ్యపాపములు తెలియనట్టువంటిన్ని, కుక్షిస్థితిజాగరూకము] కుక్షిస్థితి, ఉదరపోషణమందు, జాగరూకము, జాగ్రత్త కల్గినట్టువంటి, పురుషపశువునకు] మనుజుడనే పసరమునకున్ను, పశువునకు] కేవలపసరమునకున్ను, ఉన్నతి] ఏమి యెక్కువ కలదు, చెప్పుమా] వచింపుమా, అనగా, వేదశాస్త్రాధ్యయనము లేక పుణ్యపాపవిచారము లేక ఉదరపోషణమాత్రమందు ~~జాగ్రత్తము~~ ఆసక్తి కలిగియుండే పశుమాత్రమైన పురుషునికిన్ని కేవలపశువునకున్నెంతమాత్రము యెక్కువ లేదు। సమానమేనని తాత్పర్యము॥

౧౪౬ కసువుదిను కూడుదెవ్వని కసరదు బరువిడిన మోయు కర్ష
ణమునకున్ విసువదు మారాడదదు పసరముతో
సరియె మనుజపశువెప్పటికిన్॥

టీక॥ కసువుదినను] గడ్డి భక్షించును, కూడుదెవ్వని కసరదు] అన్నం పెట్టవలెనని కోపముచేయదు, బరువిడినమోయు] యెంత భారము తనమీద వేసినా భరించును, కర్శనమునకున్] కృషికి, అనగా భూమి దున్నుటకున్ను, విసువదు] వేసట పడదు, మారాడదదు] మాటకు మరియొక బదులుమాటపలుకదు, పసరముతో] కేవలపశువుతోడను, మనుజపశువు] పురుషుడనేటి

పసరము, ఎప్పటికిన్] పశ్వాలమునకైనాను, సరివే] సమానము, సమా-
నము కాదు, అనగా, గడ్డివేస్తే భక్షించి అశనము తెమ్మని కోపము
చేయుటయెంత బరువువేసినాను భరించి భూమిదున్నటమునకు వేస-
టపడక మాటకుబదులు మాట్లాడకయుండేటి పసరమునకు
అజ్ఞానుడై ప్రత్యుత్తరమిచ్చుచున్న అశనాదుల విషయమై కో-
పము సేయుచు ఏకార్యభారమును భరించలేని పురుషపశువు
కేవల పశువుతో సమానము కాదని తాత్పర్యము, అనగా గ-
డ్డితినే పసరమునకంటె ఈ పురుషపశువు తక్కువ అని తాత్పర్యము॥

౨ అనవిని కరటకుడు తనింగనుగొని యిట్లనియె దమనకా
విభునకు గల్గిన దండనాథులము గనుమనకేవ్యాపా-
రము నభిమతము దగదు గదగున్॥

టీక॥ అన] దమనకుడు యీపూర్వోక్తప్రకారము బల్కగా, విని]
ఆకర్ణించినవాడై, కరటకుడు] కరటకుండనేవాడు, అతనిన్]
ఆదమనకుని, కనుగొని] చూచి, ఇట్లనియెన్] ఇంకముందర జెప్పబో-
యేవ్యప్రకారము బల్కెను, దమనక] ఓదమనకుడా, ఇది సంబుద్ధిపదము,
విభునకు] ఈపింగళకుడనే సింహరాజుకు, కల్గిన] టిన్నషువంటి, దండ-
నాథులము కదా] సాన్యాధిపతులమైన ప్రధానులము కాదా,
మనకు] ఇట్లా ప్రధానులమైయుండే మనకు, ఈవ్యాపారము] ఈ
యుద్యోగము, అనభిమతము] మంచిదికాదు, టదుగదగున్] విడిచి

పెట్టెరతోంగన్నమైనది అగును॥

వ॥ అని దమనకుండు॥

టీక॥ అనిదమనకుండు, అని, ఈప్రకారముగా కరటకుండు మందలించినత-
శాంతను, దమనకుండు] దమనకుడనేవాడు, కరటకునితో మంద-
లించేటందుకు ప్రయత్నము చేస్తున్నాడు॥

౧౫ పరమస్వతంత్రులై భూవరుసన్నిధి మంత్రులుండవలె నమ్మంత్రుల్
పరతంత్రులైన గలదే పురుషార్థము సార్థము ప్రభుత్వము
యశముల్।

టీక॥ భూవరుసన్నిధి] భూవరు, రాజుయొక్క, సన్నిధి, సమీపమందు, మం-
త్రులు] ప్రధానులు, పరమస్వతంత్రులై] మిక్కిలి రాజకార్యములం-
దు సర్వాధికారులైయుండవలెను, అమ్మంత్రుల్] అట్టి ప్రధానులు,
పరతంత్రులైన] స్వతంత్రులు కాకపోయిరట్లాయెనా, పురుషార్థము]
ధర్మార్థకామాదిసాధనమున్ను, సార్థము] గొప్పతనమున్ను, ప్రభుత్వ-
ము] దొరతనమున్ను, యశముల్] కీర్తిన్ని, కలదే] రాజుకు కద్దా, కలగదను-
టు॥ అనగా రాజసాన్నిధ్యమందు మంత్రులు సమస్తకార్యములందు
మిక్కిలి స్వతంత్రులైయుండవలెనో అషువంటి మంత్రులు కార్యముల-
యందు పరతంత్రులైరట్లాయెనా ఆరాజుకు ధర్మార్థకామాదిసా-
ధనమున్ను గొప్పతనమున్ను దొరతనమున్ను కీర్తిన్ని ఉత్సాహశక్తియు
దక్కైనవి కలగనేరవని దమనకుడు చెప్పెనని తాత్పర్యము॥

౧౮౬ గ్రావాగ్రమునకు భూరిగ్రావం బెక్కింప భరము గాకుండు ధరకుం ద్రో
వ బ్రయాసమౌనయ స్థితిఁ దైవతెపాటు ధమవృత్తికదియె మిత్రుకిన్॥

టీక॥ గ్రావాగ్రమునకు] గ్రావ। పర్వతము యొక్క। అగ్రమునకు। ఉపరిప్రదే
శమునకు। అనగా కొండమీదికి। భూరిగ్రావం [crossed out]
భూరి। గొప్పనగు వంటి। గ్రావంబు। పాషాణమును। ఎక్కింప] ఎత్తించు
ట। భరముగాక] అతిశయముగాక। అది] ఆపాషాణమును। ధరకున్]
ద్రోవ] [crossed out] తోసేటందుకు। ప్రయాసమై] కష్టమౌ। కష్టముగాద
ని అర్థము। ఉన్నతికై] ఉత్తమపదవిని పొందుటకొరకయి। పాటు
వలె] ప్రయత్నము చేయవలెను। అధమవృత్తికి] నీచవ్యాపారముకొర
కై। అది] ఆప్రయత్నము। ఏమిటికిన్] ఎందుకు। ప్రయత్నము చేయవల
సిన పనిలేదనుట। అనగా। కొండమీదికి పెద్దపాషాణమును పైకి
యెక్కించేదికష్టము గాని ఆకొండమీదనున్నగుండును కిందికిపడ
తోసేది యేమీ ప్రయాసములేదు అట్లానె। లోకమందు। పురుషుడు
ఉన్నతమైనపదవి పొందుటకు ప్రయత్నము చేయవలెను నీచవృ
త్తికి అంత ప్రయత్నము చేయు పని వేదని తాత్పర్యము॥

౧౮౭ తనకు హృదయము వశంబై యనుచరు చందమున నుండునది
యేమి యెవ్వకోయి మనుజుఁడు గౌరవమెల్లకు ఘనలాఘవ
దంశితుండుగా నొక్కించున్॥

టీక॥ హృదయము] మనసు। తనకు వశంబై] తనస్వాధీనమై। అనుచ

రుచందమున నుండెన్] సేవకునివలె నుండగా। అదియేమియెక్కో]
అదియేమో కానీ। మనుజుఁడు] [crossed out]। మనుష్యుఁడు।
గౌరవము] [crossed out]। ఒల్లకు] పొందక। ఘనలాఘవదంశితుం
డుగా] [crossed out]। ఘన। అధికమైన। లాఘవ। [crossed out] వుచేత। దం
శితుండుగాన్। గ్రహింపబడినవాఁడుగా। యెవ్వకు ఎరకు। ఒక్కిం
చున్] చూచును॥

౧౮౮ అనిచెప్పి వంచించు కరటకునిగను గొని దమనకుఁడు బక్కెంతటే
పంచాననసార్వభౌమునకు నాననము పదిదేమి కారణామునేదనుచున్॥

టీక॥ అనిచెప్పి] ఈప్రకారముగా పల్కి। మరియు] వెండియు। కరటకున్]
కరటకుడనువాని। కనుగొని] చూచి। దమనకుఁడు] [crossed out]। దమన
కుఁడు] [crossed out] వందరించెను। నేఁడు] ఈదినమందు। పంచాననసార్వభౌ
మునకు] పంచానన। సింహములకు। సార్వభౌమునకు। ప్రభు
వైనపింగళకునకు। ఆననము] [crossed out] ముఖము। ఒప్ప
దు] వెలసి [crossed out]ఉలేదు। కంటే] చూచితివా। ఇదేమికారణాము]
ఇది] ఈలాగుండదము। ఏమికారణాము] ఏమిహేతువు। అ
నుచున్] వందరించగాను॥

౧౮౯ అదివిని కరటకుఁడు వలదింక దిరిన యన్మైరువునన్నైగను
జూచియుపోయెయిదినీవే తెరగునన్నెరుఁగుడువనాయిన

ఆ దమనకుండిట్లనియెన్॥

టీక॥ ఆదివిని] ఆదమనకుడు మందలించిన మాటను విని, కరటకుడు] కరటకుడనేవాడు, మదిన్] మనస్సునందు, గదిరిన యుచ్చ్రయమునన్] గదిరిన, పొందుమినట్టువంటి, ఉచ్చ్రయమునన్, ఐశ్వర్యముచేత, మొగము జూచి] పింగళకునియొక్క ముఖమును వీక్షించి, ఆహా] ఆశ్చర్యము, ఇది] ఇట్లాగా మొగము వుండడమును, నీవెతెరగున] నీవు ఏయుపాయముచేత, ఎఱుగుదువని] తెలియుదువు (ఉసుకొంటివి) అనగా, అయ్యనకున్] ఆ కరటకునకు, దమనకుండిట్లనియెన్] దమనకుడు తీవ్రకారముగా మందలించెను॥

౧౫౩ మతినేనిచ్చినగాని లేదు చనదాత్మశ్లాఘ నా మానసం
బితరాకారవిచేష్టితార్థముల నూహించుం జరింత్రుం బశుప్రతతుల్ నేర్చును
దీరితార్థముల దిక్ప్రఖ్యాతమేధాసమన్వితుడై వర్తిలు పం
డితుండకటవానిం జాలడే చెప్పుమా॥

టీక॥ ఆత్మశ్లాఘ] (తన్నుతానె పొగడుకొనడము) [illegible] చనదు] తగదు, [illegible] మతి] ప్రజ్ఞను, నేనిచ్చినగాని లేదు] ఎవరికైనాగాని నేను ఇవ్వవలెనే కాని నేను యివ్వకవున్న ప్రతనంతనే ప్రజ్ఞకలగడము లేదు, నామానసంబు] నామనస్సు, ఇతరాకారవిచేష్టితార్థముల] [illegible], ఇతర, పరులయొక్క, ఆకార, విచేష్టిత, అవయవ (ములకదిలించడములవల్ల) [illegible] నుంచిన్న, అర్థములు, ప్రయోజనములను, ఊహించుచున్] ఊహచేసుచు, ధరి

త్రిన్] భూమియందున్, పశుప్రతతుల్] (నాలుగుకాళ్లుగల) [illegible] జంతు(వులయొక్క)సమూహము, ఉదీరితార్థముల] ఉదీరిత, పలకబడినట్టువంటి, అర్థములు, ప్రయోజనములను, నేర్చున్] తెలియగల్గును, దిక్ప్రఖ్యాతమేధాసమన్వితుడై] [illegible], దిక్, దిశలయందు, ప్రఖ్యాత, ప్రసిద్ధమైన, మేధా, ప్రజ్ఞతోడను, సమన్వితుడై, కూడుకున్నట్టువంటివాడై, వర్తిలు] ఉండేటి, పండితుండు] విద్వాంసుడు, అకట] కటకటా, వానింజాలడే] (పలుకనేమి ఎరుగని) ఆపశువులను సరిపోలడా, చెప్పుమా] మాటలురాని పశువులు మనుష్యభాషలచేత ప్రయోజనములను తెలియుచుండగా మేధావంతుడైన పండితుడితరుల యాకారచేష్టలవల్ల ప్రయోజనములను తెలుసుకొంటె యంతమాత్రము పెద్దదిగాదని భావము॥

౧౫౪ చతురుడనగ (బ)తిచేష్టాగతి దెలిసితినని నదతడు కోగామోసం
మతిగాదు నాకు సేవాస్థితి నీకెరుగపడకుశలచిత్తము
లేదిమన్॥

టీక॥ చతురుడనగ] లోకులున్నను సమర్థుడనగాను, పతిచేష్టాగతి] [illegible] పతి, ప్రభువైన పింగళకునియొక్క, చేష్టా, ఆకారవ్యాపారములయొక్క, గతి, మార్గమును, తెలిసితిననినన్] దమనకుడు యీలాగున నేనెరిగితిననిన మందలించిన, అతడు] ఆ కరటకుడు, కానిమ్మో] కానీనే, సేవాస్థితి] [illegible]

ముల్లేమిటన్, సా॥ రాజజనముల యొక్కస్థితి, మరాన్యదనుట, ఎరుగబడదు,
తెలిసేదానికి, కుశలచిత్రము, కుశల నేర్పుచేతను, అనగా భావగ్రహణా
సమర్థమైన, చిత్తము, మనసున్, నీకుంలేమిన్, నీకు లేకపోవుటచేతను,
నాకు సమ్మతిగాదు, నాకు యిష్టముగాదు, అనగా నాతో నీవు
చెప్పినమాట నాకనుకూలముకాదని తాత్పర్యము॥

వ॥ అని కరటకుండు పలికిన దమనకుండు తనికిట్లనియె॥

టీక॥ అని, ఈప్రకారముగా మందలించి, కరటకుండు, యూపేరిటివాడు
పలికిన తనకు ఇష్టముగాదని చెప్పగా అందుకు, దమనకుండు, అతనికిట్లని
యెను, కరటకునితో నీప్రకారముగా మందలించెను॥

౧౫౫ క॥ భూషింప మెచ్చు లోకము దూషింపం జంప జూచు తుది నదె
విద్వద్దూషితుని నన్ను నేలా దూషించితివె నేరుతుంబతి
గా ల్వన॥

టీక॥ లోకము, జనము, భూషింప, పొగడగా, మెచ్చును,
శ్లాఘనచేయును, దూషింపం జంప జూచు, దూషింపన్, నిందచే
యగాను, చంపచూచు, సంహరింపతలచును, తుది, కొనకు, అదె, ఓయి, విద్వద్దూషితుని, విద్వత్, పండితులచేత
దూషితున్, నిందగడబడిన, ఇటువం
టి నన్ను, ఏలా, ఎందుకుగాను, దూషించితివి, నిందించితివి,

పతి, ప్రభువైనటువంటి సింగళకుని, గొల్వన్, సేవించేటెరకు,
ఏన్, నేనే, నేరతున్, నేర్పువహించియుండును, అనగా, లోకము
దు నెవడైనా నేమి పురుషుడు తన్ను భూషించినవాని కృష్ణమెచ్చేది తన్ను
దూషించినవానిని సంహరించేదియుది స్వభావము గనుక యథార్థము, ఓయి కర
టక, ఇప్పుడు విద్వద్దూషితుడనైననన్ను ఎందుకుగా నిందచే
సితివి ఈప్రభువును కొలిచేదానియందు నేనే నేర్పుగలవాండ
నితాత్పర్యము॥

౧౫౬ నృపసంశ్రయమున నాకతి నిపుణత యేమలనవేదు నీవయ
నియెదరో యిప్పుడెవ్వరేని శత్రుంతప యోరిమిలేకననియె
దరో జెపుమా॥

టీక॥ నృపసంశ్రయమున, నృప, రాజుయొక్క, సంశ్రయమున, ఆశ్ర
యమందు, అతినిపుణత, మిక్కిలి సామర్థ్యము, నాకు, దమనకు
డనే నాకు, ఏమలనవేదు, ఎందువల్లనులేదు, నీవయనియెదరో, నీవే
అంటావో, ఇప్పుడెవ్వరేని, ఇప్పుడు, ఈసమయమందు, ఎవ్వ
రేని, అనువెవ్వరైనా, నన్ను, ఓరిమిలేకన్, సహించలేకను, అని
యెదరో, అనుచున్నారో, ఇట్లాగా పల్కెదరో అనుట, ఓ
శత్రుంతప, విరోధులతాపమును బాధించెయో కరటక,
చెపుమా, పలుకుమా, శత్రుంతప అనే పదము సంబుద్ధి॥

౧౫౭ క॥ అను దమనకు నానననముం గనుగొని కరటకుడు పలికె

కాదా మును నీ వనవసరంబున జనకోటికి నుకత్తిను విభుడు కోపగింప
తొనెరయుర్॥

టీక॥ అను] ఈప్రకారముగా వందవించుచుండే దమనకు నాజనముఖ]
~~మునోని~~ దమనకు, దమనకుడనే వానిని తెంక్క, అనవముగ్, ముఖ
ముసు కనుగొని] చూచి, కరటకుడు భలికె] కరకుడు వందలించెను,
కాదా] కాగానే కదా, అనగా అవును అనే అర్థము, ~~మును నీవనవస~~
~~రంబున~~ మును] మును పు నీవు] నీవైతేను, అనవసరంబున] స్థానాని
~~ప్రవేశాను~~ కాలమందు, జనకో] పోవా, అనగా, పోవగా
నే అనే అర్థము, విభుడు] ప్రభువైన పింగళకుడు, కినుకన్] కోపము
చేత, నెరయుర్] మిక్కిలి నిను] నిన్ను ~~...~~ కోపగింపడా] ~~క్రోధ~~ అలుగడా
~~మును పొందలేదా~~ కోపగించినాడనే అర్థము, అనగా నీలాగు
న వందవించే దమనకు నిపుడు ఇవును చూచి కరటకుడు మును
పు ప్రవేశానకు ఉచితము కానికాలమందు నీవు రాజసన్నిధికి పో
యినావు అట్లాపోయినందుచేత ప్రభువైన పింగళకుడు నీ
యందు అసహ్యపడి నిన్ను గురించి కోపము చేసెను, కాగా
నుచితానుచితకాలజ్ఞుడవు కావని కరటకుడు వందలించెనని
తాత్పర్యము॥

౧౫౦ సీ॥ ఆకొని భుజియింపనరుగు వేళనొకింత దొలికిను

పఘాతమొదవినపుడు భూరినిద్రాభరంబున సోలునెడ కులస్త్రీ
లతోనవిగివిచ్ఛేసినతరి రతికి నువివ్వళుల్వారుతరి శరణ్యమెడ్డై
నయవసరంబున వేటలాడియలసి దురశెరుపహం బ్యాయు
లరయుచోట పిపాససలిలము న్వేషించుసమయమున
నరు॥

౧౫౧ తే॥ మంజ్జనంబాడుపట్టున మానవింతి సర్థివీనితలో
చనుండై పురాణపురుషధ్యానించునతఱిలము నన
పాయి చేరరాదండ్రు తత్త్వజ్ఞులు సేవకులకు॥

టీక॥ ~~ఆకొనిభుజియింపనరుగువేళ~~ ఆకొని] క్షుత్పీడ ~~ఆకలిని~~ పొంది, భుజి
యింపన్] ~~భోజనము చేసెకొరకు~~ అన్నముతినేటందుకు అరుగువేళ] పోవుసమ
యమందు, ~~ఒకించంతయొడవికినుపఘాతమొదవినప్పుడు~~ ఒ
డలికి] దేహమునకు, ఒకింత] కొంచము, ఉపఘాతము] ~~ఉ~~
~~పఘాతి~~ ఉపద్రవము ఒదవినపుడు] ప్రాప్తమైనవేళను, భూరినిద్రాభరం
బున] ~~...~~ భూరి, విస్తారమైన, నిద్రాభరంబున, నిదు
రబరువుచేతను, సోలునెడ] పరవశమైనకాలమందు, కులస్త్రీ
~~లతోనవిగివిచ్ఛేసినతరి~~ కులస్త్రీలతోన్] కులపాలికల
తోడను, అనగా భార్యతోడనను, అరిగి] ప్రణాయక
లహముచేసి, విచ్ఛేసినతరి] పోయినసమయమందు, రతికి]

~~సుప్రస్కారుతరి~~ స్త్రీసంభోగము నకు। ఉపస్కారుతరి] మన
సు తెలా కోరే వేళయుండు। శత్రుక్షతుడైన యవసరంబున] శర। శత్రు
బాణములచేత నుక్షతుడైన। కొట్టబడ్డవాడైన। అవసరంబున
~~అ~~ సమయమందు। వేటలాడించులసి ధరణీశులు హాహాచార్యులర
~~యుచెలు~~ టు। వేటలాడి] ఆ ఖేటు వెయినరించి అనగా వాన్యస్థా
ది నానామృగములు సంహరించి। అలసి] బడలి శ్రమపడి। ధరణీశు
చ్ఛాయలు] ధరణీశులు హా।
హా వృక్షములరొక్క చ్ఛాయలు। నీడలను। అనగా। చెట్ల
నీడలను। ఆరయుచు చూట] విచారించే కాలమందు। పిపాస]
విలమన్వేషించు సమయము ~~నను~~ దప్పిచేత। సలిల
ము] ఉదకము న। అన్వేషించు] వెతకేటి। సమయము నను] కా
లమందు॥

మజ్జనంబాడు పట్టున] జలకమాడే సమయమందు। మాన
నియతి] మాట్లాడకుండుట వాజ్ఞియమము చేత। అర్థి జనాళి లోచనములై] అ
ర్థిజనాళి। అరమోడ్పులుగాం చేయబడిన। లోచనుడై। నేత్ర
ములు కలవాడై। పురాణపురుష] ఆదిపురుషుడైన పరమేశ్వ
రుణ్ణి। ధ్యానించు నక్కాలమున] చింతించుచుండే సమయం
మందు। సేవకులకు] రాజును కొలిచే జనులకు। ~~నృపాల~~
~~రాజు~~ నృపాలు] రాజును గూర్చి। చేరరాదు] దగ్గరికి

పోరాదు। అని] తద్జ్ఞులు] యెరాంగని తెలిసినవంటి పెద్దలు। అంత్రు] చె
ప్పుదురు। అనగా। ఈ పైన చెప్పిన ప్రకారము। ఆయా సమయ
ములందు సేవకులు రాజసన్నిధికి పోరాదనీ తెలిసిన పెద్దలు
ఈ ప్రకారము చెప్పుదురని దమనకుని తో కరటకుండు వం. ద
లించెనని తాత్పర్యము॥

క॥ మఱచితివేయు న దమనకు। డెఱుగుదు నను జీవి ధర్మమిట్టి
ది భటుడే తెరగున నేనియు నరవరుఁ కురగటనే బగలుగా
చికాలువగవలయున్॥

టీక॥ మఱచితివేయున] విస్మృతుడయినావా ఏమని కరటకుండు వం
దలించగా। దమనకుడు] దమనకుడనేవాడు। అనుజీవి ధర్మము]
~~ఇట్టిది~~ అనుజీవి। సేవకునియొక్క ధర్మము। స్వభావము। ఇట్టిది।
ఇటువంటిది అని। ఎరుగుదు] తెలియుదును। భటుడే తెరగునన్నే
~~నని~~ భటుడు] సేవకుడు। ఏ తెరగున నేనియు] ఏమార్గము చేత
నైనాను। నరవరు కురగట] నరవరు। రాజుయొక్క। కురగట। స
మీపమందు। ~~రేబగలు కాచికాలువగవలయు~~ రేబగలు] అ
హోరాత్రములు। కాచి] చూపెట్టుకొని। కాలువగవలయున్]
సేవచేయవలెను॥ అనగా దమనకుడనేవాడు టంకమంటే సేవకధర్మ
ము నీవు చెప్పిన ప్రకారమున యిది చుక్కెలు అలయినది నాకు తెలుసు

ను అనేకరటకులని తెలిసి రాజసాన్నిధ్యమును చూపెట్టి ఆహారము త్రి
ములు చేసుకొనుచున్నను రాజులయొక్కమైయుల్ల వేళదివిధము నీ వెదు
క్షమనిదమునకుదుమునందతించెననితాత్పర్యము॥

౯౭ క॥ అతికంటకుడైనవిసంగతుడైనకుజాతియైనగానీలతలున్
సతులుధరిత్రీపతులుంజితవైరులయుల్లనెందు చేరువనున్నన్

టీక॥ అతికంటకుడైన। లవాని పక్షము। అతికంటకుడైన] అతిశయము
ముల్లు కల్గినబలుల్లో రవృక్షము నేనిని। విసంగతుడైన] సావళము
భూతమైనది కాకయును వృక్షము నేకాని। కుజాతియైనగా
ని] ఏవృక్షమునైనాగాని। సతులపక్షమందు। అతికంటకుడైన] పరు
షవాక్యములుపలుకువాడైనాసరే। విసంగతుడైన। స్త్రీసంగమమె
ల్లనివాడైనాసరే। కుజాతియైనకాని] నీచకులమందుపుట్టినవాడైనా
సరే। రాజపక్షమందు। అతికంటకుడైన] క్రూరుడైనాసరే। విసంగ
తుడైన] సహవాసమునకు అనుకూలుడైనాసరే। కుజాతి
యైనకాని] జాతిహీనుడైనాసరే। లతలున్] తీగెలున్ను। సతులు]
స్త్రీలున్ను। ధరిత్రీపతులున్] రాజులున్ను। జితవైరి] జితజయుం
చబడిన। వైరి] శత్రువులుకల్గినవారైనను చేరువనున్నన్। ద
గ్గరనున్నట్టాయెనా। అనగా తమకుసమీపమందువున్నట్టాయెనా।

అల్లుకొంటారు] చేకొందురు। వారిని గ్రహింతురనుట। అనగా తీగె
లు స్త్రీలు రాజులు తమదగ్గర ఎప్పుడుండే వారిని చేకొందురు
వారు కంటకత్వాది దోషములు కలవారైనాగాని ఆహే
తువవల్లను భటులకు రాజసాన్నిధ్యమందు సంతతము నివిచియుం
డవలెనని తాత్పర్యము॥

౯౮ క॥ కోపప్రసాదచిత్రవ్యాపారములెరిగి కెలిచి వర్తిల్లు భటుల్
భూపాలబాహుశాఖారోపితులై యుంద్రు చన
వు రాజ్యంబగుటన్॥

టీక॥ కోపప్రసాదచిత్రవ్యాపారములు] కోపప్రసాదములు స్వా
మి ప్రసాదప్రసన్నత్వము కల్గినప్పుడు చిత్రవ్యాపారములు। మ
నోవృత్తులను। ఎరిగి] తెలిసి। వర్తిల్లు] సంచరించుచుండే। భటులే
సేవకులు। భూపాలబాహుశాఖారోపితులై] భూపాల।
రాజు। బాహుశాఖారోపితులై। భుజమనే కొమ్మను మె
క్కింపబడ్డవారలై। భుజప్రాయులైయనుట। చనవు] అతిప్రీతి। రా
జ్యంబగుటన్] ధనముగుటచేతను। ఉంద్రు] ఉందురు। అనగా స్వా
మియందు ప్రసాదత్వము కల్గినరాజుచిత్తవృత్తినిదెలిసి ఆప్రభు
సాన్నిధ్యమందుండే భటులు ఆరాజుకు భుజప్రాయులై అతిప్రీ
తికలిగియుందురని దమనకుడు కరటకునితో చెప్పెననితాత్పర్యము॥

౧౬౩ క॥ అనవిని కరటకుఁడు తదాననము నిరీక్షించి పలికె నయతత్త్వ
నిధీ వినవలతు సాదరంబున నీదనకక నీవేమి జెప్పెదవు త
రువాతన్॥

టీక॥ అనఁగ] దమనకుఁడు ఈప్రకారము వచించగాను, విని] ఆమాట
లాలించి, కరటకుఁడు] కరటకుఁడనేవాఁడు, తదాననము] ~~నిరీక్షి~~
[illegible], తత్, ఆదమనకుని యొక్క, ఆననము, ముఖమును, నిరీక్షించి] చూ
చి, పలికెన్] వచించెను, నయతత్త్వనిధీ] నయ, నీతివిద్యయొక్క, తత్త్వ,
యథార్థజ్ఞానమునకు నిధి, నిక్షేపమైన [illegible] దమనక, తనకక] చె
ంపక, తరువాతన్] తదనంతరము, నీవేమి జెప్పెదవు] నీవు ఏమిన్ని
తెప్పెదవో, ఆదరంబున] మిక్కిలిప్రియబుద్ధిచేతను, వినవలతు]
ఆకర్ణింపవలసినవాఁడను॥

౧౬౪ క॥ విత్తనవిత్తుంబవెత్రుత్పత్తరము త్తరమువలన నుదయించు
భవచ్చిత్తము నీతికళాసంపత్తికి పుట్టిల్లుగాదె పరికింపం
గన్॥

టీక॥ ~~విత్తనవిత్తుంబవె~~ విత్తునన్] బీజమువల్లను, విత్తుంబవె] బీజము పుట్టి
నట్లు, ఉత్తరమువలనన్] ప్రశ్నవాక్యము వల్లనుంచి నీ ప్రత్యుత్తర
ము] (బదులుపలుకు) ~~ప్రతివాక్యము~~, ఉదయించు] పుట్టును, భవచ్చిత్తము] భవత్,
నీయొక్క, చిత్తము, మనసు, పరికింపన్] పరిశీలించగా, నీతికళా
సంపత్తికి] నీతికళా, న్యాయవిద్యయొక్క, సంపత్తికి, భాగ్యమునకు

కు, పుట్టిల్లుగాదె] జననస్థానము కాదా, జననస్థానమే అవును, ఆనగా
లోకమందు (విచారింపగా) బీజానకు బీజము త్పత్తియైనట్టు వాక్యానకు ప్రత్యుత్
త్తరము పుట్టినట్టు నీతికళా సంపదకు జననస్థానమైనట్టువంటిది నీచి
త్తము ~~[illegible]~~ అని కరటకుఁడు దమనకునితోను వచించెన
ని తాత్పర్యము॥

౧౬౫ వ॥ అనుకరటకుపలుకులాకర్ణించి యతండిట్లను నీతిపోషణం
బులు విద్వజ్జనకర్ణభూషణంబులు దుఃఖశోషణంబు
లుగావె భవద్భాషణంబు లప్రాప్తకాలంబైవ్వనికినశు
భంబు చేయుదు॥

టీక॥ అను] ~~కరటకుపలుకులు~~ ఈప్రకారము వచించుచున్న కరటకు,
కరటకుని యొక్క, పలుకులు, మాటలు, ఆకర్ణించి] విని, ~~[illegible]~~
అతండు] ఆదమనకుఁడు, ఇట్లను] ఈప్రకారముగా వ
చించుచును, భవద్భాషణంబులు] భవత్, నీయొక్క, భాషణం
బులు, పలుకులు, నీతిపోషణంబులు] నీతి, న్యాయమార్గము
ను, పోషణంబులు, రక్షించేటువంటివి, విద్వజ్జనకర్ణభూష
ణంబులు] విద్వజ్జన, పండితులయొక్క, కర్ణ, ~~[illegible]~~ భూ
షణంబులు, అలంకారములైనట్టువంటివి, దుఃఖశోషణం
బులు] దుఃఖ, శోకములను, శోషణంబులు, శోషింప

జేసేటువంటి విన్నికావే] కావా। అవునని అర్థము। అప్రాప్తకాలం
వాక్యమిది। అప్రాప్తకాలము] ఫలలాభము లేని సమయము। వక్తృ
కి] ప్రజనునికి। అశుభంబు] అమంగళము। చేయదు] కావింప
దు। అనగా అశుభము చేయునని తాత్పర్యము॥

౧౬౬ కం॥ చతురతవలె నృపసేవాప్రతులనకు నప్రాప్తకాలవచనం
బు బృహస్పతియంతవాఁడు బలికినఁ బ్రతివీరధ్వంసి హాస్య
పదనిరతుఁడగుఁ॥

టీక॥ నృపసేవాప్రతులకు] నృపరాజులయొక్క సేవాప్రతులకు సే
వకులకు। చతురతవలె] నేర్పుకల్గి యుండవలెను। ప్రతివీరధ్వం
సి] ప్రతివీర శత్రువులను ధ్వంసి సంహరించేటి యోకరటకా।
బృహస్పతియంతవాఁడు] సురాచార్యుని వంటివాఁడున్నూ। అ
ప్రాప్తకాలవచనంబు] అప్రాప్తకాల। అలాభసమయమందు
అనగా వచింపరానివేళ వచనంబు। వాక్యమును। పలికినే] ను
డివినట్లాయెనా। హాస్యపదనిరతుఁడగుఁ] హాస్య। పరిహాస
ము యొక్క పద। స్థానమందు। నిరతుఁడగుఁ। నిరంతరము పొం
దినవాఁడౌను। పరిహాసానకు ఆస్పదుఁడైనవాఁడు అవునను
టి। అనగా రాజసేవకులకు నేర్పు చాతుర్యత్వము కలిగి యుండ
వలెను। బృహస్పతియంతవాఁడు సమయము గాని సప్పుడు సం
భాషించినట్లాయెనా పరిహాసానకు ఆస్పదమైనవాఁడు అ

96

వునని తాత్పర్యము॥ శ్లో॥ అప్రాప్తకాలవచనం బృహస్పతిరపి బ్రువన్ లభతే
బుద్ధ్యవజ్ఞానం అపమానంచ విందతి॥

కం॥ కావున దేశకాలేంద్రియ పరిపక్వంబులెరింగియు యుచితజ్ఞుఁ
డగునతండు విన్నపంబు చేసి కొని నిజప్రయోజనం బీడేర్చు
కొను॥

టీక॥ కావున] చతురత్వము కలిగి యుండవలసినది కాబట్టి। దేశ
కాలేంద్రియ పరిపక్వంబు] ~~లెరింగియు~~। దేశ। స్థలము యొక్క। కా
ల। సమయము యొక్క। ఇంద్రియ। ~~శ్రోత్రాదుల~~ చెవులు మొదలైనవాటి వ్యాపారము
ల యొక్క। పరిపక్వంబులు। పరిపాకములను। ఎరింగియున్] తెలి
సియు। ఉచితజ్ఞుండగునతండు] యోగ్యతను తెలిసిన ఆపురు
షుఁడు। విన్నపంబు చేసికొని] రాజుతో విజ్ఞాపనము కావించి
కొని। నిజప్రయోజనం బీడేర్చుకొను। నిజప్రయోజనంబు] స్వ
కార్యమును। ఈడేర్చుకొను] సఫలముగా చేసుకొనును। అనగా
దేశమనప్పుడు శత్రుమిత్రస్థలములను కాలమనప్పుడు లా
భాలాభకాలములను ఇంద్రియపరిపక్వంబులనినప్పుడు
అవయవచేష్టలను తెలిసి యోగ్యత గలపురుషుడు రాజుతో
విజ్ఞాపనము చేసుకొని స్వకార్యమును నిర్వహించుకొనునని
తాత్పర్యము॥

౧౬౭ కం॥ తనకే విద్వాన్భావ సంభునము ఖ్యాన్ఖ్యానతిలాభములు

సిద్ధించున్॥ ఘనతరములగుచు పురుషుండనఘుండై నేరవల
యును నాపదివ్వదన్॥

లాగంటి
టీక॥ ఏవిద్యాభ్యాసంబున] స్ఫావదు వును అభ్యసించుటచేతన్। తనకు]
తనకు। ఘనతరములగుచు] మిక్కిలిశ్రేష్ఠములైనట్టివంటి వేంచు
న్నదిముఖ్యఖ్యాతిలాభంబులు] ముఖ్యప్రాంధాన్యమైన। ఖ్యా
తి। కీర్తి। లాభములు। ధనప్రాప్తులు న్నూ సిద్ధించున్] ఫలించునో
ఆసదివ్వదన్] అట్టివంటిమేమైనచదువును। పురుషుడు] ఉత్తము
డైనమనుష్యుడు। అనఘుండై] నిర్మలుండై। నేరవలయును] అభ్య
సించవలెనను॥

౧౬౮ కం॥ కులగుణరూపప్రజ్ఞాబలములచేనే మివానిబ్రకటింప
రుభూతలపతులసములు మదిలోదలపోయనఖర్వ
పర్వతంబులభంగిన్॥

టీక॥ కులగుణరూపప్రజ్ఞాబలములచేన్] కుల। సద్వంశముచేతను। గు
మంచి
ణా। సుగుణములచేత। రూప। దేహసౌందర్యముచేత। ప్రజ్ఞా।
సామర్థ్యముచేత। బలములచే। దేహసత్త్వములచేతన్। వానిన్]
ఆసేవకునిన్। అఖర్వపర్వతంబులభంగిన్] అఖర్వ। ఉన్నతము
లైన। పర్వతంబులభంగిన్। కొండలవలెనే యుండెటట్టివంటిన్ని
అసములు] అసదృశులైనట్టివంటి। భూతలపతులు] రాజు

లు। మదిలోదలపోయన్। మదిలో] మనస్సునందు। తలపోయన్]
స్మరించగా। ఏమి] ఎంతమాత్రమున్ను। ప్రకటింపరు] శ్రేష్ఠనిగా
చూడరు। అనగాపర్వతములవలెనే మహోన్నతులైనఅసమా
నులైనరాజులు తమసేవకుణ్ని కులగుణరూపప్రజ్ఞాబలా
తిశయములచేతనెంతమాత్రము శ్రేష్ఠనిగానెంచరు అ
నితాత్పర్యము॥

౧౬౯ కం॥ కావునననవనీవల్లభు। లేవిధమునసుంది రేమిహితబుద్ధిన్
సేవావృత్తినుందివర్తిలగావలయుంభటునకనినకరట
కుడితన్॥

గనుక
టీక॥ కావున] అట్లాకాగాను। రాజసేవనమే సేవకులకు ముఖ్య
ముగనుక। అవనీవల్లభులు] రాజులు। ఏవిధమునసుండిరేమి]
ఏప్రకారముగా నుండినప్పటికిన్ని। హితబుద్ధిన్] హిత। రా
జుకు అనుకూలమైన। బుద్ధిన్। మనీషచేతను। సేవావృత్తిన్]
కొలువు చేయుటను। ఉందిన్] భరించి। భటునకు] సేవకునకు।
వర్తిలగావలయునని] మెలగవలెనని। అనిన] దమనకుండువం
దలించిన। కరటకుడు] కరటకుడనేవాడు। అంతన్] అటుత
రావతను। మందలిస్తున్నాడు॥

౧౭౦ కం॥ అగునగు ఖరిఖరివిన్నని। వెులగము నసు నాడురాజుమ్రా

అను దేవుం డగు తఱి మేలరమ్మనదిన్ నో సుగుణా నీకనిన నతఁడు సెంపె

సలారఁగన్॥

టీక॥ అగుననఁగ] నీవు చెప్పినప్రకారమే అవునౌను+ రాజు] పింగళకుఁడు+ వి

శ్వసనీయముగ వమునస్నాఁడు] ఖేదమును పొందినవము శ్మము తో నున్నా

డు+ స్నేహాలకు] ఆ పింగళకుని సమీపమునకు+ పోవఁగా] పొమ్మని ~~తే~~

~~స్వందగు తఱి~~ తేర్పన్] నిర్మలహృదయము కలవాఁ న్నిగాఁ చేసెనర

కు+ తగు తఱి] యుక్తము గు సమయము+ ఓ సుగుణా] మంచి గుణ

ములు కలిగిన ఓ దమనకా+ నీకు మేలయ్యెడిన్] నీకు శుభము యీవ్వని

అనిన] ఈప్రకారము కరటకుఁడు మందలించగా+ అతఁడు] ఆద

మనకుఁడు+ సొంపెసలారఁగన్] సొంగమొప్పగాఁ సు బాగా ~~...~~

~~...~~ప్పగా నను ట॥

౧౭ చ॥ మెలపున జేరనేగి ప్రణమిల్లి వినీతవనిల్వజూచి పింగళకుఁడు

బమ్మెనె మీ దమనకా చనుదెంచితి వేమినాప్రభు జ్వలమతి నా

తఁడిట్లను భవచ్చరణాంబులుగాల్వవచ్చితిన్ గెలసము దీనికిం

పెబరికింపగనైయున్నది నాకు జెప్పుడా॥

టీక॥ మెలపున] ~~జేరనేగి మెలపున~~ ఉపాయముచేతను+ చేరనేగి] పింగ

ళకుని సమీపమునకు పోయి+ ప్రణమిల్లి] నమస్కారము చేసి+ వి

నీతత] వినయత్వముతోడను+ నిల్వ] స్థితుడు కాగాఁ+ చూచి]

కనుగొని+ పింగళకుఁడు] మృగరాజు+ పమ్మె] మందలించెను+ ఈ

~~ప్రకారముగా దమనకుని గారి మందలించెను~~ దమనక] ఓ దమనకు

డా+ చనుదెంచితివేమి] వచ్చితివేమి+ నా ప్రభుఁడా] ఈలాగున మం

దలించగా+ ఉజ్వలమతి] ఉజ్వల [ఒప్పు] ~~ప్రకాశించు~~ చుండే మతి ప్రజ్ఞ

చేతను+ అతఁడు] ఆ దమనకుఁడు+ ఇట్లనున్] ఈప్రకారముగ పల్కు

ను+ [భవచ్చరణాంబులు] ~~భవచ్చరణాంబులు గాల్వవచ్చితిన్~~ భవత్ నీయొక్క చర

ణాంబులు పాదములను+ కొల్వ] సేవించేకొరకు+ వచ్చితిన్] వ

చ్చినవాఁడనైతిని+ దీనికిం పె] మీపాదములు కొలుచుటకు

పే+ పరికింపగ] విచారింపగా+ నాకు] దమనకుఁడనె నాకు+ మేలస

ము] కార్యమే+ ఏయున్నది] ఏమి యున్నది+ చెప్పుడా] వచింపుఁడీ॥

౧౮ క॥ సచివకుమారుఁడనగు నాకుచితములగు పనులు గ

విగియుండుగదా నా వచనము వినదేవరకును రుచియ

గుగద కార్యతత్పరుఁడగద మొదలన్॥

టీక॥ సచివకుమారుఁడనగు] మంత్రిపుత్రుఁడనగు+ నాకు] దమనకుఁ

డనే పేరుగలనాకు+ ఉచితములగు] యోగ్యములగు+ పను

లు] కార్యములు+ కలిగియుండుకదా] సంభవించియుండు

నేయుండుకదా+ నా వచనము విన దేవరకును] దేవరకు]

ప్రభువైననీకు+ నా వచనము విన] నా మాట నాచెవినిం టు

టయందు+ రుచి యగుకద] అభీష్టమౌకదా+ మొదలన్]

మొదట నుం+ నేను] [దమనకుడైన నేను+] కార్యతత్పరుఁడకదా] ప్రయోజనాస

కృతకేశదా! అనగా, ప్రధానియైన దమనకుడు పింగళకుడనే
సింహరాజుతో మందలించేమాటయేమంటే। మంత్రికుల
మారసుడైన నాకు తగినపనులు దేవరవారి దగ్గెర కలిగియుం
డునగదా అనిన్ని దేవరవారికి నామాటలు వినేదానియం
దు అభిలాషయు గుకదా అనిన్ని పూర్వమందు నేను కా
ర్యతత్పరుడనని మందలించెనని తాత్పర్యము॥

౧౨౩ శ్లో॥ శ్రుతికంఠూయు నరున్ప్రశాంతియొనరించుం దంతనిర్ఘర్షణాద్ధి
స్థితికిం జాలు నఖాగ్రభిన్నయువసచ్ఛేదంబు విశ్వంభరాధి
పతికార్యంబుల నప్రయోజకుడె ప్రాప్తజ్ఞానచాతుర్య
శౌర్యతరోపాయ సంయుప్రియాలపనమేధాకారశీ
లుండిలన్॥

టీక॥ నఖాగ్రభిన్నయువసచ్ఛేదంబు] నఖాగ్ర। కొనగోటిచేతను।
భిన్న। తుంచబడిన। యువసచ్ఛేదంబు। పూరిపుడకే। శ్రుతికంఠూ
యునరున్ప్రశాంతి] ~~యొనరించున్~~। శ్రుతి। చెవిలో బుట్టిన। కం
డూయనరుక్। దురదయనేరోగము నకు। ప్రశాంతి ~~యొన~~
~~రించున్~~ ఉపశమనమును చేయును+। ఒనరించున్+। దంతనిర్ఘర్షణాస్థితికి] ~~[illegible]~~।
దంత। పండ్లయొక్క। నిర్ఘర్షణాస్థితికిన్। నిర్ఘర్షణా। ఒరుసుటయొ
క్క। స్థితికిన్। మరాన్యదకున్+। చాలు] తగినది అ ~~[illegible]~~ గును+ [illegible]
[illegible] అనగా। పండ్లసందు పుడకజొరపడి శ్రమచేయగా ఆశ్ర
మమును నివారించుటకు సమర్థమైనది అని అర్థము॥ ప్రాప్తజ్ఞా

నచాతుర్యశౌర్యతరోపాయసంయుప్రియాలపనమేధాకార
శీలుండు] ప్రాప్త। పొందబడినషువంటి। జ్ఞాన। ~~శాస్త్రజన్యమగు~~ నేర్పుగల
తెలివియును। చాతుర్య। ~~చతురత్వ~~మును। శౌర్యతర। పరాక్రమా
తిశయత్వమును। సంయు। నీతిమార్గమును। ప్రియాలపన। ప్రియ ఒరవిలక్ష్న
మంచిమాటలు ~~తభాషణములును~~। మేధా। ప్రజ్ఞయును। ఆకార। శరీరసౌం
దర్యమును। శీలుండు। సుచరిత్రమును కలిగినసచివుడు+। ఇలన్]
భూమియందు+। విశ్వంభరాపతికార్యంబులన్] విశ్వంభరాప
తి। రాజుయొక్క। కార్యంబులన్। పనులందు+। అప్రయోజ
కుడె] నిరావహకుడుగాడా। ప్రయోజకుడే అవును+। అనగా
కొనగోటగిల్లబడిన పూరిపుడకవంటిది చెవిలోనవను పో
గొట్టేదానికిన్ని పళ్లసందు నచిక్కుకున్నపుల్లను పెరగొట్ట శ్రమ
నివారణ చేసేదానికిన్ని నిశ్శంకాం ~~[illegible]~~ తెలివినేర్పుగలవమయుద్దైన విజ్ఞానచాతుర్యప
~~రాక్రమోపాయనయమార్గప్రియాలాపప్రజ్ఞాస్వరూప~~
మంచిగుణా
సుచరిత్రములుగల మంత్రి భూమియందు రాజుయొక్క పను
లందు నిరావహకుడెటులకాకపోయూన్ని ప్రయోజకు
డే అవునని దమనకుడు పింగళకునితో మందలించెనని తాత్ప
ర్యము॥

౧౨౪ శ్లో॥ పరమశుచిన్ సమిద్బలునపారమహామహిమత్సవత్రియా
స్థిరునిరసించితిం దుపడజేసినత్రిందుపడంగనేర్చునే క్రూరవి

యొకప్పుడేని తలక్రిందుగ బట్టిన నూర్ధ్వశిఖలుడైదరికైన కంబు
సంభవుడధశ్శిఖుడైన నశియించియుండునే॥

టీక॥ పరమశుచిః] పరమ, ఉత్కృష్టమైనషువంటి, శుచిః, పవిత్రత్వము
కల్గినషువంటిన్ని సమిద్బలున్] సమిత్, యుద్ధమందు, బలున్, [illegible]
భుజబలముకలిగి
[illegible]మైనషువంటిన్ని అపారమహామహస్స్] అపార, అం
తములేని, మహామహః, అధికప్రతాపముకల్గినషువంటిన్ని ఉత్సవ
క్రియాస్థిరుః] ఉత్సవ, సకలమైనషువంటివేడుకలందున్న, సంతో
షములందున్న, స్థిరు, చలించనషువంటి పురుషుణ్ని, [illegible]
[illegible] నిరసించి] తిరస్కరించి, క్రిందపడజేసిన]
కిందుపడదోసినా–
అధఃపాతునిగా వించిన, క్రిందపడంగనేర్చునే] అధఃపాతు
డైయుండ శక్తుడగునా, అనగా, క్రిందపడియుండడు, కెరలి]
కోపిం
విజృంభించి, ఒకప్పుడేని] ఒకానొకసమయమందైనాను, తల
క్రిందుగబట్టినన్] తన్ను అధఃపాతశిరస్కునిగా జేసినవాణ్ని,
— అంబుసంభవుడు] అగ్నితుల్యుడైన ఆపురుషుడు, ఊర్ధ్వశి
ఖుడై] ఊర్ధ్వ, ఉదతమైన, శిఖలుడై, ప్రతాపజ్వాలలు కలవా
+ శిరకొనక– మళ్లీవాణ్ని బుల్లుంపక+
డై నశియించియుండునే] తప్పక బడియుండునే, అనగా తప్ప
క బడియుండడు, అగ్నిపక్షము, పరమశుచిః] మిక్కిలి
మోదుగసుల్లలె
పరిశుద్ధుడైనషువంటిన్ని, సమిద్బలు] సమిత్, మంత్రపు చయున్న
[illegible] బలు, సత్వముగాగల్గి

నషువంటిన్ని ఉత్సవక్రియాస్థిరు] ఉత్సవక్రియా, యాగము
లయందు, స్థిరు, దృఢమైయుండేటషువంటిన్ని అపారమహా
మహః] అపార, అంతములేనషువంటి, మహామహః, అధికతే
తక్కువలేని+
జస్సుకల్గినషువంటి అగ్నిహోత్రుణ్ని నిరసించి] అధిక్షేపించి
క్రిందపడజేసిన] అధఃపాతునిగావించిన, క్రిందపడంగ
నేర్చునే, అధఃపాతుడైయుండునా, అనగా క్రిందపడియుం
డడు, కెరలి] విజృంభించి, ఒకప్పుడేని] ఒకానొకసమయమం
తలక్రిందుగా పట్టుకొనిన
దైనాను, తలక్రిందుగబట్టినన్] తన్ను అధఃప్రసారితజ్వా
[illegible]వాణ్ని [illegible] అంబుసంభవుడు] అగ్ని
హోత్రుడు, ఊర్ధ్వశిఖలుడై] ఊర్ధ్వ, మీదికి ప్రాకుచున్న,
శిఖలుడై, జ్వాలలుకలవాడై, దరికైనక] కాల్చక, అధశ్శిఖుడై]
కిందుగా వ్యాపించు
అధోగతమైన జ్వాలలుగలవాడై, నశియించియుండునే]
యుండునా
అనగా అలాగు.
నాశమును జెందియుండునా, నశియించియుండడనుట,
ఆనగా పరిశుద్ధుడై బాహుబలము కలవాడై సంతోషస్థిరు
డైతే జాంతుడైన పురుషుణ్ని క్రిందపడచేసితే క్రిందపడనే
రడు, ఆపురుషుడు ఒకప్పుడైనాను విజృంభించి తన్ను తల
క్రిందుగా చేసినవాణ్ని మహాప్రతాపము కలవాడై దహించు
నుగాక నశించియుండడని తాత్పర్యము॥ లోకమందు మం
డే కొరివిని తలక్రిందుగా జేసితే ఆకొరివియుండదే అగ్ని

పెయాంత్రుడుపైకెగయుచున్నమంటలచేత అట్లుపట్టినవానిని దహిం
చెదిలోకమందుప్రసిద్ధము॥

౧౨౫ క॥ హాలికుడు విత్తుచేనబడునప్పుడెఱుంగడు చాలుచక్కనైతలకెం
నచూచిమంచిదిగదా యనుచు పిమ్మటనట్లు రాజుసొంపలరగభూ
క్షునప్పుడు భటాళినెఱుంగడుప్రస్తుతంబునఁ గెలసము బూ
నినిలువబరికించుప్రభురాజకుడంచునెంతయున్॥

టీక॥ హాలికుడు] (పైరుపెట్టు) కృషిచేసెడుపురుషుడు, విత్తు] బీజమును, చేనబడినప్పు
డు] విత్తనము పొలములో విత్తినప్పుడు, ఎఱుంగడు] తెలియడు, చా
లు] ~~చక్కనై~~ (వీక్షించి) విత్తనపువరుస, చక్కనై] మేలై, తలకొన] మొలా
సుపైకిరాగా, చూచి] పిమ్మటన్] తర్వాతను, మంచిదిగదా యనుచు] వి
త్తనము మేలైనదికాదాయనును, అట్లు] అదేప్రకారము, రాజు]
ప్రభువున్ను, సొంపలరగ] ~~యోగ్యతకొలదిగ~~ సొగసొప్పగాను, భ
టాళి] సేవకసమూహమును, కూర్చునప్పుడు] సంప్రవేశ్చేటప్పు
డు, ఎఱుంగడు] తెలియడు, ప్రస్తుతంబునన్] సమయమువచ్చినప్పు
డు, కెలసము బూని] కార్యమునకు దున్నకృతుడై, నిలువ] స్థిరుడైయుం
డగా, ఎంతయున్] మిక్కిలిన్ని, ప్రభురాజకుడంచు] కార్యనిర్వా
హకుడనుచు, పరికించు] తెలియును, అనగా, కృషిచేసేవాడు
(ఆవిత్తనములుమంచివనినిర్ధారణచేయలేడు)
విత్తునుచేలోవిత్తేటప్పుడు తెలియడు చాలుచక్కనైమొలసు
అప్పైకివచ్చినప్పుడు బీజము మంచిదని తెలిసినట్టుగానే రాజున్ను

ఉసమూహములను కూర్చేటప్పుడు ఆభటులెవ్వరెట్లాగున్నదని తె
లియడు, పిమ్మట కార్యాభిలాషుడై కార్యమందు నిలిచినప్పుడు
ఆభటులెవ్వరెట్లాగున్నదని తెలియునని తాత్పర్యము॥

౧౨౬ తే॥ అతిశయస్థానయోగ్యునిసీచాసనమున, నునుచు విశ్వం
భరావల్లభునకు నింద, మస్తకాంచితకోటీరమండనము
లు, గాళ్లదొడిగినయమ్మర్త్యుకరటియనరె॥

టీక॥ అతిశయస్థానయోగ్యున్] అతిశయస్థాన, ఉన్నతప్రదేశమున
కు, యోగ్యు, తగినపురుషుని, నీచాసనమున] తక్కువైనపీ
ఠమందు, ఉనుచు] ఉంచేటి, విశ్వంభరావల్లభునకు] రాజున
కు, నింద] దూషణము, (అపకీర్తి) అపకీర్తికల్గునుటు, మస్తకాంచితకోటీ
రమండనములు] మస్తక, శిరసునందు, ఉచిత, ఉంచేటందు
కు తగినట్టి, కోటీరమండనములు, కిరీటాలంకారము
లను, కాళ్లదొడిగిన] పాదములందు ధరించిన, అమ్మర్త్యున్
అమనుష్యుని, కరటియనరె] దుర్జనుడని పలకరా, పలు
కుదురు అనుట॥

౧౨౭ ఆ॥ గీ॥ అధమవృత్తికధికునను రించు(ప)తిదిట్టుగుడుచు దె
యాంశకూటకేటుక్కలితముగాశికి నిందగాదటోల్ల నర్పి
కుతిన్నతుండు నిందగుడుచుగాని॥

టీక॥ అధమవృత్తికి] నీచయోగ్యమైన వ్యాపారమునకు+ అధికుం]
గాం ప్రవర్తింప్ అమరించు] నియమించునట్టి+ పతి] రాజు+ | తిట్లుగు
డుచుఁగాదె] నిందఁబడును గదా+ | ఆరకూటకటకకలితమణికి]
ఆరకూటకటక | యిత్తడికడియమందు | కలిత | చెక్కఁబడినట్టి
వంటి | మణికి | రత్నమునకు+ | నిందగాదు] దూషణాలేదు+ | అట్లా
నట్టిన] ఆలాగున చేసిన | అనఁగా | ఇత్తడికడియమందు రత్నా
న్ని ఉంచినట్టి వంటి+ | కుత్తుంఁడు] దుర్జనుఁడు+ | నిందగుడుచుఁగాని]
(ఆ రత్నమునకు నిందలేదనుట)
తిట్లుపడునుగాని ఆ బట్టి దుర్జనుఁడే తిట్లుగుడుచునని తాత్ప
ర్యము॥ మణికి నిందగాదెట్లు అన్న పాఠము కద్దు॥

౧౮ క॥ శిరమున మకుటము రశనాం*భరణము కటి నూపురంబు ప
దమున బోలెన్* గురు బంధు భటుల నిల్పన్* వరుసనుత్తమమ
ధ్యమాధమస్థానములన్॥

టీక॥ శిరమున] ~~శీర్ష~~(తలయం)దు | మకుటము] కిరీటము+ | కటి] ~~[illegible]~~(నడుమునం)
దు+ | రశనాభరణము] ~~[illegible]~~(వడ్డాణ)ము+ | పదమున] పాదమందు+ | నూపురంబు బోలెన్] ~~[illegible]~~(అందెవలెనే)+ | ఉ
త్తమమధ్యమాధమస్థానములన్] ఉత్తమ | ఉన్నతస్థానమందు
మధ్యమ | సామాన్యస్థానమందు | అధమస్థానములన్ | నీచస్థా
నములందు+ | గురుబంధుభటుల] గురు | పూజ్యులను | బంధు |
బాంధవులను | భటుల సేవకులను+ | నిల్పనగున్] ఉంచదగును+
అనఁగా | మకుటాదిభూషణములను | శిరస్సుమొదలైన స్థాన

ములందు పెట్టునట్లుంచుదురో అదేలాగున ఉత్తమమధ్యమాధ
మస్థానములందు గురువులు మొదలైనవారిని వారివారి యోగ్య
తతెలిసి ఉంచతగునని తాత్పర్యము॥

౧౯ చ॥ పురుషవిశేషశీల విరిబోఁడియు వాలు విపంచి శాస్త్రముం*
దురగము వాణియున్నరుఁడు దొడ్డతనంబు వహింతురట్లు
తాం*పురుషవిశేషశీల విరిబోఁడియు వాలు విపంచి శాస్త్ర
ముం*దురగము వాణియున్నరుఁడు దొడ్డతనంబు వహిం
పరుర్వ్యన్॥

టీక॥ పురుషవిశేషశీల] పురుష | మనుష్యశ్రేష్ఠునియొక్క | విశేషశీల | అధి
కప్రకారముచేతను+ | విరిబోఁడియున్] స్త్రీజనమున్+ | వాలు] ~~[illegible]~~(కత్తి)
~~[illegible]~~(యును)+ | విపంచి] వీణయును+ | శాస్త్రమున్] సాంఖ్యయోగాదిశ్రుతమును+
తురగము] అశ్వమును+ | వాణియున్] ~~భాషణము~~(మాటలు!)ను+ | నరుఁడు]
మనుష్యుడును+ | దొడ్డతనంబు] గొప్పతనమును+ | వహింతురు] పొం
దుదురు+ | అట్లు] అదేప్రకారము+ | కాపురుషవిశేషశీల] కాపురుష
నీచుఁడైన మనుష్యునియొక్క | విశేషశీల | అధికప్రకారముచేతను+ |
విరిబోఁడియున్] స్త్రీజనమును+ | వాలు] ~~[illegible]~~(కత్తియు)ను+ | విపంచి] వీణా
యును+ | శాస్త్రమున్] చదివినశ్రుతమును+ | తురగము] గుఱ్ఱమును+ |
వాణియున్] ~~భాషణము~~(మాటలు)ను+ | నరుఁడు] పురుషుఁడును+ | దొడ్డత
నంబు] గొప్పతనమును+ | ఉర్వరన్] భూమియందు+ | వహింపరు]

పొందరు। అనగా ఉత్తమపురుషనిష్ఠులైన షాశ్రయములు చేతనైన జెప్పిన స్త్రీజనముమొ
దలైన అందరు గొప్పతనము వహింతురు। అధమపురుషనిష్ఠులైన షాశ్రయము చేతనైన జెప్పిన స్త్రీజనాదులు దొడ్డతనమును పొందర
నిక్కి దమనకుడు పింగళకునితో చెప్పెనని తాత్పర్యము॥

శ్లో॥ ఇది సర్వగాలమాత్రంబు దీనిచేతనేమియగు నని నన్నవజ్ఞ జే
యకుము॥

టీక॥ ఇదిసర్వగాలమాత్రంబు ఇది] ఈజంతువు। సర్వగాలమాత్రం
బు] నక్కశరీరముగలది। దీనిచేత] ఈనక్కచేత। ఏమియగు నని] ఏమి
కార్యము కాగలదు అని। నన్నవజ్ఞ జేయకుము] నన్నుతిరస్కార
ము కావింపకుము॥

౧౨౦ క॥ హరిసూకరరూపంబున । హరిణాదిమృగాకృతులమ
హర్షులు గజమై హరసుతుడు పూజ్యులయ్యుం డరె వా
రల గౌరవము కడమ బడియెనె కో॥

టీక॥ హరి] శ్రీమహావిష్ణువు। సూకరరూపంబున] వరాహాకారముచే
తను। హరిణాదిమృగాకృతుల] హరిణాది। జింకమొదలైన।
మృగాకృతులు] మృగ। నానావిధజంతువులయొక్క। ఆకృతుల।
శరీరములవంటి శరీరములుగలుగుటచేత। మహర్షులు] మునీశ్వ
రులున్ను। గజమై] ఏనుగమొగముగలవాడై। హరసుతుడు] వి
ఘ్నేశ్వరుడున్ను। పూజ్యులైయుండరె] అర్చితులైయుండరా।
పూజితులైయున్నారు। వారలగౌరవము] వారల। ఆశ్రీమ

హావిష్ణుమొదలైనవారియొక్క। గౌరవము। దొడ్డతనము। కడమబ
డియెనా కో] తక్కువబడెనా యేమి। తక్కువబడెనే లేదు గదా అనగా।
పూర్వమందు। శ్రీమహావిష్ణువు వరాహావతారమెత్తినందున
దొడ్డతనానకు తక్కువబడలేదు ఆదేప్రకారము ఋషులున్ను స్వే
చ్ఛచేత మృగరూపధరులై నీచత్వమును పొందలేదు। విఘ్నేశ్వరు
డు గజముఖుడై ప్రభావసంపన్నుడు కాకపోలేదు। నీచమృగా
దులరూపములు ధరించిన్ని విష్ణుమొదలైనవారు జగత్పూ
జ్యులై ప్రకాశించిరి। అటువలెనే కార్యనిర్వాహకసమర్థులైన
పురుషుడున్ను నీచాకృతి ధరించినమాత్రముననే అవమాన్యు
డు కాడని ప్రభువునకు తోచేటికొరకు దమనకుడు పింగళకుని
తో విన్నవించెనని తాత్పర్యము॥

క॥ అశక్తుండైన భక్తుండు భక్తిలేని శక్తుండు నప్రయోజకులు
త్యాజ్యులనేను పరమభక్తుండ శక్తుండ నత్యాజ్యుండన
న్నుగౌరవంబు జేయుము॥

టీక॥ అశక్తుండైన భక్తుండు] అశక్తుడైన। సమర్థుడు గానట్టి।
భక్తుడు। సేవకుడున్ను। భక్తిలేనిశక్తుండున్] భక్తిలేని। సేవచేయ
లేని। శక్తుండు। సమర్థుడున్ను। అప్రయోజకులు] కా
ర్యనిర్వాహకులు కానివారలై। త్యాజ్యులు] విడువ తగినవా

కలు। నేనుం బరమభక్తుండ। నేను] నేనైతేను। విశేషముగా సేవచేయఁగలవాఁ (పరమభక్తుండ)
డను। శత్రుండ] సమర్థుండను। అత్యాజ్యుండ] విసర్జించఁదగనివాఁడను।
అనఁగా సేవచేసి శత్రుఁడనైననేను విసర్జించఁదగువాఁడనుగాను। సన్మా
దరంబుచేయుము। నాయందు గురుత్వము కల్గఁజేయుమని దమనకుఁడు
పల్కుచున్నాఁడు॥

౧౮౧ క॥ పతినయదూరుఁడైనభటపఙ్క్తియు నీతికిఁబాయుఁ దత్ప్రధానత
బుధులుండరా బుధజనంబులు లేమిని ధర్మమూర్జితస్థితిగను
నన్యధర్మమున జేసి యఘంబులు పుట్టు వానిచే నతులవిప
ద్దశల్ పెరుగు నవ్విపదాయతి రాజ్యముం జెడున్॥

టీక॥ ~~పతినయదూరుఁడైన~~ పతి] రాజు। నయదూరుఁడైన] నీతివిచారణకు
దవ్వునను౦డెడువాఁడైనట్లాయెనా। భటపఙ్క్తియు] సేవకసమూహ
ము నృపు। నీతిబాయును] న్యాయమార్గము లేనిదాను। తత్ప్రధానత]
~~బుధులుండరు~~। తత్। న్యాయదూరస్థుఁడైనయారాజు యొక్క ప్రధా
నత। మంత్రిత్వమందు। బుధులు] పండితులైన జనులు। ఉండరు]
నిల్వరు। ఆ బుధజనంబులు లేమిన్] ఆ పండిత ~~సమూహ~~ (సమూహ) ములు లేకపోవు
టచేత। అధర్మము] అన్యాయము। ఊర్జితస్థితిగను] ఊర్జిత। బ
లవత్తరమైన। స్థితిగనున్। మహాన్నతను గాంచును। అనఁగా అన్యా
యమే బలిష్ఠతమై నిల్చును। అన్యధర్మమునఁ జేసి] ఆ యన్యాయము
చేత। అఘంబులు పుట్టు] దురితములు కల్గును। వానిచేన్] ఆ

(పాపపుపనులు) దుష్కృతములచేత। అతులవిపద్దశల్] అతులాః సరిలేని। విపద్దశల్। ఆపద
లు। పెరుగున్] విస్తారములౌను। అవ్విపదాయతి] ఆయాపదలచే
త। రాజ్యముఁ జెడున్] దేశము పనిచెడిపోవును॥

వ॥ అని దమనకుండు పలికిన పింగళకుండు తనిప్రసాదపూరసనాలోకనం
బుల నాలోకించి॥

టీక॥ అని] ఇట్లనఁగని। దమనకుఁడు పలికిన] దమనకుండు మందలించిన। పిం
గళకుండు] మృగరాజైనపింగళకుఁడు। అతని] ఆదమనకుని। ప్రసా
దపూరసనాలోకనంబులన్] ప్రసాద। ప్రసన్నత్వమే। పూరసర। ము
దుగాఁ ప్రసరిస్తున్నట్టి। ఆలోకనంబులన్। చూపులచేతను।
ఆలోకించి] చూచి। అనఁగా అదమనకునియందు ప్రసన్నుండైకరు
ణాకటాక్షములచేత పింగళకుఁడు చూచెనని తాత్పర్యము॥

౧౮౨ ఉ॥ వాసికివచ్చెకుందఁగనివాఁడవె రాజ్యము నీనయంబునన్ జేసెదగా
దనిన్నడవసేవకులెవ్వరునాకు పెద్దవిశ్వాసము నీయెడం గలది
శత్రుఁడు చక్రుఁడు నిన్నుఁబోలనో। ప్రేమసఖి విన్నవదనమొప్ప
కవచ్చితివేమి చెప్పుమా॥

టీక॥ వాసికివచ్చెకుందఁగనివాఁడవె। వాసికి] నామేలుకున్నవచ్చెకున్] రా
ణింపఁదానకును। తగనివాఁడవే] యోగ్యుఁడవు కావా। యోగ్యుఁడవే
నను టా। రాజ్యము నీనయంబునన్ జేసెదగాదె। రాజ్యము]। మృగా

ధిపత్యము నసు। నీనయంబు నర్క్] నీతికుశలత్వము చేతను। చెసెదకాదె।]
పరిపాలనచేసెవాడనుకాందా। చేయునే చేసూత్రు పునాన్నిసని భారముతో
నిగ్రహవస్సేవకులెవ్వరు। నిగ్రహవ] నిన్నుదక్క। స్సేవకులెవ్వరు] భటులెవ్వా
రలు। నీయొద్ద] నీయందు। నాకు] విశ్వాసము పెద్ద] నమ్మికె విశ్వాసము
నిన్నుబాల్యల] నీవంటి। శత్రుడు] సమర్థుడున్నా। భక్తుడు] సేవకుడున్నా।
కలడె] కలడెవేడు। అనగా। నీతో సమానమైన శత్రుడున్న భక్తు
డున్నలేడనేమాట పింగళకుడు పల్కెను॥ బహుమాస వ్స] మిత్రుడవైన
ఓ దమనక। వదనము] మొగము। విన్ననై] చిన్నబోయినదై। ఒప్పకె] చా
గునే। వచ్చితివేమి] ఎందు నిమిత్తమే తెంచితివి। చెప్పుమా] పలుకుమా॥
౧౭౩ క॥ నావిని దమనకుడనుదేవా విన్నపమొకటి వారివాంఛర్నధి
గాంభీర్యము నిలిచితివిదియేలా విన్నని మోము తాల్కెలంగ
నమది తాల్క్॥
టీక॥ నావిని] ఈప్రకారము పింగళకుడు మందలించగా ఆమాటవిని।
దమనకుడు] దమనకుడనెడు ప్రధాని। అను] ఇట్లు పలుకును।
దేవా] అధిపతివైన పింగళక। విన్నపమొకటి] మనవి యొకటి గలదు।
వారివాంఛర్న] జలాపేక్షచేతను। వడిగా] ~~వాంఛ~~। తీవ్రముగా
పొంపుటు] ప్రతెంచుచున్నా। విన్ననిమొగముతో] ఇదముసుపొందిన ముఖము
తో। కలంగినమది తాల్చె] కలకపొందిన మనసుతో నున్నావు। నిలిచి
తివి] నిలువబడితివి। ఇది యేల] ఇట్లు నిలువబడ దమే మిహ తు

105

వచేతను॥
౧౭౪ వ॥ అని విన్నవించిన దమనకునకు పింగళకుండిట్లనియె మచ్ఛరణ్యం
బగు నీయరణ్యంబపూర్వసత్త్వాధిష్ఠితంబై యున్నయది యిట్లు
గుటయెంత శబ్దం బల్పంబు పుట్టించుటయు దానంజేసి
యుంగవైకల్యంబా విర్భవించె ఽఽఽఽఽఽఽఽఽఽఽఽఽఽఽ
౧౭౫ నైట్లనిన విలయసమయసముజ్జృంభమాణ పుష్కలావర్త
కాంబుదవిధంబున శబ్దగ్రహంబులకధికతాపంబానర్చ్
బు నద్వికమ్మనమె కృతయుపూర్వదుర్వారఘోషంబు వీతెరనా
౧౭౬ కర్ణించితిమంత్రప్రతిబద్ధశక్తియగు ఫణాధరంబు విధం
బునస్రుక్కితి నీవాకర్ణింపవకా శబ్దానురూపశార్వబల
మహత్త్వంబగు సత్త్వంబచ్చోట గలిగియున్నయదిమజ
యరాజ్యంబునకుఁ బాసి నివాటిల్లకుండునే యనినిట్లు
రుపనిగుడించు పంచాననంబునకు దమనకుండిట్లనియె॥
టీక॥ అని] ~~విన్నవించినది~~ ఈప్రకారము బుద్ధి। విన్నవించిన] మనవిచే
సినను। దమనకునకు] దమనకుడనే మంత్రికి। పింగళకుండిట్లని
యెను] దమనకునితో పింగళకుడు యీలాగనిచెప్పెను। మచ్ఛర
ణ్యంబగు నీయరణ్యంబు] మత్। నాకు। శరణ్యంబగు ఉనికి
శరణ్యమైన
నివాసమైన పట్టువంటి। ఈ యరణ్యంబు। ఈ అడవి। అపూర్వస

త్వాధిష్ఠితంబై] [illegible]। అపూర్వ।ముండువేనషువంటి।
సత్వ। జంతువుచేత। అధిష్ఠితంబై। నివాసముచేయబడ్డదై।
ఉంటున్నది॥
యున్నయది] అట్లగుట] ఆయపూర్వమైన జంతువు యీఅరణ్య
